
నెపోలియన్
రూ॥ 180/-
పేజీలు: 190
నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★



‘ఇడి’ నేషనల్ హెరాల్డ్ అభియోగం.. నిజంగా ఒక వింత కేసు

హిమాచల్‌లో ‘జల ప్రళయం’

గాజాపై ఆగని దాడులు

‘సోషలిస్ట్’, ‘సెక్యులర్’ పదాలపై ఆర్‌ఎస్‌ఎస్ అక్కసు

లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 215 | శనివారం | 05-07-2025 | ఖమ్మం
Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar
పేజీలు: 12+8 | వెల రూ. 5.00






# హైదరాబాద్‌కు మోదీ ఏంచేశారు?

## మాజీప్రధానుల హయాంలో తెలంగాణకు 50 కేంద్ర సంస్థలు వచ్చాయ్

● గత పదేళ్లలో బిజెపి సర్కార్ రాష్ట్రానికి చేసింది శూన్యం ● ఇంకెంతకాలం ప్రజలను మోసం చేస్తారు? ● రాజ్యాంగం నుంచి సెక్యులర్, సోషలిస్టు పదాలను తొలగించడం ఎవరితరమూ కాదు ● దేశ ఆర్థిక పరిస్థితిని మోదీ ఛిన్నాభిన్నం చేశారు ● ‘కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ’లో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజం

ప్రజాపక్షం / హైదరాబాద్

సెక్యులర్, సోషలిస్టు పదాలను రాజ్యాంగం నుంచి తొలగించడం ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా సహా ఎవరి తరం కాదని ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. సెక్యులర్, సోషలిస్టు పదాలను తొలగించేంత ధైర్యం వారికి లేదని, రాజ్యాంగంలోని ఆర్టికల్‌లో గల అంశాలను ఆయన చదవి వినిపించారు. 11 ఏళ్ల అధికారంలో ఉన్న ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్ధాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారని, దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ ఛిన్నాభిన్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘మోదీజీ... ముందు మన దేశ ప్రజల బాధలు వినండి. ఆ తర్వాత విదేశాల సంగతి చూడొచ్చు’ అని ఖర్గే అన్నారు. హైదరాబాద్‌కు ప్రధాని మోదీ చేసింది శూన్యమని విమర్శించారు. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, నెహ్రూ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిహెచ్‌ఇఎల్, బిఇఎల్ తదితర సుమారు 50 కేంద్ర సంస్థలను తీసుకువచ్చిందని,

తరువాయి 2లో

## వచ్చే ఎన్నికల్లో... వంద స్థానాలు గెలుస్తాం

● రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం ● 15 మంది ఎంపీలను ఢిల్లీకి పంపుతాం ● కాంగ్రెస్ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ● వందలో ఒక్కస్థానం తగ్గినా ప్రశ్నించాలని వెల్లడి



02

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం
# భారత రైతులకు మరణశాసనం

● తక్షణమే చర్చలు ఆపాలి
● బీహార్‌లో ఎస్ఐఆర్ ఉపసంహరించాలి
● 9న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి
● వర్షాలతో నష్టపోయిన హిమాచల్ రైతులను ఆదుకోవాలి
● సిపిఐ జాతీయ సమితి తీర్మానాలు



**న్యూఢిల్లీ:** అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందానికి జరుగుతున్న కసరత్తును సిపిఐ ఖండించింది. ‘కాంపాక్ట్’ వాణిజ్య ఒప్పందం భారతదేశ రైతులకు మరణ శాసనమే అవుతుందని హెచ్చరించింది. అంతేకాకుండా ఆర్థిక వ్యవస్థ గాడి తప్పుతుందని, దేశ యువత దోపిడీకి గురవుతారని, భారత్ సార్వభౌమత్వం కోల్పోతుందని పేర్కొంది. తక్షణమే వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా జరిపే చర్చలను ఆపాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఈనెల 1,2,3 తేదీల్లో న్యూఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో జరిగిన సిపిఐ జాతీయ సమితి తీర్మానించింది. మరికొన్ని తీర్మానాలను కూడా ఏకగ్రీవంగా ఆమోదించింది. వ్యవసాయం, డెయిరీ రంగాల్లో అమెరికాకు మార్కెట్ కల్పించడం అంటే మన రైతులకు మరణ శాసనం జారీ చేయడమే అవుతుందని సిపిఐ ఆందోళన వ్యక్తంచేసింది. ఇప్పటికే నూనె గింజలు, సోయా ఉత్పత్తుల దిగుమతుల కారణంగా ధరలు పడిపోవడంతో సోయాబీన్, పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తీర్మానంలో పేర్కొంది. ఈనెల 9న కార్మికరైతు సంఘాల సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని నిర్ణయించింది. కార్మిక సంఘాల డిమాండ్లకు మద్దతు ఇవ్వడమే కాకుండా తమ డిమాండ్ల సాధన కోసం గ్రామీణ భారతాన్ని చైతన్యవంతం చేయాలన్న నిర్ణయంతో సార్వత్రిక సమ్మెకు రైతు సంఘాలు మద్దతు ప్రకటించాయని పేర్కొంది. కార్మిక సంఘాలు, రైతులు, వ్యవసాయ కార్మికుల

తరువాయి 2లో

## అటవీ సంపదను కొల్లగొట్టేందుకే
# నక్సలైట్లపై మారణకాండ

● కమ్యూనిస్టులు ఏకమై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఆగడాలను అరికట్టాలి ● దేశంలో బిజెపి రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేసింది ● దొడ్డి కొమరయ్య వర్ధంతి సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మండిపాటు

ప్రజాపక్షం-/జనగామ ప్రతినిధి



దేశంలో టెర్రరిస్టులకు అమిత్‌షా అనుకూలమా..! అందుకే వారిని వదిలి ప్రజల కోసం, అటవీ సంపదను కాపాడడం కోసం తుపాకులు పట్టిన నక్సలైట్లను ఆపరేషన్ కగార్ పేరుతో కాల్చి చంపుతూ టెర్రరిస్టులను మాత్రం నిర్మూలించలేకపోతున్నారా అని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ప్రశ్నించారు. ఎంతో చరిత్ర కలిగిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని తుదముట్టించాలనుకున్న అనేక మంది అమిత్‌షా లాంటి వారు కాలగర్భంలో కలిసిపోయారని, అలాంటి వారికి బుద్ధిచెప్పాలంటే ఇప్పటికైనా కమ్యూనిస్టులు ఏకమై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ను నిర్మూలించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సభ శుక్రవారం దేవరుప్పుల మండలం

తరువాయి 2లో

## ఫైనాన్స్ కంపెనీల ఉచ్చు...
# అప్పుల ఊబిలో పేదలు

● ప్రభుత్వరంగ బ్యాంకులను, ఇన్సూరెన్స్ సంస్థలను కాపాడుకుందాం ● యునైటెడ్ ఫోరం ఆఫ్ పబ్లిక్ సెక్టార్, యూనియన్స్(యుఎఫ్‌పియు) పిలుపు ● దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొననున్న బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాల ఉద్యోగులు



ప్రజాపక్షం/హైదరాబాద్

నూతన ఆర్థిక విధానాల పేరుతో కేంద్ర ప్రభుత్వం తిరోగమన పోకడలను అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంక్‌లు, ఇన్సూరెన్స్ రంగాలను ప్రైవేట్‌పరం చేసేందుకు ఈ రంగాలను నిర్వీర్యం చేస్తోందని ఎఐబిఇఎ కార్యదర్శి బి.ఎస్. రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో పాటు 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాల ఉద్యోగులుపెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె సన్నద్ధంలో భాగంగా హైదరాబాద్‌లోని ఎఐబిఇఎ రాష్ట్ర కార్యాలయంలో గురువారం యునైటెడ్ ఫోరం ఆఫ్ పబ్లిక్ సెక్టార్, యూనియన్స్ (యుఎఫ్‌పియు) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేటర్ వి.ఎస్.బోస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఐబిఇఎ సెక్రటరీ రాంబాబు, యుఎఫ్‌పియు కన్వీనర్ ఎన్‌వి. రమణ, ఎఐపిఆర్‌డిఎ స్టేట్ సెక్రటరీ ఎండి. జలాల్లుద్దీన్, ఆర్ఎస్ తెలంగాణ జిఐజిఎఐఎ ఎం.శివశంకర్, తెలంగాణ పోస్టల్ బి. నర్సింహులు, డిజిఎస్,

తరువాయి 12లో

## పెచ్చులూడిపడిన పాఠశాల పైకప్పు

● విద్యార్థులకు తప్పిన ప్రమాదం ● రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో ఘటన



ప్రజాపక్షం/కొందుర్గు

పాఠశాల పైకప్పు పెచ్చులూడిపడడంతో విద్యార్థులకు ప్రమాదం తప్పిన సంఘటన రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలోని బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి కథనం మేరకు... మండల కేంద్రంలోని బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో మొత్తం ఏడు తరగతుల్లో 68 మంది విద్యార్థులుండగా, 5 మంది ఉపాధ్యాయులున్నారు. ఏడు తరగతుల విద్యార్థులకు పాఠశాలలో కార్యాలయం గది కలుపుకొని కేవలం 5 గదులే ఉండడంతో గదుల కొరత ఉంది. 1వ తరగతి, 2వ తరగతి విద్యార్థులను ఒక గదిలో, 3, 4 తరగతుల విద్యార్థులను మరో గదిలో, 5వ తరగతి విద్యార్థులను ఒక గదిలో, 6వ తరగతి విద్యార్థులను ఒక గదిలో, 7వ తరగతి విద్యార్థులను పాఠశాల కార్యాలయం గదిలో కూర్చోబెట్టుకొని విద్యాబోధన చేస్తున్నారు. పాఠశాలలోని మూడు గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. అవే గదుల్లో విద్యార్థులకు విద్యాబోధన కొనసాగిస్తున్నారు. దీనికి తోడు పాఠశాలకు కంపౌండ్ వాల్ లేకపోవడంతో, విద్యార్థులకు ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

తరువాయి 12లో

## జూరాలకు జల కళ

14 గేట్లు ఎత్తివేత
ప్రాజెక్టులోకి 1.15 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో
కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి

ఎగువ ప్రాంతంలోని మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణానది పరీవాహక ప్రధాన జలాశయాలు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని జలకళను సంతరించుకున్నాయి. శుక్రవారం ఆల్మట్టి జలాశయం పూర్తిస్థాయి మట్టం 129.72 టిఎంసిలకు 90.01 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుండి

తరువాయి 12లో





## 13 రాజకీయ పార్టీలకు
# ఇసి షోకాజ్ నోటీసులు

● గత ఆరేళ్లుగా ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడమే కారణం ● ఈ నెల 10 లోపు నివేధిక ఇవ్వాలని అధికారులకు సూచన

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణలో పలు రాజకీయ పార్టీలపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక చర్యలు చేపట్టింది. గత ఆరేళ్లుగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా, కేవలం రిజిస్టర్డ్ పార్టీలుగా మాత్రమే కొనసాగుతున్న 13 పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో స్పష్టమైన కారణాలతో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఆదేశించింది. రాష్ట్రంలో ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయి ఉండి ఆరేళ్లకు పైగా ఏ ఎన్నికల బరిలోనూ నిలవని పార్టీలను జాబితా నుంచి తొలగించాలని ఇసి నిర్ణయించింది. ఈ ప్రక్రియలో భాగంగానే 13 పార్టీలను గుర్తించి

తరువాయి 12లో

## మాజీ సిఎం రోశయ్య ప్రసంగాలు
# నేటి యువతకు స్ఫూర్తి

వర్ధంతి సభలో వక్తల ఆకాంక్ష
కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరణ



ప్రజాపక్షం/హైదరాబాద్

ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రసంగాలను నేటి యువతరం నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన సభ జరిగింది. ఈ సభలో గుత్తా సుఖేందర్ రెడ్డితో పాటు రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్,

తరువాయి 12లో



సిగాచి పేలుడుపై న్యాయ విచారణ జరిపించాలి

03



ఎసిబి వలలో డిప్యూటీ తహసీల్దార్

12



# ప్రపంచం
WORLD NEWS

## పడవ ప్రమాదంలో గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపు



**ఇండోనేషియా:** పడవ ప్రమాదంలో గల్లంతైన 30 కోసం ఇండోనేషియా అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తూర్పు జావాలోని కెటాపాంగ్ పోర్ట్ నుంచి బుధవారం బాలీలోని గిలిమానుక్ పోర్ట్‌కు బయలుదేరిన 'కెఎంపి టును ప్రతమ జయా ఫెర్రీ' నీటిలో మునిగిపోయిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఆరుగురు మృతి చెందగా, 29 మందిని రెస్క్యూ బృందాలు రక్షించినట్టు అధికారులు ప్రకటించారు. మిగతా వారి ఆచూకీ కోసం మూడు హెలికాప్టర్లు, 20 పడవలు గాలిస్తున్నాయి. గజ ఈతగాళ్లు ఆ ప్రాంతాన్ని జల్లెడపడుతున్నారు. భారీ అలలు ఎగసిపడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, రెస్క్యూ ఆపరేషన్‌కు ఆటంకాలు ఎదురవుతాయన్న అనుమానాలుఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# గట్టెక్కిన ట్రంప్

## 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్'కు అమెరికా కాంగ్రెస్ ఆమోదం



**వాషింగ్టన్:** సొంత పార్టీ సభ్యుల నుంచి కూడా విమర్శలు ఎదుర్కొన్న 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్'కు అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. దీనిని అత్యంత ప్రతిష్టాత్మకమైన బిల్లుగా అభివర్ణించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టెక్కారు. పన్ను తగ్గింపులు, రక్షణ, సరిహద్దు భద్రతపై భారీ నిధులు కేటాయించే ఈ బిల్లు అమెరికా రాజకీయాల్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. కాగా ఈ పరిణామాన్ని ట్రంప్ సాధించిన అతిపెద్ద విజయంగా రిపబ్లికన్ పార్టీ నాయకులు, ప్రత్యేకించి ట్రంప్ మద్దతుదారులు పేర్కొంటున్నారు. ఈ బిల్లులో 'మెడికెయిడ్' ఖర్చుల్లో కోతలు, వలస నియంత్రణ, గ్రీన్ ఎనర్జీ పథకాల్లో మార్పులు వంటి పలు కీలక అంశాలు ఉన్నాయి. పలు ప్రభుత్వ విభాగాలు, ప్రత్యేకించి వైద్య రంగంలో కొన్ని శాఖలు మూతపడే ప్రమాదం ఉందని, ప్రజలను కొల్లగొట్టి, కొంత మంది కోటీశ్వరులకు మేలు చేయడమే బిల్లు లక్ష్యమని పేర్కొంటూ, రిపబ్లికన్లు ఈ బిల్లును వ్యతిరేకించారు. అమెరికన్ పార్లమెంటు చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా మారథాన్ ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. బిల్లును వ్యతిరేకిస్తున్న కొంత మంది సొంత పార్టీ సభ్యులకు నచ్చచెప్పి, వారితో అనుకూలంగా ఓటు వేయించేందుకు ట్రంప్ మద్దతుదారులు శక్తివంచన లేకుండా ప్రయత్నించారు. చివరికి బిల్లు హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్‌లో 218–214 ఓట్ల తేడాతోఏ ఆమోదం పొందింది. అనంతరం బిల్లును ట్రంప్ సంతకం కోసం పంపారు. అంతకు ముందు సెనెట్‌లో జులై రెండున ఈ బిల్లు 51–50 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. వాస్తవానికి సెనెట్‌లో బిల్లుకు అనుకూలంగా 50, వ్యతిరేకంగా కూడా 50 ఓట్లు పడడంతో, టై ఏర్పడింది. దీనితో ఉపాధ్యక్షుడి హోదాలో జేమ్స్ డేవిడ్ వాన్స్ కాస్టింగ్ ఓటు వేశారు. దీనితో అక్కడ ఆమోదం లభించింది. కాంగ్రెస్‌లోనూ బిల్లుకు ఆమోదముద్ర పడడంపై ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. పార్టీకి చెందిన కాంగ్రెస్ సభ్యులు, నాయకులతోపాటు, దేశ ప్రజలకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లుపై ట్రంప్ జులై ఐదో తేదీ సాయంత్రం సంతకం చేస్తారని, అదొక వేడుకగా సాగుతుందని రిపబ్లికన్ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**పేదలపై దాడి: డెమోక్రాట్ల విమర్శ**

ట్రంప్ తీసుకొచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్'ను డెమోక్రాట్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనిని పేదలపై దాడిగా పేర్కొంటున్నారు. కాంగ్రెస్‌లో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. ధనికులను మాత్రమే దృష్టిలో పెట్టుకొని తీసుకొచ్చిన బిల్లు వల్ల ఎవరికి ప్రయోజనమని వారు ప్రశ్నిస్తున్నారు. బిల్లులోని వివాదాస్పద అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి డెమోక్రాటిక్ పార్టీ సన్నాహాలు చేస్తున్నది.

### బిల్లులో ఏముంది?

ట్రంప్ ఎంతో గొప్పగా అభివర్ణిస్తుండగా, ప్రత్యర్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్'లో కీలక అంశాలు ఏవి అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. నిజానికి ఈ బిల్లు మూలాలు ట్రంప్ మొదటిసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, 2017లోఅమలు చేసిన పన్ను తగ్గింపు నిర్ణయాలతో ముడిపడి ఉన్నాయి. అప్పటి తీర్మానాలను ఇప్పుడు, రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టిన తర్వాత శాశ్వతంగా అమలు చేయడానికే బిల్లును తీసుకొచ్చారు. సర్వశక్తులు ఒడ్డి, ఆమోదింప చేసుకున్నారు. దీని ద్వారా, ఓవర్‌టైం వేతనాలు, టిప్ ద్వారా ఆదాయం పొందే కార్మికులకు ప్రత్యేక పన్ను మినహాయింపులు లభిస్తాయిర. అదే విధంగా అమెరికా రాజ్య, స్థానిక పన్ను (ఎఎస్‌ఎఎల్‌టి/ సాల్ట్) మినహాయింపు పరిమితి 10,000 డాలర్ల నుంచి 40,000 డాలర్లకు పెరుగుతుంది. ఈ కొత్త మినహాయింపుల కారణంగా, తదుపరి 10 సంవత్సరాల్లో ఫెడరల్ బడ్జెట్ లోటు 3.4 ట్రిలియన్ డాలర్ల వరకు ఉండవచ్చని అంటున్నారు. ఫుడ్ స్టాంప్ పథకంలో కూడా మార్పులు చేశారు. కొత్త బిల్లు ద్వారా రాష్ట్రాలు కూడా ఈ పథకానికి సంబంధించిన వ్యయాన్ని పంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. పని చేయగల వయసును 54 నుంచి 64 సంవత్సరాలకు, అంటే పది సంవత్సరాలు పెంచారు. అదే సమయంలో, తక్కువ ఆదాయ వర్గాల కోసం ఉన్న మెడికెయిడ్ ఆరోగ్య పథకానికి పెద్ద దెబ్బ తగిలింది. ఈ బీమాకు ట్రంప్ భారీ కోతలు విధించారు. నూతనంగా విధించిన పని నిబంధనలతో, సుమారు 1.2 కోట్ల మంది తమ వైద్య బీమా కోల్పోయే ప్రమాదంలో చిక్కుకున్నారు. కొన్ని రాష్ట్రాల్లో అక్రమ వలసదారులకు మెడికెయిడ్ సేవలు నిలిచిపోయాయి. అలాగే, లింగ మార్పు చికిత్సలకు నిధులు పూర్తిగా స్తంభిస్తాయి. అదే సమయంలో, పట్టణ ప్రాంతాల్లోని ఆసుపత్రుల పరిరక్షణకు 50 బిలియన్ డాలర్ల కేటాయింపు ఉంటుంది. వలసల నియంత్రణపై ఈ బిల్లులో దృష్టి కేంద్రీకరించినట్టు అందులోని అంశాలు స్పష్టం చేస్తున్నాయి. మెక్సికో, కెనడా వంటి దేశాలతో ఉన్న సరిహద్దుల్లో గోడ నిర్మాణానికి ఏకంగా 46 బిలియన్ డాలర్లు కేటాయించడమే ఇందుకు నిదర్శనం. వలసదారులను నిర్బంధించి, తరలించడానికి ఏర్పాటైన కేంద్రాలను విస్తరించడమేగాక, సంఖ్యను కూడా పెంచడానికి 45 బిలియన్ డాలర్లు, సిబ్బంది నియామకం, శిక్షణకు మరో 30 బిలియన్ డాలర్లు కేటాయించారు. ఇంత భారీ బడ్జెట్‌ను బట్టి, అక్రమ వలసదారులను దేశం నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ పంపించివేయాలన్న ట్రంప్ పట్టుదలతో ఉన్నట్టు స్పష్టమవుతున్నది. అమెరికాలో ఆశ్రయం కోరే వ్యక్తుల సాయం కోసం ముందుగా ప్రతిపాదించిన 1,000 డాలర్ల ఫీజును 100 డాలర్లకు తగ్గించారు. దీనితో ఎక్కువ మంది అభ్యర్థనలు చేసుకునే అవకాశం ఉంటుంది. జో బైడెన్ ప్రభుత్వ హయంలో ప్రవేశపెట్టిన గ్రీన్ ఎనర్జీ పథకాలు కూడా కొత్త బిల్లుపై ట్రంప్ సంతకం చేసిన వెంటనే నిలిచిపోతాయి.

# గాజాపై ఆగని దాడులు

## ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 15 మంది..
## సైన్యం కాల్పుల్లో 20 మంది మృతి!



**డెర్ అల్ బలా (గాజా స్ట్రిప్):** ఒకవైపు శాంతి చర్చలు, కాల్పుల విరమణకు ఆమోదం తెలుపుతున్నట్టు నటిస్తున్న ఇజ్రాయెల్, మరోవైపు గాజా స్ట్రిప్‌పై దాడులు కొనసాగిస్తున్నది. శుక్రవారం తెల్లవారు జామున ఇజ్రాయెలీ వైమానిక దళం జరిపిన దాడుల్లో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మావతా సాయం కోసం ఎదురుచూస్తున్న ప్రాంతాల్లో ఇజ్రాయెలీ సైనికులు జరిపిన కాల్పుల్లో కనీసం 20 మంది మృతి చెందారు. 60 రోజుల కాల్పుల విరమణకు హమాస్, ఇజ్రాయెల్ అంగీకరించినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ట్రంప్ ప్రకటన వెలువడిన తర్వాత కూడా ఇజ్రాయెల్ దాడులు ఆపలేదు. హమాస్ ఉగ్రవాద స్థావరాలుగా అనుమానిస్తున్న ప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నామని వాదిస్తున్న ఇజ్రాయెల్, ఆహారం, మందులు వంటి కనీస అవసరాల కోసం ఎదురుచూస్తున్న కేంద్రాల వద్ద సైనికులు కాల్పులకు తెగబడడాన్ని ఏ విధంగా సమర్థించుకుంటుంది అనేది ప్రశ్న. ఇలావుంటే, గాజాలోకి మానవతా సాయాన్ని కూడా అడ్డుకుంటూ, ఇజ్రాయెల్ మారహోమాన్ని కొనసాగిస్తున్నదని ప్రపంచ వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐక్యరాజ్య సమితి సైతం ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసింది. తాజా నివేదికలో, మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్న వారిపైనా ఇజ్రాయెలీ సైనికులు జరిపిన దాడుల్లో 613 మంది మృతి చెందారని పేర్కొంది. అక్కడ మానవ హక్కుల ఉల్లంఘన నిరాటంకంగా కొనసాగుతున్నదనడానికి ఇది నిదర్శనం.

**ఈజిప్టు, కతార్ మధ్యవర్తిత్వం**

హమాస్–ఇజ్రాయెల్ మధ్య రెండు నెలల కాల్పుల ఒప్పందం కోసం ఈజిప్టు, కతార్ మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. ఈ ప్రతిపాదనకు ఇజ్రాయెల్ అంగీకరించిందని, హమాస్ నుంచి కూడా సానుకూల స్పందన వచ్చిందని ట్రంప్ ఇప్పటికే ప్రకటించగా, ఇంత వరకూ ఆ దిశగా అడుగులు పడలేదు. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతునే ఉండగా, ఈ ఏడాది మార్చిలో, ఆ తర్వాత మేలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాలు ఎక్కువకాలం సాగలేదు. దీనితో ఇజ్రాయెల్ ఎంత వరకూ మాటపై నిలబడుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ మీడియా వార్తల ప్రకారం, కాల్పుల విరమణ ప్రతిపాదనను హమాస్ స్వాగతించింది. తమ వద్ద బందీలుగా ఉన్న వారిలో 10 మందిని తొలివిడతలో విడుదల చేస్తామని, అదే సమయంలో మృతి చెందిన 18 మంది భౌతికకాయాలను కూడా అప్పగిస్తామని హమాస్ తెలిపింది. కాల్పుల విరమణ దీర్ఘకాలం కొనసాగితే, తమ వద్ద ఉన్న మిగతా 22 మంది బందీలను కూడా విడుదల చేయడానికి హమాస్ సిద్ధంగా ఉంది. కానీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనను మినహాయిస్తే, ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు సానుకూలంగా ఉందని అనుకోవడానికి ఎలాంటి ఆధారాలూ లేవు. గాజా స్ట్రిప్‌లో కొనసాగుతున్న దాడులే ఇందుకు నిదర్శనం.

# టిబెట్‌పై ఆచితూచి వ్యవహరించండి

## భారత్‌కు చైనా హితవు



**బీజింగ్:** టిబెట్‌కు సంబంధించిన అంశాలపై ఆచితూచి వ్యవహరించాలని భారత్‌కు చైనా హితవు పలికింది. టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దలైలామా వారసుడి ఎంపిక ఆయన ఇష్టానుసారం జరగాలని భారత మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై చైనా శుక్రవారం అభ్యంతరం వ్యక్తం చేసింది. భారత్–చైనా దేశాల మధ్య ఇటీవల కాలంలో మెరుగుపడుతున్న ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావాన్ని నివారించడానికి టిబెట్ సంబంధిత సమస్యలపై జాగ్రత్తగా వ్యవహరించాలని కోరింది.14వ దలైలామా అనుసరిస్తున్న చైనా వ్యతిరేక వేర్పాటువాద స్వభావం గురించి భారత్‌కు స్పష్టత ఉండాలని, జిజాంగ్ (చైనా భాషలో టిబెట్) సంబంధిత సమస్యలపై తమ నిబద్ధతను గౌరవించాలి, అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ శుక్రవారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. రిజిజు వ్యాఖ్యలపై అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, జిజాంగ్ గురించి లేదా దలైలామా గురించి మాట్లాడేటప్పుడు లేదా ఏవైనా నిర్ణయాలు తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. రిజిజు తన వ్యాఖ్యలను సొంతానికే పరిమితం చేసుకోవాలని వ్యాఖ్యానించారు. తన వారసుడిని దలైలామా స్వయంగా ఎంపిక చేసుకుంటాడని లేదా ఇందుకు కోసం 2015లో ఏర్పడిన గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్ ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటుందని, ఇతరులు ఎవరికీ ఇందులో ప్రమేయం ఉండదని రిజిజు చేసిన వ్యాఖ్యలపై మావో అసంతృప్తి వ్యక్తం చేశారు. దలైలామా వారసుడి ఎంపిక చైనా ఆమోదంతో మాత్రమే జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. జిజాంగ్ తమ దేశ అంతర్భాగమని, తమ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం మంచిదికాదని భారత్‌కు స్పష్టం చేశారు. నోబెల్ శాంతి గ్రహీత దలైలామా వారసత్వ ప్రణాళికను చైనా ఇది వరకే తిరస్కరించింది. వారసుడి ఎంపిక చైనా ఆమోదంతోనే జరుగుతుందని వార్తలు వచ్చిన నేపథ్యంలో రిజిజు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఇలావుంటే, ఈనెల 6న ధర్మశాలలో జరిగే దలైలామా 90వ పుట్టినరోజు వేడుకల్లో బౌద్ధ మతస్థుడైన రిజిజు, కేంద్ర సహాయ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ భారత ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ పుట్టినరోజు కార్యక్రమం మతపరమైన కార్యక్రమం అని, దీనికి రాజకీయాలతో సంబంధం లేదని మంత్రి రిజిజు వ్యాఖ్యానించారు.

## నక్సలైట్లపై మారణకాండ

(మొదటి పేజీ తరువాయి)

కడవెండిలో జరిగింది. ఈ సభకు జీడి ఎల్లయ్య అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆనాడు విస్నూరు రామచంద్రారెడ్డి ఆగడాలు, దౌర్జన్యాలకు అంతులేదని, భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వీరమరణం పొందిన మొదటి వ్యక్తి దొడ్డి కొమురయ్య అన్నారు. నాలుగున్నర వేల మంది చంపబడగా పోరాటాన్ని నిర్మూలించలేక పోయారని, చివరకు శాంతి చర్చల ద్వారానే విముక్తి పలకడం జరిగిందన్నారు. నేడు అమిత్‌షా లాంటి వారు కమ్యూనిజాన్ని నిర్మూలిస్తామని కలలు కంటున్నారు. దొడ్డి కొమురయ్యను చంపితే ఉద్యమం మరింత ఉవ్వెత్తున సాగిందే తప్ప అంతం కాలేదన్నారు. దేశంలో తుపాకులు పట్టి పోరాడుతున్న వారు అనేక చోట్ల ఉన్నారని, మణిపూర్‌లో రెండు వర్గాలు తుపాకులు పట్టి కాల్చి చంపుకుంటున్నాయన్నారు. నాగాలాంగ్‌లోనూ తుపాకులు పట్టి పోరాటం చేస్తున్నారని, దేశంలోనూ అక్కడక్కడ టెర్రరిస్టులు తుఫాకులు పట్టి ప్రజల ప్రాణాలు తీసుకున్నారు. వారిని తుదముట్టించలేని బిజెపి సర్కార్ నక్సలైట్లను తుదముట్టిస్తామని చెప్పడంలో అర్థం లేదన్నారు. దీన్ని బట్టి బిజెపి, అమీత్‌షా టెర్రిర్టులకు అనుకూలంగా ఉన్నారనే చెప్పాలన్నారు. నక్జలైట్లు అటవి సంపద కాపాడడం కోసం పనిచేస్తున్నారని, అక్కడ ఉన్నది అంతా గిరిజన బిడ్డలే అన్నారు. నక్సలైట్లను చంపి అటవి సంపదను దోచుకొని కార్పోరేట్లకు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు.

**కగార్ పేరుతో ఆదివాసీలను చంపుతున్న మోదీ సర్కార్ : విమలక్క**

ఆపరేషన్ కగార్ పేరుతో మోదీ సర్కార్ ఆదివాసీలను చంపుతుందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నిర్వాహకురాలు విమలక్క మండిపడ్డారు. అటవీ సంపదను దోచుకొని కార్పోరేట్లకు కట్టబెటేందుకే బిజెపి ఆపరేషన్ కగార్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. మావోయిస్టులను తుదముట్టిస్తామని అమిత్‌షా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వారిని తుదముట్టిస్తామనడం కల అన్నారు. వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలన్నారు.

**దొడ్డి కొమురయ్య స్ఫూర్తిలో ఉద్యమాలు : తమ్మెర విశ్వేశ్వరరావు**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ కంట్రోల్ కమీషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. దేశంలో కమ్యూనిస్టులకు ఎంతో చరిత్ర ఉందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించింది కమ్యూనిస్టులే అన్నారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తిగా ఉద్యమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, మోటే శ్రీశైలం, బిల్లా తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## మరణ శాసనం (మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ల సాధనకు మద్దతు ప్రకటించింది. దేశ ప్రయోజనాల దృష్ట్యా సమ్మె జయప్రదానికి పిలుపునిచ్చింది. జాతీయ సమితి సమావేశాలు సిపిఐ కార్యదర్శి రామకృష్ణ పాండా అధ్యక్షతన జరిగాయి. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల పరిశీలన 'ఎస్ఐఆర్' ప్రక్రియ ఉపసంహరణకు డిమాండ్ చేయాలని జాతీయ సమితి ఏకగ్రీవంగా తీర్మానించింది. ఒకటి లేక రెండు నెలల్లో కొత్త ఓటర్ల జాబితాలు రూపొందించాలన్న ఎన్నికల సంఘం ప్రతిపాదనకు సరైన ప్రణాళిక లేదని, ఆచరణలో అర్హులైన ఓటర్లు అనేక మందికి అన్యాయం జరుగుతుందని, అందుకోసమే 2024లో లోక్‌సభ ఎన్నికల కోసం రూపొందించిన ఓటర్ల జాబితాల ఆధారంగా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని, కొత్త ఓటర్ల పేర్లను మాత్రమే చేర్చాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదే విధంగా వర్షాల కారణంగా నష్టపోయిన హిమాచల్ ప్రదేశ్‌లోని ప్రజలకు సముచిత పరిహారం డిమాండ్ చేయాలని సిపిఐ జాతీయ సమితి తీర్మానించింది. భారీ వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో ఆస్తి నష్టం, పంట నష్టం సంభవించినట్లు పేర్కొంది. కాగా, సమితి సమావేశాల్లో రాజకీయ ముసాయిదా తీర్మానాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా ప్రవేశపెట్టారు. దీనిని సెప్టెంబరు 21 నుంచి 25వ తేదీ వరకు చండీగఢ్‌లో నిర్వహించబోయే జాతీయ మహాసభల్లో ప్రవేశపెడతారు. ఈ ముసాయిదా తీర్మానంపై నాయకులు చర్చించారు. అన్ని అంశాలను నిశితంగా పరిశీలించారు. సవరణలను సూచించారు. వాటిని జాతీయ కార్యదర్శి వర్గం పరిశీలించిన తర్వాత నిర్ణయిస్తుందని, ఆపై తుది ముసాయిదా రూపొందించాలని సమావేశం నిర్ణయించింది.

# వచ్చే ఎన్నికల్లో వంద స్థానాలు గెలుస్తాం

## రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం
## 15 మంది ఎంపిలను గెలిపించి ఢిల్లీకి పంపుతాం
## కాంగ్రెస్ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ
## వందలో ఒక్కస్థానం తగ్గినా ప్రశ్నించాలని వెల్లడి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రానున్న రోజుల్లో శాసనసభ స్థానాలు 119 నుంచి 150కి పెరగబోతున్నాయని, లోక్‌సభ సీట్లు కూడా పెరగబోతున్న నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో వంద మంది ఎంఎల్‌ఎలను గెలిపించి, తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, అలాగే మరో 15 మంది ఎంపిలను గెలిపించి, ఢిల్లీకి పంపిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానానికి హామీనిచ్చారు. వంద స్థానాల్లో ఒక్క స్థానాన్ని కూడా తగ్గనివ్వబోనని, ఒక్కటి తగ్గినా తనను ప్రశ్నించాలన్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సిఎం కోరారు. హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ'లో ఆయన ప్రసంగించారు. దెబ్బ తిన్న ఆర్థిక వ్యవస్థ, అడుగంటిపోయిన రాజ్యాంగ బద్ధ సంస్థల ప్రతిష్ట, వీటన్నింటినీ పునరుద్ధరించుకుంటూ, ఒక్కోక్క కష్టాన్ని అధిగమిస్తూ, సమస్యను పరిష్కరిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు మంత్రివర్గం ముందుకు తీసుకెళ్తుందని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లోనే ఉండాలని, ప్రజాసేవ చేసిన వారికి టికెట్లు ఇచ్చి, వారిని ఎంఎల్‌ఎలును, మంత్రులను చేసే బాధ్యతను మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ తీసుకుంటారని భరోసానిచ్చారు. స్థానికంగా ఎంఎల్‌ఎలు ఉన్నారని, తమ రాజకీయ భవిష్యత్తు ఏమిటనే ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, ప్రస్తుతం 60 మంది ఎంఎల్‌ఎలు ఉంటే, రానున్న ఎన్నికల్లో మరో 80 మందికి కొత్తగా టికెట్లు ఇచ్చే అవకాశాలు ఉంటాయని కాంగ్రెస్ నాయకులకు సిఎం హామీ ఇచ్చారు.

**సోషల్ మీడియాపై యుద్ధం ప్రకటించాలి...** కిరాయి మనుషులతో దుబాయ్‌లో ఆఫీసును ఏర్పాటు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విష ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తలే తమకు (ప్రభుత్వానికి) బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, సోషల్ మీడియాపై యుద్ధం ప్రకటించాలని, ఈ యుద్ధంలో కల్వకుంట్ల గడి తునాతునకలు కావాలని సిఎం పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలను సర్పంచులు, వార్డులు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, ఛైర్మన్లు, మేయర్లుగా గెలిపించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసానిచ్చారు.

**రైతు రాజ్యంపై చర్చకు సిద్ధమా?...** రైతు రాజ్యం ఎవరు తెచ్చారు?, రైతులకు అండగా ఎవరు నిలిచారో పార్లమెంట్, అసెంబ్లీలో చర్చించేందుకు ఢిల్లీలో మోదీ, గల్లీలో కేడీ ఎవరితోనైనా తాము చర్చకు సిద్ధమని, ఈ చర్చకు కెసిఆర్, కెటిఆర్, కిషన్‌రెడ్డి ఎవరొస్తారో రావాలని, తాను కాంగ్రెస్ కార్యకర్తలను తీసుకొస్తానని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. నాటి ఇందిరమ్మ పథకాలే పేదల జీవితాల్లో వెలుగు నింపిందని, అందుకే సంక్షేమ పథకాలకు ఇందిరమ్మ పేరును పెడుతున్నామని వివరించారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఉదయమే రూ.5లకే టిఫిన్ పెట్టేందుకు క్యాంటీన్లను పెట్టి, వాటికి ఇందిరమ్మ పేరు పెడుతామంటే, తలమాసిన దద్దమ్మలు, సోయిలేని వాళ్లు ఇందిరమ్మ పేరు పెడుతారా? అని ధర్నాలు చేశారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**60 వేల ఉద్యోగ నియామకాలపై చర్చకు సిద్ధమా? ...** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే నియమించిన 60వేల మంది ఉద్యోగులను ఎల్‌బి స్టేడియంలోకి తీసుకొస్తానని, ఇందులో ఏ ఒక్కరు తగ్గినా తాను కాళ్లముందు ఉండి క్షమాపణ చెబుతానని, దీనిపైన చర్చకు సిద్ధమా అని నరేంద్రమోదీ, కెసిఆర్,కెటిఆర్, కిషన్ రెడ్డిలకు సిఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి గౌరవాన్ని, గుర్తింపును తీసుకొచ్చామన్నారు.

ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే తెలంగాణ యువత వైద్యులు, ఇంజినీర్లు, ఐఎఎవ,ఐపిఎస్‌లు అయి, రాజ్యాన్ని ఏలాలనా?, లేదంటే గొర్రెలు, బర్రెలు పెంచుకోవాలనా?,ఆలోచన చేయాలని సిఎం సూచించారు. గొల్లోలు గొర్రెలు పెంచుకోవాలని, మాదిగలు చెప్పులు కుట్టుకోవాలని, ఎరుకలోల్లు పందులు పెంచుకోవాలని, ముదిరాజులు చేపలు పట్టుకోవాలని, చంద్రశేఖర్‌రావు ఆయన కుమారుడు మాత్రం రాజ్యాలు ఏలుతరంటా?, ఇదేనా న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏంచేశారు?

(మొదటి పేజీ తరువాయి)

గత పదేళ్లలో ప్రధాని మోదీ ప్రభుత్వం ఏమి చేసిందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ' శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో జరిగింది. టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మల్లికార్జున ఖర్గే, ఎఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ప్రసంగించారు. సభలో మల్లిఖార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ దేశంలో చట్టాలను బిజెపి ప్రభుత్వం ఖూనీ చేసిందని, మరోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మొత్తం దేశ పరిస్థితే మారిపోతుందన్నారు. రైతులు, యువత ఐక్యంగా ఉంటే, మోదీ ఢిల్లీ నుంచి పరుగులు తీస్తారని, వదిలిపెట్టి వెళతారని, ఢిల్లీలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. దేశాన్ని రక్షించేందుకు అందరూ ఒకటి కావాల్సిన అవసరం ఉన్నదన్నారు. 'రూ.15 లక్షలు ఇస్తామని, ప్రతి ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హామీనిచ్చిన మోదీ, వీటిని అమలు చేశారా? అని ప్రశ్నించారు. కనీస మద్దతు ధర ఇచ్చారా? దీనిని బట్టి మోదీ నిజం చెబుతారా? అబద్ధాలు చెబుతారా?' అని ప్రశ్నించారు. ప్రజలను ఇంకేంత కాలం బిజెపి మోసం చేస్తుందని ఖర్గే మండిపడ్డారు. రానున్నరోజుల్లో కాంగ్రెస్ మరింత అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

**మణిపూర్ ఈ దేశంలో భాగం కాదా?...** ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని, కానీ మణిపూర్ వెళ్లడానికి మాత్రం మనసు రాలేదని, మణిపూర్ రాష్ట్రం అంశంపై ఒక్కసారి కూడా ఆయన పెదవి విప్పలేదని ఖర్గే విమర్శించారు. రాహుల్‌గాంధీ, తాను మణిపూర్ వెళ్లామని, మోదీ మాత్రం వెళ్లలేదన్నారు. 'మణిపూర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపూర్‌వాసులు భారతీయులు కాదా? అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు' అని ఖర్గే విమర్శించారు

**దేశం కోసం పోరాడేందుకైనా ప్రాణాలు అరిపించేందుకైనా సిద్ధమే...** దేశం కోసం పోరాడేందుకు ప్రాణాలు అరిపించేందుకైనా కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని, దేశం కోసం ఇందిరా, రాజీవ్, నెహ్రూ ప్రాణాలను అర్పించారని ఖర్గే అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలో ఎవరైనా దేశం కోసం ప్రాణాలు అరిపించారా? అని ఖర్గే నిలదీశారు. ఇందిరా గాంధీ భయపడలేదని, భయపెట్టేందుకు ప్రయత్నించినా తల వంచలేదని, ఎవరు వచ్చినా రాకపోయినా బంగ్లాదేశ్‌ను విడదీస్తానని చెప్పి చేసి చూపారని, మోదీ ఏం చేశారని, కేవలం ప్రసంగాలకే పరిమితం అయ్యారని విమర్శించారు. భారత విదేశీ విధానం బాగాలేదని, తద్వారా అన్ని దేశాల నుంచి శత్రుత్వం ఏర్పడిందని, నేపాల్ దూరం అవుతుందని అన్నారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చినప్పటికీ మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారని ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారని, కానీ ఆ విషయంపై ప్రధాని నోరు ఎందుకు విప్పరని నిలదీశారు.

**రిజర్వేషన్లను సాధించే వరకు పోరాడుతాం...**వెనుకబడిన తరగతుల (బిసి) కు రిజర్వేషన్‌ను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దీనికి 42 శాతం ఆమోదం లభిస్తుందని, రిజర్వేషన్లను సాధించే వరకు పోరాడుతామని ఖర్గే చెప్పారు. ప్రధాని మోదీ తన మన్ కి బాత్ చెబితే, తాము దిల్‌కి బాత్, కామ్‌కి బాత్ చెబుతామని, రానున్న రోజులలో కూడా చేసి చూపిస్తామన్నారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులను కెసిఆర్ మోసం చేశారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కెసిఆర్ మోసం చేశారని, గత ప్రభుత్వ హాయాంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులు, యువత, మహిళలకు విముక్తి లభించిందని ఖర్గే అన్నారు. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని, బిసిల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలేనని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇలా అందరూ కలిసికట్టుగా బిఆర్‌ఎస్ ను ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల గురించి ఆలోచిస్తుందని, వారి కోసం పనిచేస్తుందని, కొన్ని రోజుల్లోనే కార్మికులకు ఏదో ఒకటి చేస్తుందన్నారు.

**రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కుట్రలు : డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క**

రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా కుట్రలు చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుతం ఒక సైదాంతిక పోరాటం జరుగుతుందని, రాజ్యాంగాన్ని రక్షించాలని కాంగ్రెస్, ఇండియా కూటమి ఒక పక్కన, రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి, ఎన్‌డిఎ కూటమి మరో పక్కన పోరాటం చేస్తున్నాయన్నారు. రాజ్యాంగం ఒక పుస్తకం కాదని, అది ఒక అద్భుత గ్రంథమని, రాజ్యాంగాన్ని నిలబెట్టుకుంటేనే ప్రజలందరికీ భవిష్యత్తు ఉంటుందన్నారు. సామాజిక న్యాయ సూత్రం ఎజెండాగా రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతున్నదని, జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బిఆర్‌ఎస్, బిజెపి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడప గడపకు తీసుకువెళ్లాలని ఆయన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగమే లేకపోతే ఈ దేశంలో పేదలు ,సామాన్యులు, గిరిజనులు, దళితులకు, బలహీన వర్గాలకు ఎటువంటి హక్కులు ఉండేవి కావు హక్కులు కేవలం రాజులు, రాజ్యాధికారం అనుభవించే కొద్ది మంది పెద్దలకు మాత్రమే దక్కేవి అన్నారు. అటువంటి పరిస్థితుల్లో దేశంలోని ప్రతి పౌరునికి సమాన హక్కులు, గౌరవాన్ని కల్పిస్తూ ఈ దేశ సంపద, అవకాశాలు దేశంలోని ప్రజలందరికీ సమానంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ, బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన అద్భుత గ్రంథం రాజ్యాంగం అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ కర్ణాటకలోని బీదర్‌లో ఒక దళిత కుటుంబంలో జన్మించిన ఖర్గే బాల్యంలోనే మత కలహాల్లో తల్లిని కోల్పోయారని, ఆ ఘటన ఆయనను జీవితాంతం సెక్యులరిజం, సామాజిక న్యాయం, సామరస్యానికి ప్రతీకగా నిలిచేలా మలిచిందన్నారు. సభలో తొలుత ఇటీవల సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయిన వారికి సభ సంతాపాన్ని తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించింది.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలపై టిపిసిసి సీరియస్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారంటూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో సంచలనం సృష్టిస్తున్నాయి. బనకచర్ల ఆపడానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖలు రాస్తే సరిపోదని.. చంద్రబాబు కోవర్టులకు కాంట్రాక్టులు, కరెంటు కట్ చేయాలని అప్పుడే ఆంధ్రా పాలకులు తమ వద్దకు వస్తారని కామెంట్ చేశారు. తెలంగాణలో చంద్రబాబుకు కోవర్టులు ఉన్నారని.. వారు కట్టే బనకచర్ల ప్రాజెక్టును ఆపాలంటే, కోవర్టులకు నీటి కనెక్షన్లు, కరెంట్ కనెక్షన్లు కట్ చేయాలన్నారు. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపై టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మరోసారి సీరియస్ అయ్యారు. వెంటనే వ్యాఖ్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించారు. అయితే, సోమవారం జరిగే క్రమశిక్షణ కమిటీ మీటింగ్ తర్వాత అనిరుధ్ రెడ్డికి షోకాజ్ నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

### సిగాచి రసాయన పరిశ్రమ పేలుడుపై
# న్యాయవిచారణ జరిపించాలి

ఘటన పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వానికి సూచన
చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన సిపిఐ ప్రతినిధి బృందం



**ప్రజాపక్షం/హైదరాబాద్/సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై న్యాయ విచారణ చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు ప్రభుత్వానికి సూచించారు. సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద పవన్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్, రాష్ట్ర సమితి సభ్యులు ప్రకాష్ రావుతో కలిసి సాంబశివరావు గురువారం పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న పలువురిని సిపిఐ ప్రతినిధుల బృందం పరామర్శించి ధైర్యం చెప్పారు. అంతకు ముందు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రమాదంలో 39 మంది చనిపోవడం, మరో 35 మంది తీవ్రంగా గాయపడడం చాలా బాధాకరమన్నారు. దేశ చరిత్రలోనే ఒక పరిశ్రమంలో ఇంత పెద్ద ప్రమాదం జరిగిన దాఖాలు లేవన్నారు. తాము ఢిల్లీలో ఉన్న కారణంగా ప్రమాదంజరిగిన వెంటనే సంఘటన స్థలానికి రాలేకపోయామన్నారు.

టెక్నాలజీ లేనప్పుడు ఒకప్పుడు సింగరేణిలో భూగర్భంలో ఇలాంటి ప్రమాదాలు జరిగేవని, ఇప్పుడు అక్కడ జరగడంలేదని, అంతకంటే పెద్ద ప్రమాదం ఇక్కడ జరగడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. సేఫ్టీ తనిఖీ, పొల్యూషన్ విభాగం, ప్రతి నిమిషం పరిశీలించే మానిటరింగ్ సిస్టం ఉంటున్నా ఈ ప్రమాదం ఎలా జరిగిందో విచారణ చేయాలన్నారు. ఈ ఘటనపై రెండు కమిటీలు వేసినా కానీ న్యాయ విచారణ చేస్తేనే అన్ని అంశాలు బయటికి వస్తాయని కూనంనేని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవచ్చని ప్రభుత్వానికి సూచించారు. హైదరాబాద్ దాని చుట్టుపక్కల ప్రాంతాలు ఫార్మా కంపెనీలతో ఫార్మా హబ్ గా ఉందని, మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యాజమాన్యం సరైన విధానాలు అనుసరిస్తుందా, కాలం చెల్లిన మిషన్‌ను ఉపయోగిస్తుందా, ఇప్పుడు డయ్యర్ బ్లాస్టర్ కారణం మానవ తప్పిదమా, యంత్రం తప్పిదమా అనేది విచారణ చేపట్టడం ద్వారానే తెలుస్తున్నదనీ వారన్నారు. ఈ మూడు నెలలకు ఒకసారి సేఫ్టీ తనిఖీలు ఉంటాయని, దానిపై కౌంటర్ చెక్ ఉంటాయని అవి జరిగితే ఇలాంటి ప్రమాదాలు ముందుగానే పసిగట్టవచ్చని తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న కూలీలకు రోజుకు రూ. 550 మాత్రమే ఇస్తూ సంవత్సరానికి రూ. 15000 రూపాయల వరకే జీతాలు ఇస్తే వారు ఎలా జీవిస్తారని వారన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కలిసి రూ.కోటి రూపాయలు సహాయం ప్రకటించారని, కానీ భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే న్యాయ విచారణ ద్వారానే సాధ్యమవుతుందని వారన్నారు. ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఈ ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేయాల్సిన సేఫ్టీ అధికారులు చేయకపోవడం, అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్లక్ష్యం కూడా



ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న కారణంగానే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటాయని నిజాలు నిగ్గు తెల్చేందుకు ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని సత్యం కోరారు. ఈ ప్రమాదంలో గల్లంతైన వారి వివరాలతోపాటు ప్రమాదం తీవ్రత, భద్రతలోపాలపై హైకోర్టు సెట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్‌ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు
# దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులు

**ప్రజాపక్షం/హైదరాబాద్/కరీంనగర్ ప్రతినిధి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా అసెంబ్లీలో పలువురు నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దుదిళ్ల శ్రీధర్ బాబు, గడ్డం వినోద్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు, ఎంఎల్‌సి శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, శాసనసభ కార్యదర్శి వి.నరసింహచార్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**సిపిఐ నాయకుల ఘన నివాళి**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్యకు సిపిఐ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య 75వ వర్ధంతి సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో గురువారం ఆయన చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్, ఈటి నరసింహ, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి గోవిందు, బోయ శ్రీరాములు, అంజయ్య, నరసింహ తదితరులు ఉన్నారు.

**దొడ్డి కొమరయ్య ఆశయాలను నెరవేర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత : సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దేశ్‌ముఖ్‌లను ఎదిరించి పోరాడి అమరుడైన దొడ్డి కొమరయ్య ఆశయాలను, లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ





సభ్యుడు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌లు కలిసి దొడ్డి కొమరయ్య చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబుల పరిపాలనలో వెట్టిచాకిరీ, బానిసత్వం కొనసాగుతున్న తరుణంలో గ్రామాల్లో దేశ్‌ముఖ్‌ల ఆగడాలు పెరిగిపోయి ప్రజలను పట్టిపీడిస్తున్న నిజాం నవాబు, రజాకార్లను ఎదిరించడానికి ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజలను చైతన్యపరుస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో కడివెండి గ్రామంలో విసునూరు దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న క్రమంలో 1946 జులై 4న దొడ్డి కొమరయ్యపై కాల్పులు జరపడంతో నేలకొరిగారన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, అందె స్వామి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సమ్మయ్య, కిన్నెర మల్లవ్వలతో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## టిజిటిడిసి ఉద్యోగుల క్రమబద్ధీకరణ హర్షణీయం : ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గవర్నర్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ(టిజిటిడిసి)కు చెందిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ నలుగురు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం పట్ల టిజిటిడిసి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా టూరిజంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు.

## ఎఐవైఎఫ్ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ఎఐఎవైఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర ఖండించారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల ముట్టడికి ఎలాంటి పిలుపునివ్వకున్నా అన్ని జిల్లాల్లో పోలీసులు ఎఐవైఎఫ్ నేతల అరెస్టు చేశారని, వారిని బేషరతుగా తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌లోని ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ధర్మేంద్ర మీడియాతో మాట్లాడుతూ ఇటీవలకాలంలో రాష్ట్ర పోలీసు లు పార్టీ, ప్రజా సంఘాలకు సంబంధం లేకున్నా, ఎటువంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పిలుపునివ్వకున్నా అక్రమంగా అరెస్టులకు పాల్పడటం అప్రజాస్వామికమన్నారు. సిపిఐతో పాటు అనుబంధ ప్రజా సంఘాలు సమాజ హితమే లక్ష్యంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు, పాలకుల తీరు ను నిరసిస్తూ నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. అయితే నిరసన కార్యక్రమం




చేపట్టినా ముందుగానే బహిరంగంగా ప్రకటిస్తామన్నారు. కానీ ఇవేమీ పట్టకుండా పోలీసు యంత్రాంగం, ఇంటెలిజెన్స్, కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య పోకడలనే అనుసరిస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాజ్యాంగం ప్రసాదించిన పోరాట హక్కులను గౌరవించాలని, అరెస్టులతో అణచివేత ధోరణిని కట్టడి చేయవచ్చనే దృక్పథంను మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. కొన్ని పోలీస్ స్టేషన్లలో అయితే పై నుండి ముందస్తు అరెస్ట్ లిస్ట్ వచ్చిందంటూ,ఒకవేళ లిస్ట్ లో పేరు లేకున్నా తమ ఉన్నతాధికారులకు మేము కస్టడీలోకి తీసుకున్నామని చూపించడానికి ఒక గ్రూప్ ఫోటో చాలు అంటూ, నేతలను అడుగుతున్నారని, ఈ విధానాలన్నీ దుర్మార్గమని వారు ధ్వజమెత్తారు. ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసుల అవగాహన లేమి వైఫల్యం కారణంగానే, ఈ పొరపాట్లు జరుగుతున్నాయని అందుకే రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి పూర్తి స్థాయి అవగాహనను కల్పించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్, వంశీ పాల్గొన్నారు.

# ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు

పార్టీ నియమ నిబంధనలకు నాయకులు కట్టుబడి ఉండాలి
టిపిసిసి విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశంలో 50 ఏళ్ల క్రితం జరిగిన ఎమర్జెన్సీ గురించి మాట్లాడే బిజెపి నేతలు 11 ఏళ్ల బిజెపి పరిపాలనలోని ఎమర్జెన్సీ పరిస్థితుల గురించి ఎందుకు మాట్లాడటంలేదని ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన భేష్ అని, పార్టీ కార్యకర్తల పనితీరు బాగుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఇష్టానుసారం మాట్లాడవద్దని హెచ్చరించారు. పార్టీ నియమ నిబంధనలకు నాయకులు కట్టుబడి ఒకేతాటిపై నిలవాలన్నారు. టిపిసిసి విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం శుక్రవారం గాంధీభవన్‌లో జరిగింది. సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బి. మహేష్ కుమార్, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచేలా పని చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించారు. పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. పార్టీ అంతర్గత విషయాలు బహిరంగంగా మాట్లాడి ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వొద్దన్నారు. ఏ సమస్య ఉన్నా పార్టీ అంతర్గత సమావేశాల్లోనే మాట్లాడాలని ఆయన ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలపై గత ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తేయాలని కోరారు. నామినేటెడ్ పదవులను త్వరగా భర్తీ చేయాలన్నారు. పార్టీ నాయకులకు ఇచ్చిన పదవులను సద్వినియోగం చేసుకోవాలని, పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికి, సమర్థులకు పదవులు ఇవ్వాలని ఆయన టిపిసిసికి సూచించారు. మేనిఫెస్టో అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ కృషి అభినందనీయమని, హామీలను అమలుచేసే ఏకైక పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

**పార్టీలో నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలి : సిఎం రేవంత్‌రెడ్డి**

కాంగ్రెస్ పార్టీలో నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని కష్టపడి రాష్ట్రంలో రెండోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని, రాష్ట్రంలో వచ్చే పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీలో నాయకులుగా ఎదగాలంటే ఇప్పటి నుంచే కష్టపడాలని, గ్రామాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమన్వయంతో పని చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. పార్టీ పదవులను సాధారణంగా పరిగణించవద్దని, పార్టీ పదవులతోనే నాయకులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని, రాజకీయాల్లో నాయకుల ఎదుగుదలకు ఇది ఉపయోగపడుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. భవిష్యత్‌లో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరగనున్నాయని, రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికలు ప్రభావితం చేయనున్నాయన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి జనగణనలో కుల గణన చేసేలా చేయడంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో కూడా ప్రభు త్వం చాలా విజయాలు సాధించిందని అన్నారు. తాను టిపిసిసి అధ్యక్షులుగా ఉన్న సమయంలో 45 లక్షల మంది క్రియాశీలక సభ్యత్వం చేసుకున్నామని, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ, పార్టీ జిల్లా అధ్యక్షుల్లో చాలామందికి ప్రభుత్వంలో పదవులు వరించాయన్నారు. సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన అరుదైన ఘనత మల్లికార్జున ఖర్గేదని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పార్టీ నాయకులు ముందుకు వెళ్లాలన్నారు. మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నదని, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధితో పార్టీ మరోసారి 90సీట్లతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమాగా చెబుతున్నానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమర భేరి సభ మోగిస్తున్నదన్నారు.

# జాతీయ ఉపాధి హామీకి బిజెపి తూట్లు

సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం
వ్య.కా.సం రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య

**ప్రజాపక్షం/ కొణిజర్ల :** కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. కాంతయ్య ఆరోపించారు. బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి కోత విధించడంతో పాటు పని దినాల సంఖ్యను తగ్గించారని ఆయన తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా 26వ మహాసభ శుక్రవారం కొణిజర్లలో అమరజీవులు సిద్ది వెంకటేశ్వర్లు, వెంపటి సూర్యనారాయణనగర్‌లో జరిగింది. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన కాంతయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తుందని తద్వారా వ్యవసాయ కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లపరం చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని తద్వారా వ్యవసాయరంగం నుండి గ్రామీణ ప్రజలు వైదొలగక తప్పని స్థితి ఏర్పడుతుందన్నారు. ధరల పెరుగుదల పాలకుల వైఫల్యమేనని కాంతయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు లో తీవ్ర జాప్యం జరుగుతుందని, ఇందిరమ్మ భరోసా పథకాన్ని వ్యవసాయ కార్మికులకు బేషరతుగా అమలు చేయాలని తక్షణం పేదల ఖాతాల్లో రూ.12వేల చొప్పున జమ చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచి రోజుకు రూ.600 గిట్టుబాటు అయ్యేవిధంగా సవరించాలని కాంతయ్య డిమాండ్ చేశారు. దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాల వెనక కమ్యూనిస్టుల పోరాటాలు, త్యాగాలు ఉన్నాయని, పోరాటాలు లేకుండా సమస్యలు పరిష్కారం కావన్నారు.



మహాసభ ప్రారంభ సూచికగా వ్యవసాయ కార్మిక సంఘం పతాకాన్ని కాంతయ్య ఆవిష్కరించారు. సిద్ధినేని కర్ణకుమార్, పగిడిపల్లి ఏసు, వీరబాబు, కంపసాటి వెంకన్న, ఈశ్వరమ్మ అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, మందడపు రాణి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, డివిజన్ నెం.19, ఎస్ఎల్‌పిజెడ్, జిహెచ్ఎంసి, యూసఫ్‌గూడ, హైదరాబాద్.
NIT No. 06/EE/DIV-19/SLPZ/GHMC/2025-26/83 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేది: 03.07.2025
**పనుల సంఖ్య:** (5)నెం.లు, సివిల్ పనులు. **అంచనా విలువ:** రూ.40.00లక్షలు, **డౌన్‌లోడ్ ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం:** 04.07.2025న సా.04.00గం.ల నుండి 10.07.2025న మ.01.00గం.ల వరకు మాత్రమే, **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, జిహెచ్ఎంసి. శ్రీ ఆర్.ఇందిరా బాయి, సెల్ నెం. 99630-25505. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, (ఎస్ఎల్‌పిజెడ్), జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 4591-PP/CL/ADVT/1/2025-26, Date: 04-07-2025

**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణా రాష్ట్రం. ఫోన్ నం.08743-232428
ఆర్.సి.నం.డి1/358/2024 ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 02.07.2025
ఈ దేవస్థానము నందు (1) ది.01.09.2025 నుండి ది.31.08.2026 వరకు అవసరమైన పూలు సరఫరా మరియు (2) ది.01.08.2025 నుండి ది.31.07.2026 వరకు పూజాద్రవ్యములు సరఫరా చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. **ఇ-టెండరు డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేది:** 05.07.2025 ఉదయం గం. 11.00ల నుండి, **టెండరు దాఖలు చేయు చివరి తేది:** 18.07.2025 ఉదయం గం. 11.00 వరకు, **టెక్నికల్ బిడ్ తెరచు తేది:** 18.07.2025 ఉదయం గం.11.30లకు, **ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది:** 18.07.2025 మధ్యాహ్నం గం. 12.00లకు.
ఇతర వివరములకు https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును. లేదా ఈ కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
సం/- ఎల్. రమాదేవి కార్యనిర్వహణాధికారి
DIPR R.O. No. : 4599-PP/CL/ADVT/1/2025-26, Date: 04-07-2025

**సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ :: ఏటూర్‌నాగారం**
ఐటీడీఏ/గిరిజన ఏజెన్సీ ఎంప్యానెల్మెంట్/2025, తేది :04.07.2025.
పత్రికా ప్రకటన
సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరునాగారం, ములుగు జిల్లా పరిధిలో పలు అభివృద్ధి పనుల కొరకై వాహనాలు కావలెను. ఇందుకు సంబంధించి ఆసక్తి గల గిరిజన ఏజెన్సీలు ITDA ఏటూరునాగారం వారితో ఎంప్యానెల్మెంట్ చేసుకోవడానికి దరఖాస్తులు ఆహ్వానించనైనది. **దరఖాస్తు ఫారములు ITDA ఏటూరునాగారం నందు తేది:** 05.07.2025, మధ్యాహ్నం 3.00 గంటల నుండి 08.07.2025, సాయంత్రం 5:00 గంటల వరకు లభించును. **పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు తేది:** 10.07.2025 సాయంత్రం 5:00 గంటల లోపు ITDA ఏటూరునాగారం నందు సమర్పించవలెను. దీని పైన సమయానుసారం మార్పులు చేయడానికి, షరతులు విధించడానికి మరియు ఎలాంటి ఏటూరునాగారం గారికి పూర్తి కారణాలు లేకుండా తగిన నిర్ణయం తీసుకోవడానికి ప్రాజెక్ట్ ఆఫీసర్, I.T.D.A అధికారాలు ఉండును. **(వివరాల కోసం ఫోన్ నెంబర్ - 8374210939 (పి.శివ ప్రసాద్ DAO)** గారిని సంప్రదించగలరు.
సం/- ప్రాజెక్ట్ ఆఫీసర్, I.T.D.A ఏటూరునాగారం, ములుగు జిల్లా
DIPR R.O. No. : 4625-PP/CL/ADVT/1/2025-26, Date: 04-07-2025

**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-11, రాజేంద్రనగర్ సర్కిల్.
NIT No. 17/EE-11ECRZ/GHMC/2025-26, టెండర్ ప్రకటన తేది: 04.07.2025
పని పరిధి: *యాక్రిలిక్ సింథటిక్ & కలర్ లేయర్ కోసం సీల్డ్ కొటేషన్ల కోసం ఆహ్వానం:*
1. **ప్రైమర్ (1 లేయర్):-** రీసర్ఫేసర్ లేయర్స్ మరియు ఉపరితలం మధ్య బంధాన్ని ఏర్పరిచే యాక్రిలిక్ ప్రైమర్ యొక్క ఒక కోట్‌ను అందించడం మరియు వేయడం.
2. **కోర్స్ (1 లేయర్) :-** సింథటిక్ కలర్ లేయర్స్ మరియు ఉపరితలం మధ్య బంధాన్ని ఏర్పరిచేలా ఆమోదించబడిన సిలికాఇసుకతో కలిపిన యాక్రిలిక్ రీసర్ఫేసర్ యొక్క ఒక కోట్‌ను అందించడం మరియు వేయడం.
3. **టెక్స్చర్ కోర్స్ (3 లేయర్స్) :-** సిలికా ఇసుకతో కూడిన క్లాసిక్‌కు మూడు లేయర్ల రంగును అందించడం, వేయడం, ఇది ఏకరీతి ఉపరితల ఆకృతిని అందిస్తుంది మరియు ట్రాక్షన్ ఆఫ్ ది కోర్టు మరియు రోలర్ వేగాన్ని నిర్ణయిస్తుంది.
4. **ఫినిష్ కోర్స్ (1 లేయర్) :-** ఒక రోలర్ ఎక్స్‌ట్రా ఫైన్ ఫినిష్ కోట్ యొక్క కలర్ క్లాసిక్ అందించడం, వేయడం వలన వాతావరణానికి, అతినీలలోహిత క్షీణతకు హై రెసిస్టెంట్ కలిగిన శక్తివంతమైన మన్నికైన ఫినిష్ (రంగు) సృష్టించబడుతుంది.
5. **లైన్స్ (2 లేయర్) :-** హెవీ బాడీడ్ యాక్రిలిక్ లేటెక్స్ యొక్క రెండు కోట్లు అందించడం, వేయడం. రంగు తెల్లటి చారల పెయింట్ టెక్స్చర్డ్ మరియు అన్ టెక్స్చర్డ్ రెండింటిలోనూ వస్తుంది మరియు అప్లికేషన్ మీద కవర్ చేస్తుంది.
**పన్నులు మినహాయించి కొటేషన్ (రూ. చదరపు అడుగులలో):** సీల్డ్ కొటేషన్లు (చదరపు అడుగులలో), **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం:** *ఇఓఐ రిలీజ్:* 04.07.2025న మ.03.00గం.లకు, *ప్రతిపాదన సమర్పణ ముగింపు తేదీ:* 08.07.2025న మ.03.00గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-11, రాజేంద్రనగర్. ఫోన్: 7337557239.
మరిన్ని వివరాలను @ http://www.ghmc.gov.in వద్ద టెండర్ నోటిఫికేషన్లు మరియు ఈ కార్యాలయం యొక్క నోటీసు బోర్డులో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ సర్కిల్-11, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 4627-PP/CL/ADVT/1/2025-26 , Date: 04-07-2025

ప్రజాపక్షం
శనివారం, 05 జులై

# ఉపాధికి ఎంఎస్ఎంఇలు కీలకం

గత నెల 27వ తేదీన ప్రపంచం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇలు) దినోత్సవం జరుపుకుంది. ఈ సంవత్సరం వేడుకలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న శ్రామిక శక్తికి ఉపాధి కల్పనకై 2030 నాటికి 60 కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సిన బృహత్ కర్తవ్యం ప్రపంచం ముందుంది. ఎంఎస్ఎంఇలు సరైన ప్రోత్సాహకాలు కరవై, ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటూనే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2.3 బిలియన్ మందికి ఉపాధులు కల్పిస్తున్నాయి. కోవిడ్ కాలం ఎంఎస్ఎంఇలను తీవ్రంగా దెబ్బతీసింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. ప్రభుత్వ ఉద్దీపన పథకాల కింద అందుతున్న రుణాలు సహాయకారి అవుతున్నాయి. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెంది భారీ పరిశ్రమల్లో ఉద్యోగాలు ఊడుతుండగా, పునాదిస్థాయిలో ఉపాధి కల్పనకు తోడ్పడుతున్నవి ఎంఎస్ఎంఇలే. పేరు గొప్ప చూచి కార్పొరేట్లకు వందల వేల కోట్లు అప్పులిచ్చి అవి ఎగనామం పెడితే లబోదిబోమంటున్న బ్యాంకులు ఇతర ద్రవ్య సంస్థలు ప్రభుత్వ చల్లని చూపుతో 15–16 లక్షల కోట్ల రుణాలను రైట్ ఆఫ్ (రద్దు చేయడం కాదని వాదిస్తారు) చేసి, కష్టమర్లపై భారాలతో ఆ లోటు పూడ్చుకుంటున్నాయి. కానీ ఎంఎస్ఎంఇలకు రుణాల మంజూరుకు సవాలక్ష షరతులు, పరిమితులు విధించి ఆంట్రప్రెన్యూర్లను తమ చుట్టూ తిప్పుకుంటాయి. ఉపాధి కల్పనను పెంపొందించే నిమిత్తం ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహకాలతో కూడిన పరపతి, మార్కెటింగ్ వసతులు అవసరం. ప్రభుత్వాల దృష్టి మారకపోతే ప్రమాదం ముంచుకొస్తుంది. మన దేశానికి సంబంధించి 2030 నాటికి 9 కోట్ల నుంచి 11.5 కోట్ల వరకు ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుంది. 14.8 కోట్లు అవసరమని ఐఎంఎఫ్ అంచనా వేసింది. మన దేశంలో ఎంఎస్ఎంఇల్లో 11 కోట్ల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ఫార్మల్ (నియత) రంగంలోని మొత్తం ఉద్యోగాల్లో ఇవి దాదాపు 62 శాతం. ప్రపంచవ్యాప్తంగా చూచినట్లయితే వ్యాపారాల్లో 90 శాతానికి, ఉపాధులో 60 నుంచి 70 శాతానికి, జిడిపిలో 50 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. అవి ముఖ్యంగా పేదలు, మహిళలు, యువత బలహీన తరగతులకు పనులు చూపుతూ సమాజాలకు వెన్నెముకగా పనిచేస్తున్నాయి. అదే సమయంలో స్థానిక, జాతీయ, ఆర్థిక వ్యవస్థలకు ఆదాయ వనరుగా ఉన్నాయి. వర్ధమాన మార్కెట్లలో కల్పించే ప్రతి 10 నియంత ఉద్యోగాల్లో 7 ఎంఎస్ఎంఇల్లోనే. అయినా పెట్టుబడులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తక్కువ అభివృద్ధిలో ఉన్న దేశాల్లో ఈ సమస్య హెచ్చుగా ఉంది. 41 శాతం ఎంఎస్ఎంఇలు ఈ ఫిర్యాదు చేశాయి. మధ్యస్థాయి అభివృద్ధి దేశాల్లో 30శాతం, ఉన్నత ఆదాయ దేశాల్లో 15 శాతం మాత్రమే ఫైనాన్స్ సమస్య ఎదుర్కొంటున్నాయి.

ఈ ప్రపంచ సభకు ఐరాస ప్రధాన కార్యదర్శి గుటెర్స్ పంపిన సందేశంలో ఎంఎస్ఎంఇల పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు. "తక్కువ వడ్డీ రుణాలు లభ్యం చేయడం, మార్కెట్ అవకాశాలు కల్పించడం, డిజిటల్ మౌలిక వసతులను, నైపుణ్యాలను పటిష్టం చేయడం, మెరుగుపరచడం ద్వారా ఎంఎస్ఎంఇల సాఫల్యతకు దోహదం చేయాలి" అన్నారు. ఐఎల్ఓ డైరెక్టర్ జనరల్ గిల్బర్ట్ ఎఫ్ హాంగ్ బో ఉద్యోగాల కల్పనలో, సామాజిక న్యాయాన్ని ముందుకుగొని పోవడంలో ఎంఎస్ఎంఇల పాత్రను ప్రశంసించారు.

ఎంఎస్ఎంఇలు కేవలం గ్రోత్ ఇంజన్లు మాత్రమే కాదు, సామాజిక న్యాయానికి ప్రోత్సాహకారులు. ముఖ్యంగా నియత ఆర్థిక నిర్మాణాల నుంచి మినహాయించబడే స్త్రీలు, యువత, బలహీన తరగతులకు ఉపాధి కల్పిస్తున్న ఎంఎస్ఎమ్ఇలు సమ్మిళిత వృద్ధి, ఉపాధి కల్పన, హుందాతనంతో కూడిన పని చూపడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

మన దేశంలో ఈ దినాన్ని 'ఉద్యామి భారత్– ఎంఎస్ఎంఇ దినోత్సవం'గా పాటించారు.ఈ రంగంలో తమ సాఫల్యాలను ప్రభుత్వం ప్రదర్శించి గొప్పలు చెప్పుకుంది. అయితే గత దశాబ్దంగా అవి ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు ఆ రంగంలోని వారికి బాగా తెలుసు. ఈ రంగం భారతదేశ వృద్ధి గాథలో రెండవ ఇంజన్ అని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రస్తుతించినప్పటికీ, కేటాయింపులకు వచ్చేసరికి అది పుర్రచెయ్యి విసురుడే. 2025–26లో కేటాయింపు 2022–23లో వాస్తవంగా ఖర్చు చేసిన దానికన్నా తక్కువగా ఉంది. ఎంఎస్ఎంఇ రంగానికి ప్రభుత్వ తోడ్పాటు అవసరం మేరకు లేదన్నది సత్యం . పునరాలోచించాలి.

# 'సోషలిస్ట్', 'సెక్యులర్' పదాలపై ఆర్ఎస్ఎస్ అక్కసు



కృష్ణ ఝా

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే రాజ్యాంగ ప్రవేశిక నుండి 'సోషలిస్ట్', 'సెక్యులర్' పదాలను తొలగించాలని ప్రతిపాదించారు. ప్రవేశిక 'ప్రాథమిక హక్కుల'తో పాటు రాజ్యాంగం మౌలిక స్వరూపంలో భాగంగా ఉంది. ప్రవేశికలోని అన్ని పదాలను లేదా భావనలను సుప్రీంకోర్టు చాలాసార్లు సమర్థించింది. రాజ్యాంగ ప్రవేశిక నుండి 'సెక్యులర్', 'సోషలిస్ట్' పదాలను తొలగించడం రాజ్యాంగంపై దాడికి పాల్పడినట్లే అవుతుంది. ఇది రాజ్యాంగాన్ని ధ్వంసం చేయటం, భారతదేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలనే ఆర్ఎస్ఎస్ దీర్ఘకాలిక లక్ష్యాన్ని వెల్లడిస్తుంది. వలస పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన అసంఖ్యాక స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, కలలకు భారత రాజ్యాంగం

> *నిజానికి, ఆర్ఎస్ఎస్‌కు ప్రవేశికతో మాత్రమే కాదు, మొత్తం రాజ్యాంగంతోనే అసౌకర్యంగా ఉంది. మన స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతల ఆదరణ పొందిన విలువలను ఇది సహించదు. దీనికి కారణం చాలా సులభం – స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ ఎటువంటి పాత్ర పోషించలేదు. అది కేవలం బ్రిటీష్ వారితో సహకరించింది. మతం ఆధారంగా భారతీయుల మధ్య విభేదాలను సృష్టించడం ద్వారా జాతీయ ఉద్యమాన్ని బలహీనపరచేందుకు ప్రయత్నించింది. ఆ విధంగా, ఆర్ఎస్ఎస్ వలస పాలకుల విభజించు –పాలించు విధానానికి సహాయపడింది.*

సజీవ నిదర్శనం. ప్రవేశికలో 'సోషలిజం', 'సెక్యులరిజం' పదాలను చేర్చడం యాదృచ్ఛికం కాదు; ఇది స్వాతంత్ర్య సమరయోధులు నిలబడిన, తమ ప్రాణాలను అర్పించిన మూల విలువలను ప్రతిబింబిస్తుంది. వారి ఆదర్శాలు రాజ్యాంగంలోని ప్రతి నిబంధనలో పొందుపరచబడ్డాయి. 1976లో ఇందిరా గాంధీ ప్రభుత్వం ఈ ప దాలను చేర్చడం కేవలం ఆ వారసత్వాన్ని ధృవీకరించింది. ప్రవేశిక రాజ్యాంగం ప్రధాన విలువలను కలిగి ఉంది. ప్రవేశికను మార్చడానికి ఏ ప్రయత్నమైనా రాజ్యాంగ విద్రోహ చర్య అవుతుంది. 'సెక్యులర్' అనే పదం అంబేద్కర్ రాజ్యాంగంలో లేదనే హోసబాలే వాదన కూడా అబద్ధం. ప్రవేశికలో 'సెక్యులర్' అనే పదాన్ని చేర్చడానికి ముందే, రాజ్యాంగంలోని పార్ట్ IIIలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల విభాగంలో ఈ పదం ఉంది. 'సెక్యులర్' అనే పదం ఆర్టికల్ 25లోని క్లాజ్ (2)(ఎ) కిం ద ఉంది. ధర్మాధర్మ వివేక స్వేచ్ఛ, మతావలంబన, మతాచరణ, ప్రచార స్వేచ్ఛలను అది ప్రస్తావించింది. కాబట్టి ఈ పదం భారత రాజ్యాంగ ప్రవేశికలో చేర్చడానికి ముందే ప్రధాన విలువల్లో ఒకటిగా ఉంది.

నిజానికి, ఆర్ఎస్ఎస్‌కు ప్రవేశికతో మాత్రమే కాదు, మొత్తం రాజ్యాంగంతోనే అసౌకర్యంగా ఉంది. మన స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతల ఆదరణ పొందిన విలువలను ఇది సహించదు. దీనికి కారణం చాలా సులభం –



స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ ఎటువంటి పాత్ర పోషించలేదు. అది కేవలం బ్రిటీష్ వారితో సహకరించింది. మతం ఆధారంగా భారతీయుల మధ్య విభేదాలను సృష్టించడం ద్వారా జాతీయ ఉద్యమాన్ని బలహీనపరచేందుకు ప్రయత్నించింది. ఆ విధంగా, ఆర్ఎస్ఎస్ వలస పాలకుల విభజించు–పాలించు విధానానికి సహాయపడింది.

రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే ఉద్దేశాన్ని ఆర్ఎస్ఎస్ వ్యక్తపరచడం ఇదే మొదటిసారి కాదు. అది ఎప్పటికప్పుడు తన మాటలు, చేతల ద్వారా ఇలా చేస్తూనే ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు, అనేక మంది బిజెపి నాయకులు తమ పార్టీ 400కి పైగా సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని గొప్పగా చెప్పుకోవడం ప్రారంభించారు. ఈ వాదనలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించాయి, విస్తృత చర్చకు దారితీశాయి. వాస్తవానికి ఈ ఆందోళన చాలా పెద్ద చర్చకు దారి తీసింది. అమిత్ షా తన ఎన్నికల ప్రచార ప్రసంగాలలో ప్రవేశికలోని 'సెక్యులర్' పదంపై తన ప్రేమను బహిరంగంగా ప్రదర్శించవలసి వచ్చింది. తమ పార్టీ 400కి పైగా సీట్లు పొందితే ఈ పదం రాజ్యాంగం నుండి తొలగించబడుతుందనే బిజెపి నాయకుల వాదనలను ఖండించవలసి వచ్చింది. 2024 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి బలం 303 నుండి 240కి తగ్గిన విషయం తెలిసిందే కదా! ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి భారత రాజ్యాంగ ప్రవేశిక నుండి 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలను తొలగించాలని ప్రతిపాదించిన వెంటనే, ఎప్పటిలాగే, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, జితేంద్ర సింగ్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మతో సహా పలువురు బిజెపి నాయకులు తమ గొంతు కలిపారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అయితే ప్రవేశికలో 'సోషలిస్ట్', 'సెక్యులర్' పదాలను చేర్చడం 'సనాతన స్ఫూర్తికి అపవిత్రం' అని కూడా వ్యాఖ్యానించారు. ఇలాంటి సమష్టి చర్యకు పదే పదే పాల్పడడం ద్వారా బిజెపి, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని దెబ్బతీయాలనే వారి ఉద్దేశాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

వాస్తవానికి రాజ్యాంగ పరిషత్ మొత్తం భారతదేశ రాజ్యాన్ని సెక్యులజం కింద తీసుకువచ్చేందు కు కృషి చేసింది. 1949 అక్టోబర్ 14న రాజ్యాంగ పరిషత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలా ప్రకటించారు: ఈ 'స్వేచ్ఛా భారతదేశ, లౌకిక రాజ్య, రాజ్యాంగాన్ని మున్ముందు మతపరమైన ప్రాతిపదికన ఏ నిబంధనతోనూ రూపుమార్చే అవకాశం ఉండబోదని నేను స్పష్టం చేస్తున్నాను. 1949 నవంబర్ 23న లౌకిక రాజ్యం ప్రాముఖ్యతను రాజ్యాంగ పరిషత్‌కు చెందిన మరో సభ్యుడు టి.జె.ఎం. విల్సన్ ఇలా వివరించారు: 'మన రాజ్యాంగం గొప్ప విజయం దాని లౌకిక స్వభావం, దాని నుండి ఉద్భవించిన లౌకిక రాజ్యం.' 'మనం దేశానికి ఈ లౌకిక స్వభావాన్ని సాధించాము. దానిని రాజ్యాంగంలో అందించాము.' అని పేర్కొన్నారు. 'కానీ మేఘాలు కమ్ముకుంటున్నాయి. రాజ్యం లౌకిక స్వభావాన్ని చీకటిమయం చేయడానికి, దాన్ని తుడిచివేయడానికి బెదిరిస్తున్నాయి. ఈ దేశంలోని ప్రగతిశీల శక్తులు, మన గొప్ప, ప్రియమైన ప్రధాన మంత్రి (జవహర్‌లాల్ నెహ్రూ) మార్గదర్శకత్వంలో, నాయకత్వంలో, ఆ మేఘాలను తొలగించి, లౌకికరాజ్యాన్ని సాధించడానికి ఐరోపా, ఆసియాలోని చాలా దేశాలు అనుభవించిన ఆ వినాశనం, దురదృష్టాన్ని మన దేశం మళ్ళీ అనుభవించడానికి అనుమతించబోరని నేను ప్రార్థిస్తున్నాను, విశ్వసిస్తున్నాను.' అని అన్నారు.

సుప్రీంకోర్టు కూడా భారత రాజ్యాంగ ప్రవేశికలో 'సోషలిజం', 'సెక్యులరిజం' అనే పదాలను చేర్చడాన్ని సమర్థించింది. 2024 నవంబర్‌లో రాజ్యాంగం 75వ వార్షికోత్సవానికి ముందు, ప్రవేశికలో 'సోషలిస్', 'సెక్యులర్' పదాలను చేర్చడాన్ని

> *సుప్రీంకోర్టు కూడా భారత రాజ్యాంగ ప్రవేశికలో 'సోషలిజం', 'సెక్యులరిజం' అనే పదాలను చేర్చడాన్ని సమర్థించింది. 2024 నవంబర్‌లో రాజ్యాంగం 75వ వార్షికోత్సవానికి ముందు, ప్రవేశికలో 'సోషలిస్', 'సెక్యులర్' పదాలను చేర్చడాన్ని సవాలు చేస్తూ దాఖలైన అనేక పిటిషన్లను కొట్టివేసింది. రాజ్యాంగం ఆమోదించే సమయంలో దాని ఆది రూపంలో ప్రవేశికలో ఈ పదాలు లేవనే కారణంతో మాత్రమే ఈ పదాలను చేర్చడాన్ని చెల్లుబాటు కాకుండా చేయలేమని తీర్పు చెప్పింది. భారత ప్రధాన న్యాయ మూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయ మూర్తి పి.వి.సంజయ్ కుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది.*

సవాలు చేస్తూ దాఖలైన అనేక పిటిషన్లను కొట్టివేసింది. రాజ్యాంగం ఆమోదించే సమయంలో దాని ఆదిరూపంలో ప్రవేశికలో ఈ పదాలు లేవనే కారణంతో మాత్రమే ఈ పదాలను చేర్చడాన్ని చెల్లుబాటు కాకుండా చేయలేమని తీర్పు చెప్పింది. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి పి.వి. సంజయ్ కుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది.

# పెరుగుతున్న ప్రమాదాలతో కార్మికులకు భద్రత కరువు

పారిశ్రామికీకరణతో కొత్త పరిశ్రమలు, కర్మాగారాలు ఏర్పాటు అవుతున్నాయి. పరిశ్రమలలో ఉపాధి కొరకు నిరుద్యోగ యువత వివిధ ప్రాంతాలనుండి వెతుక్కుంటూ వస్తుంటారు. అదే అవకాశంగా పరిశ్రమల యాజమాన్యం అతి తక్కువ వేతనాలకు ఉపాధి కల్పిస్తూ నైపుణ్యం లేని కార్మికులను నియమించుకొని వారి శ్రమను దోచుకుంటున్నారు. బయటి ప్రాంతాల నుండి వలస వచ్చిన కార్మికులగుట వలన కనీస సౌకర్యాలు లేకున్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పని చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. తరచూ ఏదో ఒక పరిశ్రమలో ప్రమాదాలు జరుగుతూ కార్మికులు తీవ్రంగా గాయపడుతుండటం.. క్షతగాత్రులు కావడం చూస్తున్నాం. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. కొన్ని పరిశ్రమలు కనీస భద్రతా ప్రమాణాలు పాటించటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. పారిశ్రామిక ప్రమాద బాధితుల్లో ఎక్కువమంది జీవనోపాధి కోసం పొట్టచేత పట్టుకొని వివిధ రాష్ట్రాల నుండి వలస వచ్చిన శ్రమజీవులే ఎక్కువ ఉంటున్నారు. అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించిన కెమికల్, ఫార్మా రసాయన కర్మాగారాల్లో రాష్ట్రంలో వేలాది మంది పనిచేస్తున్నారని కార్మిక శాఖ నివేదికలు చెబుతున్నాయి. సరైన నైపుణ్యం లేకపోవడంతో కొన్ని సందర్భాల్లో యంత్రాలను సక్రమంగా నిర్వహించలేక, సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. తాజాగా హైదరాబాద్ శివారులోని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు మండలం, పాశ మైలారం పారిశ్రామికవాడలో జూన్ 30న సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఔషధ పరిశ్రమలో భారీ విస్ఫోటం సంభవించింది. ఇది రాష్ట్ర చరిత్రలోనే ఘోరమైనదిగా.. అందరిని భయభ్రాంతులను కలిగించే విధంగా ఉన్నది.

## సిగాచీ ఔషధ పరిశ్రమ

గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న సిగాచీ సంస్థకు తెలంగాణ, మహారాష్ట్రలో పరిశ్రమలు ఉన్నాయి. పాశమైలారం పారిశ్రామికవాడలో దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఔషధ తయారీ పరిశ్రమ ఉన్నది. ఇక్కడ ముడి సరుకును శుద్ధిచేసి 'మైక్రో క్రిస్టలైన్ సెల్యూలోజ్' అనే ఔషధాన్ని తయారుచేస్తారు. దీన్ని వివిధ ఔషధ తయారీ సంస్థలకు విక్రయిస్తారు. ఈ పరిశ్రమలో నాలుగు బ్లాకులు ఉన్నాయి. ఒక బ్లాక్‌లో ప్రొడక్షన్ విభాగం ఉంది. ఇక్కడే ఔషధం తయారీ జరుగుతుంది. దాని పైభాగముల్లో క్వాలిటీ కంట్రోల్ బ్లాక్ ఉంటుంది. ఇక్కడ మొత్తం 189 మంది సిబ్బంది పని చేస్తుంటారు. వీరిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారే ఎక్కువగా ఉంటారు. ఉదయం 9 .50 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో స్ప్రేయర్డ్ డయ్యర్ పేలిపోవటంతో మొత్తం భవనమే కుప్పకూలింది. ఆ సమయములో 147 మంది పరిశ్రమ ఆవరణలో ఉన్నట్లు తెలుపుతున్నారు. 40కి పైగా మృతి చెందారు. శిథిలాలను తొలగిస్తున్న కొద్ది మృతదేహాలు బయటపడుతున్నాయి. కాలిపోయిన మృతదేహాల నుంచి వస్తున్న కమురువాసన, రసాయనాల దుర్గంధం కలిసి ఆ ప్రాంతంలో కెమికల్ దుర్వాసనతో వ్యాపించిపోయింది.

## జరుగుతున్న ప్రమాదాలు

రసాయన, ఔషధ, టెక్స్‌టైల్, ఆహార సంబంధిత పరిశ్రమల్లో ఇటీవల కాలంలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. పారిశ్రామిక రంగం కేంద్రీకృతమై ఉన్న హైదరాబాద్, సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఏటా ప్రమాదాలు నమోదయితున్నాయి. హైదరాబాద్ పరిసరాల్లోని జీడిమెట్ల, జిన్నారం, గడ్డపోతారం, మైలారం ఐడిఏ బొల్లారం, పటాన్ చెరువు, సంగారెడ్డి తదితర పారిశ్రామిక వాడల్లో తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఔషధ తయారీ యూనిట్లు, ఫార్మా కంపెనీల్లో రియాక్టర్లలో పేలుళ్లు, రసాయనాల లీకేజీలు, షార్ట్ సర్క్యూట్లు, అగ్ని ప్రమాదాలు సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం తదితరాల మూలంగా కార్మికులు ప్రాణాలు గాల్లో కలుస్తుండగా, భారీగా ఆస్తినష్టం కూడా జరుగుతుంది. పారిశ్రామిక రంగంలో ఫార్మా స్యూటికల్స్, కెమికల్ యూనిట్స్‌ను హైరిస్క్ పరిశ్రమలుగా పరిగణిస్తూ ఉంటారు. తెలంగాణలో హైరిస్క్ యూనిట్లు 4,130 వరకు ఉన్నప్పటికీ వాటిలో భద్రత ప్రమాణాలను తనిఖీ చేసే ఇన్స్‌పెక్టర్లు అది కొద్దిమంది మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 మంది ప్రాక్టీస్ ఇన్స్‌పెక్టర్లు మాత్రమే ఉన్నారు. వారు రెగ్యులరుగా పరిశ్రమల సేఫ్టీ ప్రోటోకాల్స్‌ను తనిఖీ చేయడంలో విఫలమవుతున్నారని విమర్శల ఉన్నాయి.



## ప్రమాదాలకు కారణాలు

రియాక్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యం, ముడి సరుకులు, ఉత్పత్తుల నిలువ, రవాణాలో అజాగ్రత్తలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఫ్యాక్టరీల్లో భారీ యంత్రాల చుట్టూ రక్షణ చర్యలు, పిట్స్, సంప్స్ వద్ద యంత్ర భాగాలు తనిఖీలు, పరిశుభ్రత, సరైన గాలి, వెలుతురు, ఉష్ణోగ్రతలు ఉండేలా చూసుకోవడం, హానికర రసాయనాలను సురక్షితంగా పారివేయడం వంటి వాటిలో నిర్లక్ష్యం వంటివి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఉద్యోగులు, కార్మికులకు సరైన నైపుణ్యం శిక్షణ లేకపోవడం, ప్రమాదకర రసాయనాల గురించి వారికి అవగాహన లేకపోవడం, కాలం చెల్లిన యంత్రాలను మార్చకపోవడం వంటివి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పాటించేలా చూడాల్సిన డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు నామమాత్ర తనిఖీలు, నోటీసుల జారీతోనే సరిపెడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలతో పాటు ఫైర్ ఆడిట్‌ను ఏటా నిర్వహించాల్సి ఉండగా.. అవి మొక్కుబడిగా సాగుతున్నాయి. భద్రత ఆడిట్లు, కార్మికులకు నిరంతర శిక్షణ, పర్యావరణ నియమాలు పాటించడం, సాంకేతికంగా నవీకరణ, అత్యవసర స్పందన కోసం పరిశ్రమల్లో అగ్నిమాపక, వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తేవడం తదితరాలపై దృష్టి పెట్టాలనే డిమాండు కార్మికుల నుంచి కార్మిక సంఘాల నుండి వినిపిస్తుంది.

## కార్మికులకు భద్రత కల్పించాలి

కర్మాగారాలు, పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్న ప్రభుత్వం.. కార్మికుల భద్రత అంశాన్ని పట్టించుకోవడం లేదు. కార్మికుల భద్రతకు ప్రపంచ దేశాలు అత్యధిక ప్రాధాన్యత ఇస్తాయి. సింగపూర్‌లో పని ప్రదేశంలో కార్మికుడు ప్రమాదంలో చనిపోతే.. నిర్లక్ష్యానికి కారణమైన యజమానికి జైలు శిక్ష వేస్తారు. నెలల వ్యవధిలో విచారణ ముగిస్తారు. ఆస్ట్రేలియాలో పని ప్రదేశంలో కార్మికుడు చనిపోతే మ్యాన్ స్లాటర్ కేసుగా బుక్ చేస్తారు. యజమానికి విధించే శిక్ష 2023లో 10 ఏళ్ల నుంచి 20 ఏళ్లకు పెంచారు. మన దేశంలో, రాష్ట్రంలో ప్రమాదం జరిగిన తర్వాత సరైన విచారణ జరగటం లేదు. చార్జిషీట్లు దాఖలు కావడం లేదు. కర్మాగారాల్లో భద్రతా వైఫల్యాలు, కార్మికచట్టాల ఉల్లంఘనల నివారణకు ప్రత్యేక నిబంధనలు రూపొందించాలి. కర్మాగారాల పర్యవేక్షణ రెగ్యులర్‌గా ఉండాలి. పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి. కార్మికులకుందరికి ఇన్సూరెన్స్‌తో పాటు ప్రమాద బీమా చేయించాలి. ప్రభుత్వం ప్రమాదాలకు కారణమవుతున్న పరిశ్రమ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి.

– ఉజ్జిని రత్నాకర్ రావు
9490952646

# పనికి, కుటుంబ జీవితానికీ మధ్య సమతుల్యం సాధిద్దాం!

కొందరు వృత్తి సంబంధ పనుల్లో తనమునకలై, తమ వ్యక్తిగత పనులనే కాదు తమ కుటుంబాలను కూడా నిర్లక్ష్యం చేస్తూ అనేక ఇతర సమస్యలను ఎదుర్కొంటారు. ఇలాంటి అతిగా పని చేసే వారిని మనం సాధారణంగా పని రాక్షసులుగా పిలుస్తాం. అధిక సమయం వృత్తి లేదా ఉద్యోగ ఉపాధులకే కేటాయిస్తూ, తమను తాము మరిచిపోయి పలు అనారోగ్య సమస్యలకు కూడా లోనవుతున్నారు. వీరిని 'వర్క్‌హాలిక్స్' అని పిలవడం పరిపాటిగా మారింది. 'వర్క్', 'ఆల్కహాల్' అను పదాల కలయికతో ఏర్పడిన 'వర్క్‌హాలిక్స్' గుణం కలిగి ఉన్న వ్యక్తులు వృత్తి ఉద్యోగ ఉపాధుల పనుల్లో మాత్రమే మునిగిపోయి తనను తాను మరిచిపోతారు, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసి, తమ వ్యక్తిగత జీవితాలకు సహితం దూరమై తమ తమ జీవితాలను దుర్భరంగా మార్చుకుంటూ, అనారోగ్యాల బారిన పడడాన్ని చూస్తున్నాం. వృత్తికి సంబంధించిన పనులను చేయాలి కాని వ్యక్తిగత జీవితానికి, కుటుంబ సభ్యులకు కూడా తగిన సమయం కూడా కేటాయిస్తూ సమతుల్యతలను సాధించడమే అసలైన జీవన మాధుర్యమని తెలుసుకోవాలి. పనికి అనవసర అధిక సమయాలను కేటాయించడం, పని గంటలను మరిచి పనిలో మునిగిపోవడం లాంటి గుణాలు తమ జీవితాలను దుఃఖముతో చేస్తాయని అవగాహన పర్చడానికి ప్రతి ఏటా జూలై 5న ప్రపంచ దేశాలు జాతీయ వర్క్‌హాలిక్స్ దినం లేదా జాతీయ అతిగా పని చేసే వారి దినంగా పాటిస్తాయి. ఇలాంటి లక్షణాలు కలిగిన వ్యక్తులు తమకు కేటాయించిన సమయంలో మాత్రమే పని చేస్తూ, వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలకు తగు సమయాన్ని కేటాయిస్తూ జీవితంలో పనికి, ఇతర అంశాలకు సమతుల్యత సాధిస్తూ, సంతోష ఆరోగ్యకర జీవితాలను గడపడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాలి. మనం వృత్తి పనులు చేయడానికి మాత్రమే కాదని గమనించాలి. మనకంటూ ఒక వ్యక్తిగత జీవితం ఉంది. మనకు కూడా అభిరుచులు ఉంటాయి. మనకు కూడా అందరితో కలిసి ఆనందంగా జీవించాలని ఉంటుంది. అభిరుచులను తీర్చుకోవాలని ఉం టుంది. మన కుటుంబాన్ని, సంతానాన్ని ఉన్నత స్థాయికి చేర్చాలని కూడా ఉంటుంది. జీవనోపాధికి ఏదో ఒక వృత్తిని ఎంచుకుంటాం. దాని నుం చి లభించే జీతంతో మనదైన జీవితాలను గడుపుతాం. జీతం మాత్రమే జీవితం కాదని తెలుసుకోవాలి. వృత్తి పనుల్లో అధిక సమయం కేటాయించడం ఉత్తమం కాదు. మనకు కేటాయించిన దాదాపు 8 గంటల సమయంలో మాత్రమే ఏకాగ్రతతో పని చేయాలి, ఉత్తమ ఫలితాలను సాధించాలి. అధిక సమయం పని చేస్తే ఏకాగ్రత లోపిం చి తక్కువ ఫలితాలు లేదా ఎక్కువ తప్పులు జరుగుతాయి. దీనితో మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ, నిద్రలేమి, అలసట, తలనొప్పి లాంటివి ఆవహిస్తాయి. అనారోగ్యం మనల్ని ఆక్రమిస్తుంది. ఓవర్ వర్క్ మన శ్యాంతిని హరిస్తుంది. సంస్థలో చెడ్డ పేరు తెస్తుంది. మనం వృత్తిలో పని గంటలను పాటిద్దాం. సహచర ఉద్యోగులతో సరదాగా కలిసి పని చేద్దాం, పనితో ఏకాగ్రతను పెంచుకుంటూ సాఫల్యత సాధిద్దాం. సమయానుకూలంగా కుటు ంబంతో కలిసి వినోదాలు, విందులు, యాత్రలకు ప్రణాళికలు వేద్దాం. జీవితాన్ని సమతుల్యతతో సంతోషాలు నిండిన మహాభాగ్యంగా మలుచుకుందాం. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని తెలుసుకుందాం. ఆరోగ్యానికి కొంత సమయాన్ని పెట్టుబడిగా పెడదాం. ఆరోగ్యం ఉంటేనే వృత్తి ఉద్యోగాలని తెలుసుకుందాం. వర్క్‌లైఫ్‌ను బ్యాలె న్స్ చేసుకుంటూ ఆనంద సుగంధాలతో జీవితాలను కొనసాగిద్దాం. అందరూ మెచ్చే విధంగా జీవనశైలినా మార్చుకుందాం.


(జులై 5న జాతీయ వర్క్‌హాలిక్స్ డే)

– డాక్టర్.బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700047

# మంటగలుస్తున్న మానవ సంబంధాలు

తాత మనవడు సినిమాలో సినారె రాసిన 'అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకం ఆత్మ తృప్తికై మనుషులు ఆడుకునే నాటకం వింత నాటకం' అని ప్రతి ఒక్కరూ పాడుకునేలా చేస్తున్నది. నేటి మనుషుల తీరు. ప్రతి రోజు కేరళ నుంచి కాశ్మీర్ వరకు జరుగుతున్న ఉదంతాలు ఇది నిజమనిపిస్తున్నాయి. ఈ రోజుల్లో సమాజంలో భార్య, భర్త విడాకులు తీసుకోవడం, అక్రమ సంబంధాలు వంటివి పెరిగినట్లు అనిపిస్తోంది. ఆశ్చర్యమేమిటంటే, ఇది మామూలే అనే నిర్లిప్త ధోరణిని ప్రజలు వ్యక్తపరచటం. విడాకులు, అక్రమ సంబంధాల వల్ల కుటుంబ వ్యవస్థ కూలిపోవటం, భార్యాభర్తల మధ్య పరస్పర అనుమానాల వల్ల హత్యలు, ఆత్మహత్యలు, తద్వారా వారి పిల్లలు అనాథలు కావడం వంటి విషాదకర పరిణామాలు చోటుచేసుకుంటాయి. క్షణిక సుఖం కోసం అక్రమ సంబంధాలు వివాహ వ్యవస్థకే సవాళ్లు విసురుతున్నాయి. రెండు నెలల్లో ముగ్గురు భర్తలను మార్చిన వనిత. ప్రేమ కాదన్నందుకు పదో తరగతి అమ్మాయి తల్లిని చంపిన ఉదంతం. తల్లీ కూతురుతో అక్రమ సంబంధం పెట్టుకొని నవవరుడిని చంపిన సంఘటన, చదువు చెప్పాల్సిన నలభై ఏళ్ల టీచర్ పదవ తరగతి అబ్బాయితో అక్రమ సం బంధం. ఇటీవల ముగ్గురు పిల్లల తల్లి (39) తన కుమార్తెతో వివాహం నిశ్చయమైన 24 సంవత్సరాల వ్యక్తితో లేచిపోయింది. హైదరాబాద్‌లో గురుమూర్తి అనే వ్యక్తి తన భార్యను అత్యంత కిరాతకంగా నరికి చంపి కుక్కర్లో ఉడకబెట్టి చెరువులో పడేశాడు. మరొక వ్యక్తిని మోరీలో పడేసి సిమెంట్‌తో కప్పి పడేసింది. అక్రమ సంబంధంతో సుఖపడదామని ముక్కుపచ్చలారని ముగ్గురు అబ్బాయిలను విషం ఇచ్చి చంపింది ఒక మహా తల్లి. భర్తకు కరెంటు షాకిచ్చి చంపింది ఒక ఇల్లాలు. కర్ణాటక మాజీ డీజీపీ ప్రకాష్‌ను అత్యంత దారుణంగా చంపింది తన భార్య. కేంద్రమంత్రి మనవరాలిని దారుణంగా హత్య చేశారు తన భర్త. రెండేళ్ల కాపురం చేశాక లవర్‌తో వెళ్లిపోయి పెళ్లి చేసుకుంది మరో యువతి. పదుల సంఖ్యలో పెళ్లిళ్లు చేసుకొని మోసం చేసిన ఘటనలు, హత్యలు కోకొల్లలు. గతంలో ఇలాంటి వార్తలు విన్నప్పుడు ఎక్కడో జరిగింది అనుకునే వారు. కానీ ఇప్పుడు తమ సమీప ప్రాంతాల్లో ఇలాంటి నేర ప్రవృత్తి పెరిగి పోవడం దానికి పేద ధనిక కులం మతం ప్రాంతం అన్నీ సమానంగా ఉంటున్నాయి. మనిషిని అంతమొందించాలంటే ఎలా అని రోజుల కొద్దీ ఆన్లైన్‌లో తర్ఫీదు పొందుతున్నారు. పనికిమాలిన పనులు చేయడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్నారు. డీప్‌ఫేక్, టెక్ ఫాగ్ చాలా టూల్స్ ద్వారా మనుషులను మోసం చేస్తున్నారు. మనిషికి కృతిమ మేధస్సు (ఎఐ) ఎలా సహాయపడుతుందో అలాగే వారి ఆచూకీ తెలుపడానికి ఉపయోగపడుతోంది. ఈ వార్తలు చూసినప్పుడు క్షణిక సుఖం కోసం కుటుంబ విలువలు మంటగలుపుతున్నారు. ఇతరుల మోజులో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఒకప్పుడు సమాజంలో ఎవరికైనా ఆపద వస్తే ఒకరికి ఒకరు తోడుగా ఉండేవారు. నేడు పరిస్థితులు మారిపోయాయి ఏది జరిగినా మనకెందుకులే అనుకునే సంస్కృతి సమాజంలో పెరిగిపోయింది. వ్యక్తి ఎంత సేపు ఆర్థిక సంబంధాలు కొరకు మాత్రమే మానవ సంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు ఒకరితో మనం కలిసి ఉంటే మనకు వారు ఏవిధంగా ఉపయోగపడతారు అనే ఆలోచన సమాజంలో పెరిగిపోయింది. చివరికి కుటుంబ సభ్యుల అనుబంధాలు కూడా ఆర్థిక సంబంధాలుగా మారిపోవడం చాలా బాధాకరం. ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు కుటుంబ సభ్యులందరూ కలిసి ఉండేవారు. ఆ కుటుంబంలో ఉండే పెద్దవారు కుటుంబ సభ్యులకు వారికి తెలియకుండానే వ్యక్తిత్వ వికాస బోధన చేసేవారు. వారి ప్రవర్తన చూసి పిల్లలు నేర్చుకునే వారు. భవిష్యత్తులో సమాజంలో ఏ విధంగా ఉంటే మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారో వారికి దిశానిర్దేశం చేసేవారు. నేటి ఆధునిక యుగంలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగయ్యాయి. నేను, నా భార్య పిల్లలు మాత్రమే అనుకునే 'న్యూక్లియర్ ఫ్యామిలీస్' ఏర్పడ్డాయి. ఆధునిక ప్రపంచంలో మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారడానికి ప్రధాన కారణాలు తను మాత్రమే ఎదగాలని వ్యక్తిగత స్వార్థం, సామాజిక స్పృహ లోపించడం, సోషల్ మీడియా, ఉమ్మడి కుటుంబాలకు దూరంగా ఉండడం వంటివి. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే సంభాషణల వల్ల వారిద్దరి మధ్య మానవ సంబంధాలు బలపడే అవకాశాలు ఉన్నాయి. సోషల్ మీడియా ప్రభావానికి లోనై ప్రజలు భౌతికంగా సంభాషించడం మానేసి చాలా రోజులైంది. వారికి సంతోషం వచ్చినా బాధలు వచ్చినా సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా సాధనాలలో ఎక్కువ సమయం గడుపుతూ భౌతికంగా వ్యక్తుల మధ్య ఉండే సంభాషణలు, ప్రేమ, అనురాగాలు, ఆప్యాయతలు దూరమవుతున్నారు. సామాజిక మాధ్యమాలలో ఉండే స్నేహితులు వారికి నిజమైన స్నేహితులుగా భావిస్తున్నారు. విద్యార్థులను, యువకులను ధనార్జక యంత్రాలుగా కాక మానవీయత కలిగిన వారుగా, మంచి పౌరులుగా రూపొందించాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. అదే రేపటి తరానికి మార్గదర్శకమవుతుంది.

– డా.ముచ్చుకోట సురేష్‌బాబు
9989988912



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## పని నచ్చకపోతే నక్సల్స్‌గా ముద్ర వేయడం ఫ్యాషన్ అయ్యింది

ఎన్‌సిపి (ఎస్‌పి) చీఫ్ శరద్ పవార్ విమర్శ

**న్యూఢిల్లీ :** ఒకరి పనిని లేదా వారి భావజాలాన్ని అంగీకరించడానికి ఇష్టప డకపోతే వారిని 'నక్సల్' అని ముద్ర వేయడం 'ఫ్యాషన్'గా మారుతోందని ఎన్‌సిపి (ఎస్‌పి) చీఫ్ శరద్ పవార్ విమర్శించారు. పంఢర్‌పూర్‌కు వార్షిక 'వారి' తీర్థయాత్రలో 'అర్బన్ నక్సల్స్' చొరబడ్డారని, 'వార్కారీలను' లేదా లార్డ్ విఠల్ భక్తులను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని బుధవారం శాసన మండలిలో శివసేనకు చెందిన మనీషా కయాండే పేర్కొనడంపై శరద్ పవార్ స్పందించారు. దానికి సంబంధించిన పూర్తి సమాచారం తన వద్ద లేదన్నారు. కానీ, కానీ మీడియాలో నివేదించబడిన రెండు సంస్థలలో లోకాయత్ ఒకటన్నారు. తాను లోకాయత్ పనిని చూశానని చెప్పారు. 'ఈ సంస్థ దాని దృక్పథంలో ఆధునికమైనది. గత కొన్ని సంవత్సరాలుగా సనాతన ధర్మానికి వ్యతిరేకంగా సాధారణ ఏకాభిప్రాయాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తోంది. వారు నక్సల్స్ కాదు. 'ఒకరి పనిని లేదా భావజాలాన్ని అంగీకరించకపోతే వారిని నక్సల్‌గా ముద్ర వేయడం ఇప్పుడు పెరుగుతోంది' అని పవార్ అన్నారు.

# నవ భారతదేశానికి ఆకాశం కూడా హద్దు కాదు

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధీమా

ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటన సందర్భంగా భారత ప్రవాసుల సమావేశంలో ప్రసంగం

రీజియన్‌లోనే భారతదేశ 'యుపిఐ'ని స్వీకరించిన మొదటి దేశమని ప్రశంస



**పోర్ట్ ఆఫ్ స్పెయిన్ :** భారతదేశం త్వరలోనే ప్రపంచంలోని మూడు అగ్ర ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలువనున్నదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధీమా వ్యక్తం చేశారు. కృత్రిమ మేధస్సు, సెమీ కండక్టర్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి దాని లక్ష్యాలు వృద్ధికి నూతన చోదకాలుగా మారుతున్నాయని చెప్పారు. గురువారం ఇక్కడ జరిగిన భారత ప్రవాసుల సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. 'భారతదేశం నేడు అవకాశాల భూమి'గా రూపాంతరం చెందిందన్నారు. ఫలాలు, పురోగతి అత్యంత అవసరమైన వారికి చేరుతున్నాయన్నారు. 'నవ భారతదేశానికి ఆకాశం కూడా హద్దు కాదు' అని ఉద్ఘాటించారు. 5 దేశాల పర్యటనలో భాగంగా ట్రినిడాడ్ మరియు టొబాగోలో అడుగుపెట్టిన మోదీ కొన్ని గంటల తర్వాత ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 1999 తర్వాత ఈ కరేబియన్ ద్వీప దేశానికి భారత ప్రధానమంత్రి చేసిన మొదటి పర్యటన ఇది. ట్రినిడాడ్ – టొబాగో ప్రధానమంత్రి కమలా పెర్సద్‌బైసెస్సర్ , ఆమె మంత్రివర్గ సభ్యులు, చట్టసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పలువురు దాదాపు 4,000మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఆయన తన ప్రసంగంలో ట్రినిడాడ్ – టొబాగోలో ఉంటున్న భారతీయ సమాజాన్ని ఆయన ప్రశంసల్లో ముంచెత్తారు. 'వారు వారి నేలను వీడినా వారి ఆత్మను మాత్రం వీడలేదు'. వారు గంగ యమునలను వెనక వదిలి వెళ్లారు. కానీ, రామాయణాన్ని వారి గుండెల్లోనే పెట్టుకున్నారు. వారు వారి నేలను మాత్రమే వీడినా వారి ఆత్మను మాత్రం విడిచిపెట్టలేదు. వారు కేవలం వలసదారులే కాదు . వారు కాలాతీత నాగరికతకు దూతలు' అని మోదీ ప్రస్తుతించారు. వారి సహాయాలు ఈ దేశానికి సాంస్కృతికంగా, ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రయోజనం చేకూర్చింది. ఈ అందమైన దేశంపై దాని ప్రభావాన్ని చూడండి అని మోదీ జోడించారు. అయోధ్యలోని రామాలయ ప్రతిరూపాన్ని, సరయూనది నుంచి కొంత నీటిని తీసుకొచ్చానని చెప్పారు. 'ఈ ఏడాది ప్రారంభంలో ప్రపంచంలోనే అతిపెద్ద జనసమీకరణతో మహాకుంభమేళా జరిగిందని మీకు తెలుసు. మీ కోసం మహాకుంభమేళా నుంచి నీటిని నాతో తీసుకొచ్చే గౌరవం నాకు దక్కింది'అని ప్రధాని మోదీ తెలిపారు. సరయూనది, మహా కుంభ్ పవిత్ర జలాలను ఇక్కడ గంగాధారకు అవకాశం కల్పిస్తూ అనుమతించాలని నేను కమలాజీ (ప్రధానమంత్రి)ని కోరుతున్నాను. ఈ పవిత్ర జలాలు ట్రినిడాడ్–టొబాగో ప్రజలను ఆశీర్వదిస్తాయి' అ ని ఆయన జోడించారు. గిర్మితియా కమ్యూనిటీకి సంబంధించిన సమగ్ర డేటాను రూపొందించడానికి భారతదేశం చురుకుగా పనిచేస్తున్నదని నరేంద్రమోదీ చెప్పారు. అంతేకాకుండా ప్రధానమంత్రి మోదీ తన ప్రసంగంలో భారత ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకత, దాని పైకి వెళ్లే పథాన్ని కూడా ప్రముఖం గా ప్రస్తావించారు. భారతదేశ వృద్ధికి దాని నవకల్పనతో కూడిన, శక్తివంతమైన యువత శక్తిగా తోడు నిలిచిందని కితాబునిచ్చారు. డిజిటల్ చెల్లింపులలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిన భారతదేశ 'యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్' (యుపిఐ) కూడా మోదీ ఈ సందర్భంగా ప్రదర్శించారు. 'ప్రపంచంలోని రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీల్లో దాదాపు 50 శాతం భారతదేశంలోనే జరుగుతాయి. అంతేకాకుండా ఈ రీజియన్‌లోనే యుపిఐను స్వీకరించిన మొదటి దేశమైన ట్రినిడాడ్–టొబాగోను నేను అభినందిస్తున్నాను. ఇప్పు డు డబ్బు పంపడం గుడ్ మార్నింగ్ టెక్స్ట మెసేజి పంపించే అంత ఈజీ అవుతుంది. వెస్ట్ ఇండీస్ బౌలింగ్ కంటే కూడా వేగంగా జరుగుతుందని నేను మీకు హామీ ఇస్తున్నాను' అని ప్రధానమంత్రి మోదీ వారికి అభయం ఇచ్చారు. మౌలిక సదుపాయాలు, చక్షణ, తయారీ రంగాలలో భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని కూడా మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

## 'ఇడి' నేషనల్ హెరాల్డ్ అభియోగం...
# నిజంగా ఒక వింత కేసు

సోనియాగాంధీ తరపు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు



**న్యూఢిల్లీ :** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాఖలు చేసిన 'నేషనల్ హెరాల్డ్ కేసు 'నిజంగా ఒక వింత కేసు' అని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ తరపున ప్రాతినిధ్యం వహించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. ఈ కేసులో దాఖలుచేసిన చార్జిషీట్‌ను పరిగణనలోనికి తీసుకుని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌వి.రాజు జులై 3న తన వాదనలు ముగించిన తర్వాత సింఘ్వీ శుక్రవారం తన ఖండనను ప్రారంభించారు. 'ఇది నిజంగానే ఒక వింత కేసు. వింతను కూడా మించిన కేసు. ఇంతకు ముందెన్నడూ లేని రీతిలో ఉన్నటువంటి మనీల్యాండరింగ్‌కు సంబంధించిన కేసు. ఎలాంటి ఆస్తి లేకుండా ఎలాంటి ఉపయోగం లేదా ఆస్తి ప్రొజెక్షన్ లేకుండా ఆరోపించబడిన కేసు ఇది' అని అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. నేషనల్ హెరాల్డ్ వార్తా పత్రికను ప్రచురించే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్) కు చెందిన రూ.2,000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను యంగ్ ఇండియన్ అనే ప్రైవేట్ కంపెనీ మోసపూరితంగా స్వాధీనం చేసుకుని కుట్ర, మనీల్యాండరింగ్‌కు పాల్పడిందని నిందిస్తూ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, దివంగత కాంగ్రెస్ నేత మోతీలాల్ ఓరా, ఆస్కార్ ఫెర్నాండేజ్ సహా సుమన్‌దూబే, శామ్ పిట్రోడాలపై ఇడి అభియోగాలు మోపింది.యంగ్ ఇండియన్‌లో సోనియాగాంధీ 76శాతం వాటాలను కలిగి ఉన్నారని, వారు రూ.90కోట్ల రుణం కోసం అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులను దోచుకున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది. అయితే ఎజెఎల్‌ను రుణరహితంగా చేసేందుకు ఈ ప్రక్రియ సాగుతోందని సోనియాగాంధీ తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. చట్టం ప్రకారం ప్రతీ కంపెనీకి హక్కు ఉంది. ప్రతీ రోజూ వివిధ సాధనాల ద్వారా తమ కంపెనీలకు విడుదల పొందేలా చూస్తారు. కాబట్టి మీరు అప్పును తీసేసి మరో సంస్థకు అప్పగిస్తారు కాబట్టి ఈ కంపెనీ స్వేచ్ఛను పొందుతుంది అని సింఘ్వీ చెప్పారు. యంగ్ ఇండియన్ 'ఒక లాభాపేక్ష లేని కంపెనీ' అని సింఘ్వీ చెప్పారు. 'అంటే అది డివిడెండ్లు ఇవ్వదు. ప్రోత్సాహకాలు ఇవ్వదు. జీతాలు ఇవ్వదు. అది వారికి బోనస్‌లు కూడా ఇవ్వదు. అది ఏమీ ఇవ్వదు' అని ఆయన వాదించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ చాలా ఏళ్లుగా ఏమీ చేయలేదని, బదులుగా ఒక ప్రైవేట్ ఫిర్యాదును స్వీకరించిందని సింఘ్వీ చెప్పారు. ప్రస్తుత కోర్టుకు ఈ కేసును విచారించే అధికార పరిధిలేకపోవడానికి గల కారణాలను సింఘ్వీ ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ తన వాదనలను కొనసాగించారు. జులై 3న అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌వి.రాజు చార్జిషీట్‌లోని అంశాలను ఆధారంగా చేసుకుని గాంధీలు యంగ్ ఇండియన్ 'లబ్ధిదారులైన యజమానులు' అని, ఇతర షేర్ హోల్డర్ల మరణం తర్వాత పూర్తి నియంత్రణను పొందారని వాదనలు వినిపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గాంధీలు, ఇతరులకు వ్యతిరేకంగా సెక్షన్లు 3 (మనీ ల్యాండరింగ్), సెక్షన్ 4 ప్రివెన్షన్ ఆఫ్ మనీ ల్యాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్‌ఎ) కింద (మనీల్యాండరింగ్‌కు పాల్పడినందుకు శిక్ష)అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. ఇడి తన చార్జిషీట్‌లో దూబే, పిట్రోడా, సునీల్ భండారి, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్కండైజ్ ప్రైవేట్ లిమిటెడ్ పేర్లను కూడా చేర్చింది.

# ప్రమాదకర స్థాయిలో నదులు



**న్యూఢిల్లీ :** అసోంలో వరద పరిస్థితి దారుణంగా మారింది. గోలాఘాట్ జిల్లాలోని ధన్సిరి (దక్షిణ) నది, శివసాగర్ జిల్లాలోని దిఖోవ్ నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. ఈ మేరకు కేంద్ర నీటి కమిషన్ (సిడబ్ల్యుసి) శుక్రవారం రోజు వారీ బులెటిన్‌లో పేర్కొంది. భారతదేశంలో ప్రస్తుతం తీవ్రంగా వరదలు సంభవించే కేటగిరీలో ఉన్న రెండు ప్రాంతాలు ఇవే. సిడబ్ల్యుసి నివేదిక ప్రకారం, దేశవ్యాప్తంగా 14 ప్రదేశాలు ఉండగా, వీటిలో తీవ్ర వరదలు సంభవించే ప్రదేశాలు రెండు ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడ నీటి మట్టం ప్రస్తుతం హెచ్చరిక స్థాయి కంటే ఎక్కువగా ఉంది. సాధారణం కంటే ఎక్కువ కేటగిరీలోని 12 ప్రదేశాలు అసోం, బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ అంతటా విస్తరించి ఉన్నాయి. తీవ్ర వరద పరిస్థితి కేటగిరీలోని రెండు నదులలో నీటి మట్టాలు ఇప్పటికీ పెరుగుతున్నాయని భారతదేశం అంతటా కీలకమైన వరద అంచనా ప్రదేశాలలో నీటి మట్టాలను పర్యవేక్షించే బులెటిన్ నివేదించింది. గోలాఘాట్ జిల్లాలోని నుమాలిఘర్ వద్ద శుక్రవారం ధన్సిరి (దక్షిణ) నది 78.81 మీటర్ల వద్ద ప్రవహిస్తోంది. ఇది ప్రమాద స్థాయి 78.42 మీటర్ల కంటే ఎక్కువగా ఉంది. నీటి మట్టం శుక్రవారం ఉదయం గంటకు 20 మి.మీ. స్థిరంగా పెరుగుతోంది. శివసాగర్ జిల్లాలోని శివసాగర్ వద్ద, దిఖో నది 92.4 మీటర్ల కంటే ఎక్కువగా 92.57 మీటర్ల వద్ద ప్రవహిస్తోంది. నీటి మట్టం గంటకు 110 మి.మీ. స్థిరంగా పెరుగుతోంది. అసోంలో సాధారణం కంటే ఎక్కువ వరద కేటగిరీ కింద ఆరు అదనపు ప్రదేశాలు ఉన్నాయి. వీటిలో అన్నపూర్ణ ఘాట్ (కాచర్) వద్ద బరాక్, బెకి రోడ్ బ్రిడ్జి (బార్పేట) వద్ద బెకి, నీమతిఘాట్ (జోర్హాట్) వద్ద బ్రహ్మపుత్ర వంటి నదులు ఉన్నాయి. ఈ ప్రదేశాలు హెచ్చరిక పరిమితులను దాటి ప్రమాద గుర్తులను చేరుకుంటున్నాయి లేదా పెరుగుతున్నాయి అని బులెటిన్ తెలిపింది. రిజర్వాయర్ ఇన్‌ఫ్లోలను కూడా పర్యవేక్షిస్తున్నారు. 11 రాష్ట్రాల్లోని 25 ప్రదేశాలకు పరిమితికి మించి నీటి ప్రవాహం అందుతోంది. వీటిలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, తమిళనాడులోని కీలక జలాశయాలు ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లోని నర్మదా నదిపై ఉన్న బార్గి రిజర్వాయర్‌కు 6,948 క్యూమెక్‌ల ఇన్‌ఫ్లో రేటు ఎక్కువగా ఉండగా, తెలంగాణలోని పిడి జురాలా ఆనకట్ట 3,400 క్యూమెక్‌ల పెరుగుదలను నమోదు చేసింది.

# హిమాచల్‌లో 'జలప్రళయం'

43 మంది మృతి, మరో 37 మంది గల్లంతు

జూన్ 20 నుంచి ఇప్పటి వరకు రూ. 5 వేల కోట్ల మేర ఆస్తి నష్టం



**సిమ్లా :** హిమాచల్‌ప్రదేశ్‌ను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేశాయి. ఇటీవల ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలకు హిమాచల్‌ప్రదేశ్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. దీంతో హిమాచల్‌ప్రదేశ్‌కు భారీ ఆస్తి, ప్రాణ నష్టం ఏర్పడింది. బియాస్ సహా పలు నదులు ఉప్పొంగి ప్రవహించడంతో పలు ప్రాంతాల్లో భారీ వరదలు సంభవించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. కాగా, గత నెలలో రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి హిమాచల్ ప్రదేశ్‌లో వాతావరణ విధ్వంసంతో మేఘాల విస్ఫోటనం, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం కారణంగా 43 మంది మరణించారని, మరో 37 మంది గల్లంతయ్యారని అధికారులు శుక్రవారం తెలిపారు. జూన్ 20న రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకగా, అప్పటి నుండి రూ. 5,000 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. మృతి చెందిన 43 మందిలో 14 మంది మేఘాల విస్ఫోటనం వల్ల, ఎనిమిది మంది ఆకస్మిక వరదల వల్ల, ఒకరు కొండచరియలు విరిగిపడటంతో మరణించగా, ఏడుగురు మునిగిపోయారు. మండి జిల్లాలో అత్యధికంగా 17 మరణాలు సంభవించాయి. జిల్లాలో మంగళవారం పది సార్లు మేఘాలు విస్ఫోటనం చెందడం, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగి పడి విధ్వంసం సృష్టించాయి. కేవలం ఈ ఒక్క జిల్లాలోనే గల్లంతయిన 31 మంది కోసం ఇంకా గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళానికి చెందిన సైనికులు భారీ వర్షం తర్వాత భరద్, దేజి, పాయాలా, రుక్చుయ్ గ్రామాల్లో చిక్కుకున్న 65 మందిని రక్షించారు. ఈ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం, రోడ్లు దెబ్బతినడం, నదులు ఉప్పొంగడం వల్ల అనేక గ్రామాలు తెగిపోయాయి. ప్రజల ఇళ్ళు, పొలాలలో శిథిలాలు పేరుకుపోయాయి. 150 కి పైగా ఇళ్ళు, 106 పశువుల కొట్టాలు, 31 వాహనాలు, 14 వంతెనలు, అనేక రోడ్లు దెబ్బతిన్నాయి, వివిధ విపత్తులలో 164 పశువులు చనిపోయాయి. రక్షించిన 402 మందిని ఉంచడానికి ఐదు సహాయ శిబిరాలను ఏర్పాటు చేయగా, వాటిలో 348 మంది జిల్లాలోనే ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 332 ట్రాన్స్‌ఫార్మర్లు, 784 నీటి సరఫరా పథకాలకు అంతరాయం కలిగిందని రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ తెలిపింది. శనివారం నుండి మంగళవారం వరకు రాష్ట్రంలోని కొండ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని స్థానిక వాతావరణ కార్యాలయం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హిమాచల్‌లోని కొన్ని ప్రాంతాల్లో అడపాదడపా వర్షం కురుస్తూనే ఉంది.

అఘర్‌లో గురువారం సాయంత్రం నుండి 71.4 మి.మీ వర్షం కురిసింది, ఘఘాస్ 38.6 మి.మీ, సరహన్ 36.4 మి.మీ, నగ్రోటా సూర్యన్ 31.4 మి.మీ, కందఘాట్ 31 మి.మీ, కర్సోగ్ 27.4 మి.మీ, మురారి దేవి 24.4 మి.మీ, కాంగ్రా 22.7 మి.మీ, పాలంపూర్ 21 మి.మీ వర్ష పాతం నమోదైంది.



# టివికె సిఎం అభ్యర్థిగా దళపతి విజయ్..

టివికె కీలక ప్రకటన

**చెన్నై :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తమిళగ వెట్రి కగళం(టివికె) పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా టివికె అధినేత, హీరో విజయ్ పేరును ప్రకటించింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే బరిలో దిగుతుందని స్పష్టం చేసింది. బిజెపి, డిఎంకెలతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. టివికె పార్టీ సిద్ధాంతానికి ఈ రెండు పార్టీలు శత్రువులని పేర్కొంది. పార్టీ అధినేత విజయ్ అధ్యక్షతన శుక్రవారం చెన్నైలో ఉన్నత స్థాయి కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ పలు తీర్మానాలు చేసింది. సెప్టెంబర్, డిసెంబర్ మాసాల మధ్య విజయ్ పర్యటన రాష్ట్రంలో కొనసాగుతుందని ప్రకటించింది. వచ్చే నెలలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి.. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా నేతలకు ఉన్నతస్థాయి కమిటీ సూచించింది. ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇంగ్లీష్ భాషపై చేసిన వ్యాఖ్యలపై సైతం ఈ సందర్భంగా చర్చించారు. అలాగే తమిళనాడులో ద్వంద్వ భాషా విధానాన్ని అమలు చేసేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని టివికె స్పష్టం చేసింది. తమిళనాడుపై హిందీ, సంస్కృతం భాషను బలవంతంగా రుద్దడానికి ప్రయత్నిస్తే.. ఆ చర్యలను తమ పార్టీ అడ్డుకుంటుందని విజయ్ వెల్లడించారు. అయితే ఎన్నికల సవరణ నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపట్టారు విజయ్. మైనార్టీ ఓట్లను తగ్గించేందుకే ఈ నిర్ణయమని పేర్కొన్నారు. అంతేకాదు.. బిజెపి అనుకూల ఓట్లను పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో ఇది ఒక భాగమన్నారు. కాగా, 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పలు సభలు, సమావేశాలు నిర్వహించడమే కాకుండా.. కీలక నిర్ణయాలను హీరో విజయ్ తీసుకునే అవకాశముందని సమాచారం.

# క్యూట్ యుజిలో ఒకరికి 100 శాతం పర్సంటైల్

17 మంది అభ్యర్థులకు మూడు సబ్జెక్టుల్లో వంద శాతం స్కోర్



**న్యూఢిల్లీ :** కామన్ ఎంట్రన్స్ యూనివర్సిటీ టెస్ట్–అండర్ గ్రాడ్యుయేట్ (క్యూట్ యుజి) ఫలితాలు విడుదలయ్యాయి. ఒక అభ్యర్థి నాలుగు సబ్జెక్టులలో 100 పర్సంటైల్ సాధించగా, దేశవ్యాప్తంగా 17 మంది అభ్యర్థులు మూడు సబ్జెక్టులలో టాప్ స్కోర్ సాధించినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) శుక్రవారం ప్రకటించింది. 13,54,699 మంది అభ్యర్థులకు ఎన్‌టిఎ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి) మోడ్‌లో క్యూట్ యుజి నిర్వహించింది. ఈ అభ్యర్థులు 2025–2026 విద్యా సెషన్ కోసం వివిధ సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకున్నారు. తాను ఎంచుకున్న ఐదు సబ్జెక్టులలో ఒకే ఒక అభ్యర్థి నాలుగు సబ్జెక్టులలో 100 పర్సంటైల్ సాధించారు. మొత్తం 17 మంది అభ్యర్థులు మూడు సబ్జెక్టులలో 100 పర్సంటైల్ సాధించగా, 150 మంది అభ్యర్థులు రెండు సబ్జెక్టులలో 100 పర్సంటైల్ సాధించారు. మొత్తం 2,679 మంది అభ్యర్థులు ఒక సబ్జెక్టులో 100 పర్సంటైల్ సాధించారని ఎన్‌టిఎ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. మొత్తంగా క్యూట్ యుజి 2025 అభ్యర్థులకు 37 సబ్జెక్టులకు (13 భాషలు, 23 డొమైన్–నిర్దిష్ట సబ్జెక్టులు, జనరల్ ఆప్టిట్యూడ్ టెస్ట్) అవకాశం కల్పించారు. అభ్యర్థులు భాషలు, జనరల్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌తో సహా గరిష్టంగా ఐదు సబ్జెక్టులను ఎంచుకోవచ్చు. 35 షిఫ్టులలో 19 రోజుల వ్యవధిలో 13 భాషలు (మొత్తం 57,940 ప్రశ్నలు) సహా 322 ప్రత్యేక ప్రశ్నాపత్రాలు, మొత్తంగా 1,059 ప్రశ్నాపత్రాలను రూపొందించారు. ఇంగ్లీష్, హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూతో సహా 13 భాషలలో ప్రశ్నాపత్రాలను తయారు చేశారు. క్యూట్ యుజి 2025ను అబుదాబి, దోహా, దుబాయ్, మ్యూనిచ్, ఖాట్మాండు, కౌలాలంపూర్, కువైట్ సిటీ, లాగోస్, మనామా, మస్కట్, రియాద్, షార్జా, సింగపూర్, వెస్ట్ జావా, వాషింగ్టన్‌లోని దేశం వెలుపల 15 నగరాలతో సహా భారత్‌లోని 300 నగరాల్లో నిర్వహించారు. దేశంలో అండర్ గ్రాడ్యుయేట్ అడ్మిషన్లకు ప్రవేశం కోసం క్యూట్ యుజికి ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో 13.5 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గరిష్టంగా అభ్యర్థులు ఇంగ్లీష్ (8.14 లక్షలు), తరువాత కెమిస్ట్రీ (5.70 లక్షలు), జనరల్ టెస్ట్ (6.59 లక్షలు)కు హాజరయ్యారు. గత సంవత్సరం నుండి నమూనా మార్పులో, పరీక్ష కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి) మోడ్‌లో మాత్రమే నిర్వహించారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్
# దుష్ట కసరత్తు




లక్షలాది మంద్ని ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం : కాంగ్రెస్

**న్యూఢిల్లీ :** బీహార్‌లో ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) లక్షలాది మంది ఓటర్ల ఓటు హక్కును కోల్పోయేలా చేయడానికి ఒక 'దుష్టమైన కసరత్తు' అని కాంగ్రెస్ మండిపడింది. రాష్ట్రంలో ఎన్నికల వ్యవస్థను నాశనం చేయడానికి ఒక స్పష్టమైన ప్రయత్నం అని ఆరోపించింది. బుధవారం ఇండియా కూటమి పార్టీల నాయకులు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమస్యపై ఎన్నికల సంఘాన్ని కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ భారీ కసరత్తు ద్వారా రాష్ట్రంలోని రెండు కోట్లకు పైగా ఓటర్లు ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీల భయాలను తగ్గించడానికి మొత్తం కసరత్తును డీకోడ్ చేసినట్లు ఎన్నికల కమిషన్ గురువారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈ ప్రభుత్వం ప్రజలకు నరకం చూపించడంలో ప్రత్యేకతను చాటుకుంటుందని, లక్షలాది మంది ఓటర్లకు వారి ఓటు హక్కును కోల్పోయేలా చేయడానికి ఎస్ఆఆర్ ఒక దుష్ట కసరత్తు అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్‌లో పేర్కొన్నారు. అనవసరమైన తొందరపాటు అని ప్రతిపక్షాలు లేవనెత్తిన నిజమైన ఆందోళనలను పరిష్కరించడానికి వారు పూర్తిగా నిరాకరించడం, బిహార్‌లోని ఎన్నికల వ్యవస్థను నాశనం చేయడానికి స్పష్టమైన ప్రయత్నం అని అన్నారు. దీని తాము కొనసాగించనివ్వమన్నారు. ఈ హాస్యాస్పదమైన కసరత్తును వెంటనే ఆపాలని వేణుగోపాల్ డిమాండ్ చేశారు. కాగా, ఇసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కలిసి, వారు లేవనెత్తిన ఆందోళనలు, సమస్యలు, ప్రశ్నలను విని మొత్తం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను వారికి డీకోడ్ చేసింది. కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా, రాష్ట్రీయ జనతాదళ్, సమాజ్‌వాదీ పార్టీ, డిఎంకె, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్), జార్ఖండ్ ముక్తి మోర్చా, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్–లెనినిస్ట్) లిబరేషన్, శివసేన (ఉద్ధవ్ థాక్రే) ప్రతినిధులు పోల్ ప్యానెల్‌ను కలిశారు. అర్హులైన పౌరులందరినీ చేర్చడానికి వీలుగా ప్రణాళికాబద్ధంగా, నిర్మాణాత్మకంగా, దశలవారీగా ఈ కసరత్తు జరుగుతోందని ఇసి పార్టీలకు తెలిపింది.

# ప్రయత్నాలు విఫలం కావచ్చు... ప్రార్థనలు కాదు

అందరూ కలిసికట్టుగా పనిచేయాలని : డికె శివకుమార్ పిలుపు



**మైసూర్ :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఇచ్చిన సలహా, సూచనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ శుక్రవారం పిలుపునిచ్చారు. అయితే ముఖ్యమంత్రి అయ్యే రేసులో తాను ఇంకా ఉన్నానా లేదా అనే దానిపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు. మైసూర్‌లోని చాముండి కొండలపై ఉన్న చాముండేశ్వరి దేవతకు ప్రార్థనలు చేసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. 'ప్రయత్నాలు విఫలం కావచ్చు, కానీ ప్రార్థనలు కాదు' అని అన్నారు. సిద్ధరామయ్య,శివకుమార్ మధ్య అధికార భాగస్వామ్య ఒప్పందాన్ని ఉటంకిస్తూ, ఈ సంవత్సరం చివర్లో ముఖ్యమంత్రిలో మార్పు సాధ్యమవుతుందని రాజకీయ వర్గాలలో, ముఖ్యంగా అధికార కాంగ్రెస్‌లో కొంతకాలంగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. కాగా, ఇప్పుడు ఎలాంటి చర్చలు వద్దని, రాజకీయాల గురించి మాట్లాడటానికి తాను ఇక్కడికి రాలేదన్నారు. రాష్ట్రానికి మంచి జరగాలని కోరుకుంటున్నానని, మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుజని, ఆయన తమకు, సందేశం, సలహా ఇచ్చారని, ఆయన మాటలను పాటిస్తూ అందరం కలిసి పనిచేద్దామని శివకుమార్ అన్నారు. సిద్ధరామయ్య ఐదేళ్ల పూర్తి కాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని చేసిన ప్రకటన తర్వాత శివకుమార్ ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్నారా అనే ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్ర సంక్షేమం, తన కుటుంబం, అందరి సంక్షేమం కోసం తాను తన కుటుంబంతో కలిసి చాముండేశ్వరి దేవికి ప్రార్థనలు చేశానని శివకుమార్ అన్నారు. తనను ఆశీర్వదించే సమయం వచ్చిందా అని అడిగినప్పుడు, 'ప్రయత్నాలు విఫలం కావచ్చు, కానీ ప్రార్థనలు కాదు. నేను దీనిని నమ్ముతాను. నేను దేవతను ప్రార్థించాను మరియు నాకు కావలసినది కోరుకున్నాను' అని ఆయన అన్నారు. అయితే, తాను పూర్తి ఐదేళ్ల పదవీకాలం ముఖ్యమంత్రి అవుతానని సిద్ధరామయ్య చెప్పడంతో తనకు ఎటువంటి అభ్యంతరం లేదని, తాను సిద్ధరామయ్యకు మద్దతు ఇస్తానని శివకుమార్ అన్నారు. హైకమాండ్ ఆదేశాలకు కట్టుబడి ఉండడం తప్ప తనకు వేరే ప్రత్యామ్నాయం లేదన్నారు. మే 2023లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత సిఎం పదవి కోసం సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య గట్టి పోటీ నెలకొంది. కాంగ్రెస్ శివకుమార్‌ను ఒప్పించి డిప్యూటీ సిఎంగా చేసింది. రెండున్నర సంవత్సరాల తర్వాత శివకుమార్ సిఎం అవుతారని 'రొటేషనల్ ముఖ్యమంత్రి ఫార్ములా' ఆధారంగా రాజీ కుదిరిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, దీనిని పార్టీ అధికారికంగా ధృవీకరించలేదు.


**ANNOUNCEMENT NAME CHANGE**

I CHITYALA RAJAMANI W/O GODURI NARENDER, R/O. H NO 1-46, VILAGE & MANDAL PEMBI, DIST NIRMAL TS. Has Declare that CHANGE MY NAME After Marriage "CHITYALA RAJAMANI" TO "GODURI LAVANYA" My name Mentioned in SSC MEMO bearing No. DD601548, "CHITYALA RAJAMANI Hence Forth Hereafter I Would Be Known As GODURI LAVANYA, W/O. GODURI NARENDER

**ANNOUNCEMENT NAME CHANGE**

I KAKALA RAJENDHAR S/O KAKALA LINGANNA, R/o. H NO 2-84/1, VILAGE BAVAPUR K MANDAL KHANAPUR, DIST NIRMAL TS. Has Declare that CHANGE MY NAME "KAKALA RAJENDHAR" TO "KAKALLA RAJESHWER" My name Mentioned in Passport BEARING NO. K6872551, "KAKALA RAJENDHAR Hence Forth Hereafter I Would Be Known As KAKALLA RAJESHWER, S/O. KAKALLA LINGANNA

## ఇండ్ల నిర్మాణానికి బడ్జెట్ పెంచాలి



ప్రజాపక్షం/ మునుగోడు: ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ బడ్జెట్ ఇవ్వడం కారణంగా సిమెంట్, కంకర, స్టీల్, మేస్త్ర రేట్లు విపరీతంగా పెరిగి ఇల్లు పూర్తయ్యే పరిస్థితి లేదని,మరికొంత బడ్జెట్ పెంచి ఇందిరమ్మ ఇల్లు పూర్తి అయ్యేటట్లు చూడాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు, ఎలగలగూడెం గ్రామమాజీ సర్పంచ్ సురిగి చలపతి గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎలగలగూడెం గ్రామంలో ఈదులకంటి మంజుల శేఖర్ ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయాలని గతంలో బేస్మెంట్ స్లాబ్ నిర్మాణం చేసుకున్న వారికి కల్పించి ఇండ్లు నిర్మించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు కట్కూరి లింగస్వామి, మంజుల, సైదులు, ఉదయ్, శేఖర్, యాదయ్య, మేస్త్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డార్మెటరీ బ్లాక్ పనుల తనిఖీ



ప్రజాపక్షం/చందంపేట: నల్గొండ జిల్లా చందంపేట మండల కేంద్రంలోని గిరిజన బాలికల మిని గురుకులాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మిని గురుకులంలో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలు, మౌలిక వసతులను పరిశీలించి సౌకర్యాలపై గిరిజన సంక్షేమ రిజినల్ కో ఆర్డినేటర్ బలరాంనాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గురుకులానికి డార్మెటరీ బ్లాక్ కావాలని, తాగునీటి సమస్యఉందని ఆర్‌సివో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో నిర్మాణంలో ఉన్న డార్మెటరీ బ్లాక్ పనులను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, తహశీల్దార్ శ్రీధర్‌బాబు, ఎంపిడివో లక్ష్మి, నవీన్, అనిల్, మమత, ఇంచార్జీ హెడ్మాస్టర్ కవిత, చందంపేట ఎంపిడివో తదితరులు ఉన్నారు.



## సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల

ప్రజాపక్షం/నందికొండ: నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ చీఫ్ఇంజనీర్ ఆదేశానుసారం ప్రాజెక్టు అధికారులు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకునాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు మొదటి దఫాగా 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా ఆ తర్వాత దానిని క్రమంగా పెంచుకుంటూ సాయంత్రం వరకు 3000 క్యూసెక్కుల నీటిని నాలుగు రోజులపాటు ఒక టీఎంసీ చొప్పున నీటిని విడుదల చేయడం జరుగుతుందని , ఈ నీటిని పాలేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతాలకు కేవలం తాగునీటి అవసరాల నిమిత్తం మాత్రమే విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## విద్యార్థులకు మంచి విద్య

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



ప్రజాపక్షం/యాదాద్రి : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి విద్యను బోధించాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణ శివారులోని మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో టీచర్స్, లెక్చరర్స్, సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు సాయంత్రం అందించే స్నాక్స్‌ని పరిశీలించారు. హాస్టల్ కిచెన్‌ను తనికి చేసి నూతన మెనూ ప్రకారం విద్యార్థులకి భోజనం పెడుతున్నారా లేదా అని హాస్టల్ వార్డెన్‌ని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందజేయాలన్నారు. కిచెన్‌లో నిల్వ ఉన్న కూరగాయలను వెంటనే తీసివేసి, కూరగాయలు ఎప్పటికపుడు తాజాగా తెచ్చి వండాలని అన్నారు. పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయా లేవా అని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని చెపుతూ ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు తెలియజేస్తూ అడ్మిషన్‌లు పెరిగేలా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడికి 22 సంవత్సరాలు జైలు శిక్ష

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 22 సంవత్సరాల జైలు తో పాటు జరిమాన విధించడం జరిగిందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన అల్లం మహేష్, మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతి చేసి మోసం చేసిన కేసులో నిందితుడుకి ఏడీజే 2 కమ్ ఎస్సీ,ఎస్టీ కోర్టు,అత్యాచారం, పోక్సో కేసుల ఫాస్ట్ ట్రాక్ కోర్టు యుబైఎస్ 417,420 ఆఫ్ఐపిసిఅండ్ సెక్షన్ 3 అండ్ 4 ఆఫ్ ఫోక్స యాక్ట్ 2012 అండర్ సెక్షన్ .235(2) సి ఆర్ ప్రకారం నిందితునికి 22 సంవత్సరాల జైలు జరిమాన విధించడం జరిగిందని తెలిపారు.2014 వ సంవత్సరంలో నిందితుడు వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన అల్లం మహేష్ మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకొని గర్భవతి చేసి మోసం చేయడంతో బాధితురాలు పిర్యాదు మేరకు వాడపల్లి పోలీస్ స్టేషన్ లో 2014లో పలు శిక్షల కింద కేసు నమోదు చేయడం జరిగిందని కోర్ట్ లో ఛార్జ్ సీట్ దాఖలు సమర్పించగా వాదోపవాదల అనంతరం శుక్రవారం నిందితునికి మొత్తం 22 సంవత్సరాలు జైలు 35 వే ల జరిమాన విధించడం జరిగిందన్నారు.ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్,ఎస్ఐ వీర రాఘవులు,సిఐలు ప్రకాశ్,మహేష్,నరసింహ రెడ్డి, రవీందర్,ప్రస్తుతం మిర్యాలగూడ సిఐ పివీడి ప్రసాద్,ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, వాడపల్లి పీఎస్, పిపి వేముల రంజిత్ కుమార్, సిడిఓ యూనస్, భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన, లైజన్ అధికారులు నరేందర్,.మల్లికార్జున్‌ల ను జిల్లా ఎస్‌పి అభినందించారు.

## ఐఎల్ బలోపేతానికి కృషి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: రాబోయే రోజుల్లో జిల్లాలో ఐఏఎల్ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆది రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలో జరిగిన ఐఏఎల్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన భూమిక పోషించబోతున్న తరుణంలో ఆ విషయంపై న్యాయవాదులు అందరికీ అవగాహన కల్పించేందుకు ఐఏఎల్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలియజేశారు. ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, గుండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన వెంకన్న, మేడం మోహన్ రెడ్డి, గుర్ర వెంకటరెడ్డి, నజీరుద్దీన్, ఆవుల ప్రేమ్ సుందర్, సంద యాదయ్య, ఐలేష్, వెంకటేష్, కుమార్, నగేష్, పాపయ్య, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఎస్సి, బిసి, ఎస్టి బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలను శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. సాంఘీక సంక్షేమ బాలికల గురుకులలోని విద్యార్థుల సంఖ్య, వసతుల వివరాలను, అక్కడ అవసరమైన అదనపు మంచాలు, బాత్‌రూంలు, తాగునీటి వసతి, అదనపు తరగతి గదులు, డార్మెటరీ అంశాలను ప్రిన్సిపల్‌ని అడిగి వివరంగా తెలుసుకున్నారు. ఎస్టి గురుకులలో ప్రిన్సిపల్ శారద విద్యార్థులకు మంచాలు కావాలని, తాగునీటి సమస్య ఉందని, అదనపు బాత్‌రూంలు కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు ఐక్యంగా పోరాటం

### కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండలో బైక్ ర్యాలీ




ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి: కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని జూలై 9 న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న,ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు బి నరసింహ పిలుపునిచ్చారు.శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా వాటిని ఇప్పుడు అమలు చేస్తూ పూర్తిగా కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని వాటిని జిల్లాలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేవీఎస్ రెడ్డి,కోశాధికారి డి వెంకన్న,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం,సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య,అద్దంకి నరసింహ,సాయిదాచారి,నగేష్, మల్లయ్య,ఐఎన్‌టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మైనుద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సాగర్,అయోధ్య, అశోక్,వివిధ సంఘాల నాయకులు అవుటర్ రవీందర్,అశోక్ రెడ్డి, జానయ్య, ఎండి జానీ, వీరయ్య,నాగరాజు,సంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ అగ్నికణం దొడ్డి కొమరయ్య

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి: భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య తెలంగాణ అగ్నికణంఅని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో నల్లగొండలో దొడ్డి కొమరయ్య79వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ విసునూరు రామచంద్రారెడి, దేశముఖ్‌ల వ్యతిరేకంగా కడి వెండిలో జరుగుతున్న రైతాంగ ప్రదర్శనలో దొడ్డి కొమరయ్య ముందు వరుసలో ఉన్నాడని, విసునూరు దొరలు జరిపిన కాల్పుల్లో తూటాలు తగిలి దొడ్డి కొమరయ్య నేలకొరిగాడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి వెంకన్న జానయ్య శివ మహేష్ నాగరాజు సైదులు యాదగిరి జానీ, సోమయ్య వీరయ్య, రామస్వామి,ఎల్లయ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు ముందు నుండే సిద్ధం

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

ప్రజాపక్షం/నల్లగొండ : రానున్న ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలుకు కావలసిన సామగ్రి కై ముందు నుండే సిద్ధం కావాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులకు సూచించారు.శుక్రవారం అయన తన చాంబర్లో ఖరీఫ్ 2025 సీజన్ కు ఆయా వ్యవసాయ మార్కెట్ యార్డులు,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు ,కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నల్గొండ జిల్లాలో 10 వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉండగా, ఇటీవల జిల్లా యంత్రాంగం రెండు వ్యవసాయ మార్కెట్ యార్డులకు మొబైల్ గ్రెన్ డ్రయ్యర్లు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అలాంటి మొబైల్ గ్రెన్ డ్రయ్యర్లను అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ల లో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. రబీలో 2000 మెట్రిక్ టన్నులకు మించి ధాన్యం వచ్చిన 110 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేసే విషయం, తూకం,తేమ కొలిచే యంత్రాలకు మరమ్మతు చేయించి సిద్ధంగా ఉంచుకోవడం ,అలాగే ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మరిన్ని టార్పాలిన్లను ఇచ్చే విషయం సమావేశంలో చర్చించారు.మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకురాలు ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసీఓ పత్యా నాయక్ ,తదితరులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ సమస్య పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

### ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు




ప్రజాపక్షం/చండూరు : నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు ఆరోపించారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నర్సింహ్మ భవనంలో అఖిల భారత యువజన సమాఖ్య చండూరు మండల 15వ మహాసభ ఎఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కొండ్రెడ్డి సాయి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తీర్పారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగ ఉన్న ఉద్యోగాలను కుదిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ రంగ సంస్థలకు రెడ్ తివాచి పరిచిందని అన్నారు. రైల్వే , విమాన , ఎల్ఐసి వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు భాగస్వామ్యం పేరుతో పెట్టుబడులను ఉపసంహరించుకొని కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేశారని ఆరోపించారు. దేశ రక్షణ రంగాన్ని సైతం అగ్నిపథ పేరుతో ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి నెట్టిందని విమర్శించారు. ఆపరేషన్ ఖగార్ పేరుతో ఆదివాసులను ,అమాయక గిరిజనులను మావోయిస్టుల పేరుతో చంపుతున్నారని అన్నారు. మావోయిస్టులతో భేషరతుగా చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ,నిరుద్యోగ యువతకు ఉద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి రంగ పరిశ్రమలు ,నెలకొల్పి యువతను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ జిల్లాలో విచ్చలవిడిగా నెలకొల్పుతున్న కాలుష్య ఫార్మా కంపెనీల అనుమతులు రద్దు కోసం ఉద్యమించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య , సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య , బొడ్డు వెంకటేశ్వర్లు , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేశం , తిప్పర్తి రాములు , దోటి వెంకన్న, బండమీది వెంకటేశం , జెల్ల శ్రీను, సిహెచ్ ఊషయ్య , గంట రమేష్ , ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం నవీన్ , సైదులు , శివర్ల లివగస్వామి , గణేష్ , లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి




ప్రజాపక్షం/ రామన్నపేట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ మండల కార్యవర్గ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని, ఉద్యమించే కమ్యూనిస్టులను ప్రజా ప్రతినిధులకు గెలిపిస్తే ప్రజల పక్షాన నిలబడ్తారని అన్నారు. కులం, మతం, డబ్బు ప్రలోభాలకు లొంగి ఐదు సంవత్సరాల భవితవ్యాన్ని తాకట్టు పెట్టొద్దన్నారు. మండలంలో గతంలో ప్రజాప్రతినిధులుగా గెలుపొంది అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి కృసి చేశామన్నారు. ప్రజలు సీపీఐ పార్టీపై నమ్మకం ఉంచాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వం అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. మండలంలో చిన్న నీటి వనరులైన ధర్మారెడ్డి, బునాదిగానికాల్వ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా, సహాయ కార్యదర్శి కల్లెం రాంచందర్, యాదగిరి, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, ఉట్కూరి భగవంతు, గంగాపురం వెంకటయ్య, శివరాత్రి సమ్మయ్య, కడమంచి జగన్నాధం, ఉట్కూరు కృష్ణ, మల్లేశం, సల్ల సీతారాములు, మల్లయ్య, మీసం గాలయ్య ఉన్నారు.

## లక్కీ డ్రా పేరుతో మోసం: ముగ్గురు అరెస్ట్

### జిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవార్ వెల్లడి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: లక్కీ డ్రా పేరుతో ఆకర్షణీయమైన బహుమతులు ఆశ చూపి మోసం చేసిన ఘరానా మోసగాళ్లు ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ శరత్‌చంద్రపవార్ తెలిపారు. శుక్రవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఆర్‌కె ఎంటర్‌ప్రైజెస్ పేరుతో మల్టీ లెవల్ సంస్థను నెలకొల్పి పరిసర ప్రాంతాల సుమారు 2,143 మంది అమాయక ప్రజలను సభ్యులుగా మిర్యాలగూడకు చెందిన కొమ్ము రమేష్, కొమ్ము కోటేశ్వర్‌రావు, బచ్చలకూరు శ్రీనివాస్ అనే ముగ్గురు వ్యక్తులు చేర్పించుకున్నారని అన్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఆర్‌కె ఎంటర్ ప్రైజెస్ పేరిట కార్యాలయం తెరిచి నెలకు రూ.1000 చొప్పున చెల్లిస్తే 15నెలల పాటు డ్రాలో పది మందికి అదృష్టం బాగుంటే లక్కీ డ్రాలో విలువైన కార్లు, బైక్‌లు, బంగారు నగలు ఇచ్చి 15 నెలల తరువాత డ్రాలో బహుమతి రాకున్నా చెల్లించిన మొత్తం ఇస్తామని నమ్మించి వారి నుంచి సుమారు రూ.1,85,79,000ను సేకరించి అందులో రూ.50లక్షల మేరా బహుమతులు ఇచ్చాడన్నారు. 15నెలల కాలపరిమితి బహుమతులు రాని వారు ఫోన్ చేయడంతో ఫోన్ స్విచాఫ్ రావడంతో బాధితులు వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు శుక్రవారం సాయంత్రం ఈదులగూడ చౌరస్తా వద్ద రమేష్, కోటేశ్వర్ రావు, బచ్చలకూరి శ్రీనివాస్‌ను ఆయన ఇంట్లో పట్టుకోని వారి నుంచి సుమారు రూ.70లక్షల విలువైన నగదు రూ.6.55లక్షలు, రెంపడ ఓపెన్ ప్లాట్ల దస్త్రాలు, ముదిమాణిక్యంలో ఫంక్షన్‌హాల్ లీజుకు తీసుకున్న పాత్రలు, ఫర్నీచర్, రెండు బైక్‌లు, వాషింగ్‌మిషన్, వాటర్ ప్యూరిఫైడ్, లాప్‌టాప్, కంప్యూటర్ బ్రోచర్లు స్వాదీనం చేసుకున్నారు. లక్కీ డ్రా స్కీంలలో మాయ మాటలను నమ్మి ప్రజలు నష్టపోవద్దని సూచించారు. కేసును చాకచక్యంగా చేధించిన డీఎస్పీ రాజశేఖర్‌రాజును, సీఐ సీహెచ్.మోతీరాం, ఎస్ఐ సైదిరెడ్డి, కానిస్టేబుల్స్ శ్రీను, నరసింహా, సైదులు, వీరబాబు, తమీజుద్దిన్, ప్రసాద్‌లను అభినందించారు.

## గంజాయిని విక్రయిస్తున్న ఆరుగురు నిందితులు అరెస్టు

### రూ.3 లక్షల విలువైన 11.780 కేజీల గంజాయి పట్టివేత

### ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు

### జిల్లా ఎస్‌పి కె.నర్సింహ్మా




ప్రజాపక్షం/సూర్యాపేట: సూర్యాపేట పట్టణ పోలీసులు గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు నిందితులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.3 లక్షల విలువైన 11.780 కేజీల గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు, ఒక స్కూటిని స్వాదీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి కె.నర్సింహా దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 3వ తేదీన సూర్యాపేట పట్టణంలోని నల్లచెరువు గుట్టపై ఆరుగురు వ్యక్తులు గంజాయితో ఉన్నారని నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా సిసిఎస్ పోలీసులు, సూర్యాపేట పట్టణ సిఐ వెంకటయ్య, ఎస్ఐ ఏడుకొండలు సంయుక్తంగా దాడిచేయగా ఆరుగురు వ్యక్తులు గంజాయితో గుట్ట వద్ద కూర్చోగా వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారించగా సూర్యాపేట పట్టణంలోని ముత్యాలమ్మ ఏరియాకు సంబంధించిన పిట్టల నాగరాజు, సుందరయ్యనగర్‌కు చెందిన అంగోతు వంశీ, దాసాయిగూడెం గ్రామానికి చెందిన రెడ్డిపల్లి మధుసూదన్, పట్టణంలోని బర్లపెంటకు చెందిన కూతురు అకాశ్, పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన శూర శ్రావణ్‌కుమార్, పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన గుండారపు శివ లని తేలింది. వీరితో పాటు పట్టణంలోని చంద్రన్నకుంటకు చెందిన ఆది వంశీ, ఇందిరమ్మ ఆసుపత్రి సమీపానికి చెందిన విశ్వనాధుల సాయికుమార్, మోతె మండలం దోసపాటి వంశీ, పట్టణంలోని కృష్ణటాకిస్ ఏరియాకు చెందిన సారగండ్ల శివ కార్తీక్ వీరితో కలిసి గంజాయి వ్యాపారాన్ని సాగిస్తునట్లు తెలిసింది. ఈ నలుగురు పరారిలో ఉన్నారు. పిట్టల నాగరాజు, ఆది వంశీలు కలిసి విశాఖ పట్నం అరుకు ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయిని తీసుకువచ్చి చిన్న చిన్న పొట్లాలుగా చేసి (5 నుండి 10 గ్రాములు) రూ.500 నుండి రూ.1000 అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నారు. నిందితులు గత నెల 30వ తేదీన సూర్యాపేట నుండి ఖమ్మంకు వెళ్లి, అక్కడ నుండి విశాఖపట్నం చేరుకుని అరుకు ప్రాంతంలో 12 కేజీల గంజాయిని కేజి రూ.2వేల చొప్పున కొనుగోలు చేసి ఈనెల 3న సూర్యాపేటకు తీసుకవచ్చారు. ఈ గంజాయిని అదేరోజు సాయంత్రం నల్లచెరువు గుట్ట వద్దకు అంగోతు వంశీ తన టివిఎస్ మోపెడ్ స్కూటిలో తీసుకవచ్చారు. అదే సమయంలో కొంతమంది వారి వద్ద గంజాయి ఉండటాన్ని పసిగట్టి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న రూ.3లక్షల విలువైన 11.780 కిలో గ్రాముల గంజాయిని, మూడు సెల్‌ఫోన్లు, స్కూటిని స్వాధీనం చేసుకున్నా రు. వీరిపై ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. డ్రగ్స్ రవాణా చేసిన, వినియోగం చేసిన నేరమని, దీనికి కఠిన చర్యలు తప్పవని ఎస్‌పి హెచ్చరించారు. గంజాయి సీజ్ చేసి నిందితులను అరెస్టు చేయడంలో ప్ర ముఖ పాత్ర పోషించిన సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, ఎస్ఐ హరికృష్ణ, సిసిఎస్ సిబ్బంది శ్రీనివాసులు, అనంద్, మల్లేశ్, సతీష్, శివకృష్ణ, ప్రభాకర్, మహిళ హోంగార్డు మంజుల, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ రమేష్, పట్టణ సిఐ వెంకటయ్యతో పాటు ఎస్ఐ లను జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అభినందించారు.

## చిట్టాపూర్‌లో ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాపక్షం / మల్లాపూర్ : మండలాన్ని ఆనుకొని ఉన్న పెద్దవాగు నుండి అక్రమంగా ట్రాక్టర్లలో పేపర్ లోడుతో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. చిట్టాపూర్ గ్రామ శివారులో తనిఖీలు చేస్తుండగా ఏ విధమైన అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కార్యాలయంకు తరలించినట్లు ఎమ్మార్వో రమేష్ శుక్రవారం తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే సమాచారం అందించాలని రెవిన్యూ అధికారులు తెలిపారు.



## చెక్‌డ్యాం, వాటర్‌షెడ్ పనులు పరిశీలన

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : తిమ్మాపూర్‌లో వాటర్‌షెడ్, ఊటకుంట నిర్మాణం, చెక్‌డ్యాం పనులు నూతనంగా ప్రభుత్వం ప్రతిపాదించిన పనులను రాజన్నసిరిసిల్లా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండోజు సత్తయ్య శుక్రవారం పరిశీలించారు.వాటర్‌షెడ్ పథకంలో భాగంగా విడిరాల్ల కట్టనిర్మాణం,గేలియన్ల నిర్మాణం నేల కోత గురికాకుండా చూస్తుందని ఆయన భూసారాన్ని నీటిని కాపదుతుందన్నారు. ఎంపీవో జోగంరాజు,వాటర్‌షెడ్ ప్రాజెక్ట్ అధికారి శ్రీహరి,ఏపివో కొమురయ్య,ఇంజనీర్ అర్షద్‌పాష,కృష్ణహరి, సాంకేతిక నిపుణులు రమేష్, సహాయకులు రాజు,నాగరాజు,కార్యదర్శులు దేవరాజు,సంపత్‌రెడ్డి, శ్రీను, నర్సింహులు, రైతులు ఉన్నారు.



## ఆకట్టుకున్న మాక్‌పోలింగ్



ప్రజాపక్షం/రామడుగు: విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే ఎన్నికల పట్ల అవగాహన కల్పించాలని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికే మాక్ పోలింగ్ నిర్వహిస్తున్నామని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని స్థానిక గోపాల్‌రావు పేట అల్ఫోర్స్ పాఠశాలలో ఎన్నికల వాతావరణాన్ని తలపించే విధంగా ఎన్నికల నియమావళిని పాటిస్తూ హౌస్ ఎన్నికలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఎన్నికల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలుగుతుందన్నారు. పాఠశాలలోని తేజస్, సరస్, ధ్రువ, లక్ష్య విభాగాల బాలబాలికలకు వేర్వేరుగా సాధారణ ఎన్నికల మాదిరిగా పోలింగ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# ఇళ్లు నిర్మించండి..సాయం పొందండి

### రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించు కోవాలని.. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం పొందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గంభీరావుపేట మండలం గోరంటాల, ఎల్లారెడ్డిపేట మండలం గుండారం, వీర్నపల్లి మండలాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిర్ణీత స్థలంలో ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. విడతల వారిగా మొత్తం రూ.ఐదులక్షలఆర్థికసహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు అధికారులు సహకరించాలని సూచించారు. గోరంటాలలో ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో జాప్యం అవుతుండడంపై అసహనం వ్యక్తం చేశారు. వీర్నపల్లి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు పరిశీలించి, అధికారులను అభినందించారు.



### చెక్ డ్యాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

గంభీరావుపేట మండలం గోరంటాలలో లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి సర్వే చేయాలని, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డీఆర్డీఓ శేషాద్రి, ఎంపీడీవోలు తాసిల్దార్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మార్క్ పాలన ఇదేనా!

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎద్దేవా



ప్రజాపక్షం/దుబ్బాక:రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ పాలనలో మాటలు ఎక్కువ చేతలు తక్కువ ఉన్నాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరి గోడ నిర్మాణం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటరీ ల్యాబ్, పీఎసీఎస్ భవనం, యాదవ సంఘం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పాలనలో వైద్య ఆరోగ్య, వ్యవసాయ శాఖలు భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్కార్ దవాఖనలో గోలీల కొరత, వైద్యులకొరత తీవ్రంగా ఉందన్నారు. ఉచిత బస్సులు అంటూ ఊకదంపుడు ప్రచారం చేస్తున్న ప్రభుత్వం ప్రయాణీకులకు సరిపడా బస్సులను ఏర్పాటు చేయడంలో విఫలమైనారని విమర్శించారు. దుబ్బాక డిపోలో కేవలం 33 బస్సులు మాత్రమే ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతుల గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ కైలాస్, తదితరులు ఉన్నారు.

## నాణ్యత పాటించని హోటళ్లపై చర్యలు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి పట్టణంలో, పట్టణ శివారులోని హోటల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేనియెడ ల కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో రాగినెడు, రాఘవపూర్ పిహెచ్‌సి డాక్టర్ల సహకారంతో పెద్దపల్లి పట్టణ హోటల్,బార్‌రెస్టారెంట్లు,కూరగాయల మార్కెట్,చికెన్, మటన్ వ్యాపారస్తులతో సీజనల్ వ్యాధుల పట్ల వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ఇటీవల కాలంలో నాణ్యమైన భోజనం అందించడం లేదని పలు హోటల్లపై అనేక ఫిర్యాదులు రావడం జరిగిందని అలాంటి హోటలను తనిఖీ చేసి జరిమానాలు విధించడం జరిగిందన్నారు. ప్రతి దుకాణ యజమాని ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని పాత లైసెన్స్ కలిగి ఉన్నవారు రెన్యువల్ చేసుకోవాలని అన్నారు మున్సిపల్ మేనేజర్ మనోహర్,డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఒ డా. శ్రీరాములు,రాగినెడు మెడికల్ ఆఫీసర్ డా,, శ్రావణ్,డా,,స్వాతి అర్బన్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్, ఎఎన్ఎంలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోశయ్య, కొమరయ్య సేవలు చిరస్మరణీయం

### సిద్దిపేట కలెక్టర్ హైమావతి



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన కోణిజేటి రోశయ్య జయంతిని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాజీ సిఎం రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసి ప్రజల మన్ననలు పొందినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజయ్య, డిడబ్లుఒ లక్ష్మి కాంత్‌రెడ్డి, ఎఓ అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 78 వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టర్ హైమావతి చిత్ర పటానికి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర మరువలేనిదన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళపేరిట ఇసుక మళ్ళింపు ఏమిటీ?

### అధికారులతో ట్రాక్టర్ల యజమానులు వాగ్వాదం



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : మండలంలో వెంకటాపూర్ ఇసుక రీచ్ నుండి ఇందిరమ్మ ఇళ్ళ పేరిట అనుమతి తీసుకుని ఇసుక పక్కదారి పట్టిస్తున్న ఇసుక ట్రాక్టర్లను ఎల్లారెడ్డిపేట ఆర్ఐ శ్రవణ్‌గౌడ్ చాకచక్యంగా పట్టుకున్నారు.పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం జరుగుతుండగా ఈ క్రమంలో మానేరువాగు నుండి ఉదయం పది గంటల నుండే మధ్యాహ్నం మూడు గంటల వరకు ఇసుక తీసుకెళ్ళేందుకు 39 ట్రాక్టర్లకు అనుమతి ఉందని తహసీల్దార్ అనుమతి ఇచ్చారు.కాగ అనుమతులలో ఉన్న సమయానికి ముందే సిరిసిల్లా అర్బన్ పరిధిలో సర్దాపూర్‌తో పాటుగా మరో గ్రామానికి ఇసుకను తరలిస్తున్న సమాచారం మేరకు తక్షణమె వెళ్ళి సుమారు 30 కి పైగా టాక్టర్లు పట్టుకున్నారు.పట్టుబడిన 13 ట్రాక్టర్లను తహసీల్దార్ ఆదేశాల మేరకు అధికారి కార్యాలయానికి తరలించారు.ఆర్ఐ పై ట్రాక్టర్ డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తు తిరగబడే ప్రయత్నంలో బ్లూకోర్టు పోలీసులు అక్కడికి చేరుకున్నారు.విషయం తేలిపోయిందని డ్రైవర్లు పరారయ్యారని వారిని కూడ విడిచిపెట్టబోమని ట్రాక్టర్ నంబర్లు మావద్ద ఉన్నాయని వారిపై చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ సుజాత,డిప్యూటి మురళీకృష్ణ పేర్కొన్నారు.

## గనిలో ప్రమాదం..కార్మికునికి గాయాలు



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : శుక్రవారం ఉదయం 9 గంటల షిఫ్ట్ లో విధులకు హాజరై బావిలో దిగిన జి శ్రీకాంత్ అను బదిలీ వర్కర్ కు రూఫ్ ఫాల్ అయి మెడపై గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే హుటాహుటిన ఏరియా హాస్పిటల్‌కి తరలించి చికిత్స ప్రారంభించారు. గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్‌కార్యదర్శి ఆరెళ్ళి పోశం, వైస్ ప్రెసిడెంట్ మాదన మహేష్, ఫిట్ కార్యదర్శి శంకర్, సాయన్న, సంతోష్ హాస్పిటల్‌కి చేరుకొని గాయపడ్డ శ్రీకాంత్‌కు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు.

## స్కూల్ బస్సు, ఆటో ఢీ

### ఇద్దరి పరిస్థితి విషమం.. 9 మందికి గాయాలు



ప్రజాపక్షం/ముత్తారం : ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు, ఆటో ఢీకొన్న సంఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఓడేడు నుండి గోదావరిఖని కి వెళ్లే ప్రధానరహదారి అయిన మైదంబండ ప్రధాన రహదారి బస్టాండ్ సమీపంలోశుక్రవారంసాయంత్రం సెంటనరీ కాలనీ నుండి ముత్తారం వైపు ప్రగతి ప్రైవేటు పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు వస్తుండగా మైదంబండ బస్టాండ్ వద్ద బస్సు ముందు ఉన్న పోతారం గ్రామానికి చెందిన గడిచర్ల అశోక్ చెందిన ఆటో ఢీకొన్నట్లు తెలిపారు. ఆటోలో కేషనపల్లి గ్రామానికి మహిళ కూలీలు కూలి పనికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మైదంబండ మీదుగా వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని,డ్రైవర్ వ్యాన్‌తో పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు అలాగే ఆటోడ్రైవర్‌తో 9మంది మహిళ కూలీలను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిసింది. ఈ సంఘటనపై ముత్తారం ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

### జగిత్యాల కలెక్టర్ బి.సత్య ప్రసాద్



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఏక్ పెడ్ మా కే నామ్ ( మన తల్లి పేరిట ఒక మొక్క నాటుదాం) కార్యక్రమాన్ని జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలోని అన్ని సహకార సంఘాల పరిధిలో శుక్రవారం నాడు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జగిత్యాల పాక్స్ లో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు. సహకార శాఖ భాగస్వామ్యం కావడం ప్రశంసనీయం అని కలెక్టర్ అన్నారు. జగిత్యాల జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఒకే రోజు 2500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా వ్యవసాయఅధికారి వి.భాస్కర్, అర్బన్ తహశీల్దార్ రామ్ మోహన్, పిఏసిఎస్ జగిత్యాల అధ్యక్షుడు పత్తి మహిపాల్ రెడ్డి, కల్లెద పాక్స్ చైర్మన్ సందీప్‌రావు, సహకార శాఖ అధికారులు సాయి కుమార్, సుజాత, జగిత్యాల పీఏసీఎస్ కార్యదర్శి వేణు, జగిత్యాల అర్బన్ మండల వ్యవసాయ అధికారి వినీల ఉన్నారు.

## మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య వర్ధంతి, కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. దొడ్డి కొమరయ్య, కొణిజెటి రోశయ్య చిత్ర పటాలకు కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16సార్లు బడ్జె ట్ ప్రవేశ పెట్టారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మర్రి చెన్నారెడ్డి,కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, వైయస్సార్ హయాంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారని అన్నారు. బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ రమేష్‌కు సన్మానం



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తిప్పరాజు రమేష్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోట శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆరో వార్డు సమస్యలపై కమిషనర్ కు తెలియజేయగా, పరిష్కారానికి కృషి చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు.

## నష్టపరిహారం రాలేదని రైతన్న గగ్గోలు



ప్రజాపక్షం/శంకరపట్నంఃజాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయి పరిహారం రాలేదని శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన సిద్దురు రాజేశ్వరరావు అనే రైతు శుక్రవారం రోడ్డు పనులను అడ్డుకున్నారు. కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతుండగా సిద్దురు రాజేశ్వర్‌రావుకు పరిహారం రాలేదని, ఇన్నాళ్లు అక్కడ పనులు జరగలేదు. సదరు రైతు పొలంలో మట్టిపోస్తుండగా అడ్డుకున్నారు. తహసీల్దార్ సురేఖ, ఎస్సై శేఖర్‌రెడ్డి తదితరులు రైతుతో మాట్లాడారు. తన పక్క వ్యక్తికి ఎక్కువ స్థాయిలో పరిహారం ఇచ్చి తనకు తక్కువ ఇచ్చారని రాజేశ్వర్‌రావుఆరోపించారు. రాజేశ్వర్‌రావును పోలీసులు సైదాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/వీర్నపల్లి: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వీర్నపల్లి మండల ఎస్ఐ లక్ష్మ ణ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆదర్శపాఠశాలలో విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ఎవరైన గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని నేరుగా గాని వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఇవ్వకూడదని, సైబర్ నేరగాళ్లు పంపించే గుర్తుతెలియని వెబ్‌సైట్ లింకులు ఓపెన్ చేయవద్దని, అలాగే ఓటీపీలు ఎవరికీ షేర్ చేయకూడదని తెలిపారు. ఒక వేళా ఎవరైన సైబర్ నేరానికి గురైతే 1930కి కాల్ చేసి వెంటనే సమాచారాన్ని అందించాలని కోరారు. అలాగే ఫోక్సో చట్టం గురించి వివరిస్తూ బాలికల పట్ల మహిళ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, వేధింపులకు గురిచేసిన 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులను జైలుకు పంపిస్తామని, 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలన్నారు.మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె అశోక్, ఉపాధ్యాయులు చంటి బాబు, ప్రతాప్ కుమార్, సతీష్, లక్ష్మ ణ్, బాలాజీ, రాంచంద్రం, పావని, అలేఖ్య, పోలీసు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణవేణిలో బోనాల సంబరం



ప్రజాపక్షం/చొప్పదండిః చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి పాఠశాలలో బోనాల పండుగను నిర్వహించారు. పాఠశాల ఆవరణను రంగవల్లులు, పూలతో అందంగా అలంకరించారు. విద్యార్థులు బోనం కుండలను ఇంటి వద్దనే అందంగా అలంకరించుకుని పాఠశాలకు తెచ్చారు. పాఠశాల కరెస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ప్రిన్సిపాల్ సాంబరాజు, ఇంచార్జి మేడి శాంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఐవివై'లో విద్యార్థుల ప్రమాణ స్వీకార వేడుక



ప్రజాపక్షం/కరీంనగర్ః కరీంనగర్‌లోని సీతారాంపూర్‌లోగల ఐవివై సిబిఎస్ఈ పాఠశాలలో విద్యార్థుల ప్రమాణ స్వీకర వేడుకను వ్యవస్థాపకుడు పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయశ్రీ, కో చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కోల మాలతిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, కో చైర్మన్ మాట్లాడుతూ స్టూడెంట్ కౌన్సిల్ గౌరవప్రదమైనదని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను బాధ్యతలను ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సహాయపడే ఒక ముఖ్యమైన కార్యక్రమని తెలిపారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు ఉండడం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని, తద్వారా సమాజంలో ఉత్తమ పౌరులుగా గుర్తింపు పొందుతారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ఎంపికైన పాఠశల ప్రెసిడెంట్ సర్దార్ జస్ రాజ్ సింగ్ గ్రేడ్9, వైస్ ప్రెసిడెంట్ కె.భవ్యశ్రీ గ్రేడ్8, స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు తన్విత, చేతన, ఆద్య వరేణ్య, దీక్షిత్ మహదేవన్, టీం కెప్టెన్స్ ప్రజ్వేష్‌రెడ్డి, సహర్ష్ రెడ్డి, హర్షిత్‌రావ్, హాసి, వైస్ కెప్టెన్స్ సాద్వి చంద్రిక, హర్జిత్, శ్రీయాన్స్, వేదితలను పాఠశాల యాజమాన్యం సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపల్ కోల మాలతి విద్యార్థులచే నిజాయితీగా తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తామని ప్రమాణ స్వీకారం చేయించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

## అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి

### అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః రాష్ట్ర రాజధాని హైదరబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సమ్మేళన కార్యక్రమానికి సీనియర్ నాయకుడు అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు ఘనస్వాగతం పలికేందుకు బయలుదేరడం జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు స్థానిక పద్మనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్బంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తుండడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యంగా రైతులకు బాసటగా నిలవడమే కాకుండా వారికి ఆర్థికంగా చేయూతనందించడం రైతాంగానికి గొప్ప వరమని చెప్పారు. అదే విధంగా భారతదేశంలోని రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలోదేశవ్యాప్తంగాఘనంగా నిర్వహించిన జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి కృషి చేసిన ప్రతినిధులందరినీ సన్మానించడం హర్షనీయమన్నారు. కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## కలెక్టరేట్‌లో దొడ్డి కొమరయ్య వర్ధంతి



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రేనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖాధికారిని స్రవంతి, కలెక్టరేట్ ఎఓ ప్రశాంత్, ఇతర అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, బీసీ కుల సంఘాల నాయకులు వర్ధంతి వేడుకలో పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సమరభేరికి తరలిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/బాన్సువాడ : బాన్సువాడ నియోజకవర్గం నుంచి పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవిందర్‌రెడ్డి వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైదరాబాదులో నిర్వహించే సామాజిక న్యాయ సమరభేరి బహిరంగ సభకు నాయకులు తరలివెళ్ళారు. డిసిసిబి డైరెక్టర్ కమలాకర్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, మంత్రి గణేష్, వెంకటరెడ్డి, సత్యనారాయణ, భానుగౌడ్, సాయిలు యాదవ్, దేవేందర్ రెడ్డి, బాబురావు,ఈరాబోయి, నాయకులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలి



ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి: జిల్లాలోని మారుమూల అటవీ,గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా,మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ కమిటి(డి.ఎల్.సి)సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అటవీ,రెవెన్యూ,ఆర్అండ్‌బి,పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.మొత్తం 16 రహదారి ప్రాజెక్టులపై ఈఅ సమావేశంలో చర్చించగా,అందులో 9 ప్రాజెక్టులకు అటవీ అనుమతులు మంజూరయ్యాయి.మిగిలిన 7 ప్రాజెక్టుల విషయంపై డాక్యుమెంటేషన్,నివేదికలు పూర్తి చేయాల్సిన కారణంగా పరిశీలనను వాయిదా వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,అటవీ చట్టాలను పాటిస్తూ గ్రామాల మధ్య రహదారి కనెక్టివిటీ,విద్యుత్,ఆరోగ్య సేవలు వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ప్రాజెక్టులు చేపట్టే ముందు పరివేశ్ పోర్టల్ ద్వారా అటవీ అనుమతులకు సంబంధిత శాఖలు దరఖాస్తు చేయాలని,అవసరమైన మ్యాపులు,డీపీఆర్‌లు సమగ్రంగా సమర్పించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,అటవీ అధికారులు నాగిని భాను,రేవంత్ చంద్ర,ఆర్డీవో రత్నకల్యాణి,ఆర్ అండ్‌బీ ఈఈ నర్సయ్య,విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియ నాయక్,గిరిజన సంక్షేమ అధికారి అంబాజి,ఏడీ ఎస్ఎల్ఆర్ సుదర్శన్,తహసీల్దార్లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 21 రోజుల్లో 76 ఫోన్లు స్వాధీనం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్మల్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా కేవలం 21 రోజుల్లోనే పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన 76 మొబైల్ ఫోన్‌లను రికవరీ చేసి వాటి యజమానులకు శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో అప్పగించారు.నిర్మల్ పోలీస్..మీ పోలీస్ అనే నినాదంతో సాగిన ఈ డ్రైవ్,సిఇటిఆర్ పోర్టల్ సమర్థవంతమైన వినియోగంతో విజయవంతమైందని జిల్లా ఎస్పీ ప్రకటించారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధితులకు ఫోన్‌లను అందజేసిన ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల మాట్లాడుతూ,సెల్‌ఫోన్ పోయినా లేదా చోరీకి గురైనా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,సిఇటిఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని స్పష్టం చేశారు.రికవరీ చేసిన 76 మొబైల్ ఫోన్ల విలువ సుమారు తొమ్మిది లక్షల పన్నెండు వేల రూపాయలని ఆమె తెలిపారు.పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ల రికవరీ కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1496 ఫోన్‌లను (సూమారు కోటి డెబ్బై తొమ్మిది లక్షల యాభైరెండు వేల రూపాయల విలువ గల ఫోన్‌లు)రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్‌లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటీ కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో నెలరోజులుగా అందుబాటులో లేని కార్డియాలజిస్ట్




ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుంటే జిల్లా ఆస్పత్రిలో మాత్రం అధికారుల అలసత్వంతో ముఖ్యమైన విభాగం గుండె డాక్టర్ (కార్డియాలజీ) లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గుండె సంబంధిత వైద్యులు లేకపోవటంతో రోగులను ఇబ్బందులకు గురి చేస్తుంది. గతనెల రోజులుగా గుండెకు సబంధిత వైద్యులు లేకపోయినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచింది. జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుండి భారీగా ప్రతిరోజు వేలాది మంది జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వైద్యం కోసం వస్తుంటారు. ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా అనేక మందికి గుండె వ్యాధి సమస్య వేధిస్తున్న విషయం తెలిసిందే. ధనికులు ప్రైవేట్ ఆస్పత్రికి వెళుతుంటే, నిరుపేదలు మాత్రం ప్రభుత్వ ఆస్పత్రిని నమ్ముకుని ఇక్కడికి వస్తుంటారు. తీరా ఇక్కడికి వచ్చాక గుండెకు సంబంధించిన వైద్యులు లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తప్పనిసరి పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్లాల్సి వస్తుందని బాధితులు చెబుతున్నారు. ఇదే అదునుగా తీసుకుని ప్రైవేట్ ఆస్పత్రులలో దోచిన కాడికి దోచుకుంటున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన కార్డియాలజిస్ట్ రవికుమార్‌ను విధుల నుంచి తొలగించారు. రవికుమార్ బాధ్యతలు స్వీకరించక ముందు నెలల తరబడి కార్డియాలజిస్ట్ పోస్ట్ ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. పేదలకు మాత్రం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గుండె సంబంధిత వైద్యమందని ద్రాక్షగా తయారైందని జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్‌కృష్ణారెడ్డి ఇకనైనా జిల్లా ఆస్పత్రిపై దృష్టి సారించి కార్డియాలజిస్ట్ వైద్యుని నియామకానికి చొరవ తీసుకోవాలని సూపరింటెండెంట్ ఇందుకు చొరవ చూపాలని రోగులు కోరుతున్నారు.

## ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు

ప్రజాపక్షం / బాన్సువాడ : వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తమవంతు సామాజిక బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మునిసిపల్ కమిషనర్ శ్రీహరి రాజు అన్నారు. శుక్రవారం బాన్సువాడ మునిసిపల్ పరిధిలోని మూడో వార్డులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పారిశుద్యం పనులను పరిశీలించి యాంటీ లార్వా స్ప్రేయింగ్ చేస్తు నీరు నిలువ ఉన్నచోట్ల ఆయిల్ బాల్ వేశారు. కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు

ఎరువుల గిడ్డంగి ఆకస్మిక తనిఖీ

మొక్కల నిర్వహణలో నిర్లక్ష్యం వీడాలని అధికారులకు మందలింపు

కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి





ప్రజాపక్షం/నిజామాబాద్/మాక్లూర్: జిల్లాలో ప్రస్తుత వానకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావల్సిన అవసరం లేదని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని అమ్రాద్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్‌ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్నలా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన మదన్‌పల్లి గ్రామ రైతు పి.ప్రభాకర్‌ను కలెక్టర్ పలుకరించి సరిపడా ఎరువుల అందుతున్నాయా అని ప్రశ్నించారు. తనకు 12 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ప్రస్తుత ఖరీఫ్‌లో సన్నరకం వరి ధాన్యం సాగు చేస్తున్నానని రైతు తెలిపారు. అవసరానికి సరిపడా పూర్తిస్థాయిలో ఎరువులు లభిస్తున్నాయని ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు ఎవరు కూడా యూరియా సహా ఇతర ఎరువల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పూర్తిస్థాయిలో స్టాక్ అందుబాటులో ఉందని జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువలు కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు. అంతకుముందు కలెక్టర్ మాక్లూర్ తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆయా కేటగిరిల వారిగా విభజిస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించి తహసీల్దార్ శేఖర్‌కు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, ఆమోదం తదితర అంశాలపై వాకబు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ జరిపించాలని, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ నర్సింహారెడ్డిని ఆదేశించారు. చిన్నాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 35 ఇళ్లను మంజూరు చేయగా 16 మార్కింగ్ చేశామని వాటిలో 4 బేస్మెంట్ లెవల్ వరకు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మంజూరి పొందిన లబ్ధిదారులందరూ ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటునందించాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో నిర్వహణను సరిగా పట్టించుకోకపోతే ఎలా అని సంబంధిత అధికారులను మందలించారు. కలెక్టర్ వెంట మాక్లూర్ మండల సంబంధిత అధికారులు ఉన్నారు.

## ప్రాజెక్టుల భూ నిర్వాసితుల సమస్యలపై సమీక్ష సమావేశం



ప్రజాపక్షం/నేరడిగొండ: బోథ్ నియోజకవర్గం పరిధిలోని నీటిపారుదల శాఖకు సంబంధించిన పనులపై పెన్‌గంగా భవన్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.నియోజకవర్గంలోని దేగామా, పిప్పల్‌కోటి, చరక కొరాట, ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలపై 11 నూతన చెక్ డ్యామ్‌ల నిర్మాణం పనుల వేగవంతం 19 కొత్త చెరువుల ప్రాతిపాదనలకు సంబంధించి తేజాపూర్, బుగ్గారం, పిప్రి, లిఫ్ట్ ఇరిగేషన్‌లపై అదేవిధంగా అడిగామా, కజ్జర్ల, మత్తడివాగు, చింతల్బోరి, పురుషోత్తంపూర్, సీతగొంది, కెనాళ్ల మరమ్మత్తులకై సిరిసిల్లమా దేవాలయం వద్ద ముత్తడి వాగు బిరుదుల నిర్మాణంల గురించిసంబంధిత శాఖ అధికారులతో పురోభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న పనులను వీలైనంత త్వరగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాతిపాదనలు పంపి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జిగా భీమ్‌గల్ వాసి

ప్రజాపక్షం/భీమ్‌గల్: పట్టణానికి చెందిన గాడి ప్రవీణ్‌కుమార్‌ను హైకోర్టు జడ్జిగా నియమిస్తు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గాడి ప్రవీణ్ కుమార్ భీమ్‌గల్‌లో 1971 ఆగస్టు 28న జన్మించారు. తన స్కూల్ విద్యాభ్యాసాన్ని భీమ్‌గల్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్ ను మెదక్ జూనియర్ కాలేజిలో చదివారు, డిగ్రీ, పిజీలను ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కాలేజి నుండి, కాకతీయ విశ్వ విద్యాలయంలోలా కోర్సును పూర్తీ చేశారు. ఉస్మానియా నుండి లా లో మాస్టర్స్ పూర్తీ చేశారు. 1999లో బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం పొందారు. హైకోర్టు న్యాయవాది జయప్రకాష్ వద్ద జూనియర్‌గా తన ప్రస్తానాన్ని మొదలు పెట్టారు. ఆయన హైకోర్టు, అడ్మినిస్ట్రేటివ్‌ట్రిబ్యునల్, లేబర్‌కోర్టులో ప్రాక్టీస్ చేశారు. రాజ్యంగం, సర్వీస్, కాంట్రాక్ట్, లేబర్, సివిల్, క్రిమినల్‌లా కేసులను వాదించిన అనుభవం ఉన్నది, ప్రస్తుతం ఆయన డిప్యూటి సోలిసిటర్ జనరల్‌గా హైకోర్టు విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ప్రభుత్వరంగ సంస్థల స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా పని చేశారు. భీమ్‌గల్‌కు చెందిన వ్యక్తి హైకోర్టు న్యాయమూర్తిగా నియమించడం పట్ల పట్టణ, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: శుక్రవారం నాడు సిగాచి పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సిగాచి పరిశ్రమలో జరిగిన మృతి చెందిన గాయపడిన కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాదితులకు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. శుక్రవారం ఆయన పటాన్చెరు మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను సందర్శించారు. స్పెషల్ సెక్రటరీ రెవెన్యూ అండ్ డిజాస్టర్ మెనేజ్మేంట్ శాఖ అరవింద్ కుమార్ పరిశ్రమలు కార్మిక శాఖ స్పెషల్ సెక్రటరీ దానకిషోర్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ అగ్నిమాపక శాఖ అధికారులతో పరిశ్రమలో అగ్ని మాపక శాఖ పోల్యూషన్ డీజీస్టర్ మేనేజ్మేంట్ సిబ్బంది పరిశ్రమల శాఖ సిబ్బంది కంపెనీ ప్రతినిధులు పోలీసులు రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి సమీక్ష జరిపారు. ప్రమాదానికి దారి తీసిన కారణాలు పరిశ్రమల భద్రతా ప్రమాణాలు సేఫ్టి మెకానిజం నిర్వహణపై సంబందిత శాఖలతో ఆయన సమీక్షించారు. పరిశ్రమలో రియాక్టర్లు డైయర్లు ఫైర్ వైట్ సిస్టం ఉద్యోగుల రక్షణ మార్గాలు ఇతర భద్రతా అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వివరాలు మృతుల వివరాలు మృతుల ఐడెంటేపికేషన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భాదిత కుటుంబ సభ్యుల కోసం ఐలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాన్ని ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి సందర్శించారు. బాదిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా త్వరలో మృతుల కుటుంబాలకు క్షత గాత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. భాదిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్రం




ప్రజాపక్షం/ఆదిలాబాద్,నిర్మల్: కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ, వారికి పెనుభారంగా మారిన విధానాలను అవలంబిస్తొందని సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం రోజు అదిలాబాద్‌లోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రం నాలుగు కార్మిక కోడ్‌లను విభజించి, చట్టాలను సవరించి కార్మికుల హక్కులను లేకుండా చేస్తోందని దుయ్యబట్టారు. విజెపి కేంద్రంలోకి వచ్చినప్పటి నుండి రోజురోజుకు కార్మికుల హక్కులను కాలరాస్తోందని, సుప్రీంకోర్టు తీర్పులను కాలరాస్తోందని, సుప్రీంకోర్టు తీర్పులను సైతం లెక్కచేయకుండా రాజ్యాంగానికి విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు.గతంలో సుప్రీంకోర్టు కనీస పనికి కనీస వేతనంగా నెలకు రూ.26,000 ఇవ్వాలని తీర్పు చెప్పిందని గుర్తుచేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ వర్కర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు, ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న వర్కర్లు, మిడ్‌డే మీల్ పథకంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులందరికీ నెలకు రూ. 26,000 గౌరవ వేతనం ఇచ్చి,రిటైర్‌మెంట్ పెన్షన్‌గా నెలకు రూ. 9000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.పరిశ్రమలు తెరిపించాలని, నిరుద్యోగ భృతి కల్పించాలని, ప్రైవేటీకరణను ఆపాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా టెలికం, రైల్వే, ఎల్ఐసీ సంస్థలు, పోస్టల డిపార్ట్‌మెంట్‌లను ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వపరం ఉంచాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, భరతల గోవర్ధన్, ఎఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటాల రాములు, సిపిఐ సీనియర్ నాయకులు బుర్రి నట్టువాజి, బేజ్జంకి నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## యువతకు మార్గదర్శకం రోశయ్య రాజకీయ జీవితం

డిసిసి అధ్యక్షుడు, తూంకుంట నర్సారెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు ఆర్థిక మంత్రిగా, ఉమ్మడి రాష్ట్ర సిఎంగా పనిచేసిన దివంగత కొణిజేటి రోశయ్య జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ లో దివంగత రోశయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. పదవులకే వన్నెతెచ్చిన ఉన్నత వ్యక్తిత్వం, క్రమశిక్షణ, నిబద్ధత ఆయన సొంతం కాగా, మాటల తూటాలతో ప్రత్యర్థులను ఇరుకున పెట్టిన రోశయ్య ఎప్పుడు గుర్తుండి పోతారని స్పష్టం చేశారు. రాజకీయ వారసత్వాన్ని ప్రోత్సహించకుండా సాధారణ జీవితం గడిపిన ఆయన దివంగత ముఖ్యమంత్రులు అంజయ్య, చెన్నారెడ్డి, జనార్దన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరుల మంత్రివర్గాల్లో పనిచేసినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ నడిబొడ్డున కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ప్రతిష్టించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుండగా, ఇది మన అందరికీ గర్వకారణమని అన్నారు. తెలుగు జాతిఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఆయన గవర్నర్ గా కూడా చక్కటి విధులు నిర్వహించి అప్పగించిన ప్రతి పనిని చాణక్య నీతితో విజయవంతంగా పూర్తి చేసిన ఘనత ఆయనకు దక్కుతుందని తెలిపారు. తెలుగు రాజకీయాలలో ఆయనను మించిన రాజకీయ చతురత కలిగిన వారు ఎవరు లేకపోగా, ఆయనతో ఉన్న అనుబంధం, వర్గల్ శ్రీ విద్యాదరి క్షేత్ర సందర్శన తదితర అంశాలను నర్సారెడ్డి గుర్తు చేశారు. సందర్భోచిత వ్యాఖ్యలతో ప్రత్యర్థులను ముప్పు తిప్పలు పెడుతూ 16 సార్లు ఆర్థిక పద్దులు ప్రవేశపెట్టిన ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తానని చెప్పారు. ఏ ముఖ్యమంత్రికి దక్కని అరుదైన గౌరవం దక్కించుకున్నట్లు వివరించారు.

## మహనీయుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



ప్రజాపక్షం/ఆసిఫాబాద్:మహనీయుల త్యాగాల స్ఫూర్తితో సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం దొడ్డి కొమరయ్య వర్ధంతి, కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమం నిర్వహించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, శాసనసభ్యులు కోవ లక్ష్మి, వివిధ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య బహుజనుల అభివృద్ధికి పాటుపడారు. నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. అలాంటి త్యాగధనులను మనం స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, రమాదేవి, భాస్కర్, కిరణ్ కుమార్, మల్లికార్జున్, వెంకన్న, యాదవ, వైశ్య సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తాం**

సమాజంలోని అన్ని వర్గాలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్‌పిఎం క్లబ్‌లో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, యూనిట్ హెడ్ ఎకె. మిశ్రాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగుల అవసరాలను తీర్చడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఉండాలని తెలిపారు. సామాజిక సంక్షేమం పట్ల సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం నిబద్ధత చూపిందని అభినందించారు. అనంతరం 20 మంది దివ్యాంగులకు మోటార్ ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎం జనరల్ మేనేజర్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు మాత్రమే సదరం సర్టిఫికెట్లు



ప్రజాపక్షం/ఆసిఫాబాద్: అర్హులైన దివ్యాంగులకు మాత్రమే సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన సదరం శిబిరాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి, క్యాంపు నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సదరం శిబిరం ద్వారా అర్హులైన దివ్యాంగులకు ధ్రువపత్రాలు మంజూరు చేయాలని, పారదర్శకంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, వైద్యాధికారులు, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

## అధ్యక్ష సమ్మేళనానికి తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/పాపన్నపేట: జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో టీపీసీసీ ఆధ్వర్యంలో, ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో నిర్వహించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి పాపన్నపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ, పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు కోరే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, సన్నధాన్యానికి బోనస్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోవిందు నాయక్, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్ అప్ప, ఆకుల శ్రీనివాస్, నీటలాక్షప్ప, శ్రీకాంత్ రెడ్డి, పంతులు భూమయ్య, సతీష్, శ్రీధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ



## దేశం కోసమే 'నీరజ్ క్లాసిక్'

జావెలిన్ త్రోతో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన నీరజ్ చోప్రా తన కలను నిజం చేసుకున్నాడు. ఒలింపిక్స్‌లో రెండు పతకాలతో భారత దేశ కీర్తి, ప్రతిష్ఠలను ఇనుమడింపజేసిన బడిసె వీరుడు.. అథ్లెటిక్స్‌లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నాడు. మరికొంతమంది జావెలిన్ యోధులను తయారుచేసేందుకు సన్నద్ధమవుతున్నాడు. జూలై 5న బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో నీరజ్ చోప్రా క్లాసిక్ తొలి ఎడిషన్ ప్రారంభం కానున్న నేపథ్యలో అతడు మీడియాతో మట్లాడుతూ.. అథ్లెటిక్స్‌లో భారత్ గొప్పగా రాణించాలని ఆకాంక్షించాడు. 'ఇదంతా కలలా అనిపిస్తోంది. విశ్వవేదికలపై పతకాలు సాధించడంతోనే సంతృప్తి చెందే రకం కాదు నేను. దేశం కోసం ఏదైనా చేయాలనే తపన కలిగిన మనిషిని. అందుకే భారత అథ్లెట్లకు నా వంతుగా సాయం చేయాలనుకున్నా. మనదేశ అథ్లెటిక్స్‌లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ నా పేరుతో నీరజ్ చోప్రా క్లాసిక్ టోర్నీ ఆరంభిస్తున్నాను. ఈ ఈవెంట్ నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ మహా క్రతువులో నాకు ప్రజలు, ప్రభుత్వం మద్దతుగా నిలుస్తున్నారు.కర్నాటక ఒలింపిక్ సంఘం, ప్రపంచంలోని పలువురు అథ్లెట్లు, స్పాన్సర్లు ఈ టోర్నీని విజయవంతం చేసేందుకు అన్ని విధాలా సహకరిస్తున్నారు. మీ అందరి తోడ్పాటుతో తొలి ఎడిషన్‌ను కన్నులపండువగా జరపాలని భావిస్తున్నాం' అని నీరజ్ వెల్లడించాడు. ఈమధ్యే పారిస్ డైమండ్ లీగ్ టైటిల్, గోల్డెన్ స్పైక్స్ అథ్లెటిక్స్‌లో విజేతగా నిలిచిన నీరజ్ మళ్లీ అగ్రస్థానానికి దూసుకెళ్లిన విషయం తెలిసిందే.


**పోటీపడుతున్నది వీళ్లే..**

షెడ్యూల్ ప్రకారం మే నెలలోనే నీరజ్ చోప్రా క్లాసిక్ తొలి ఎడిషన్ జరగాల్సింది. కానీ, పహల్గాంలో ఉగ్రదాడి.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాల కారణంగా లీగ్‌ను వాయిదా వేశారు. భారత్, పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించిన తర్వాత కొత్త షెడ్యూల్ విడుదల చేసిన నిర్వాహకులు.. జూలై 5న టోర్నీ జరపాలని నిర్ణయించారు. ఈ మెగా అథ్లెటిక్స్ ఈవెంట్‌లో చోప్రాతో పాటు కర్టిస్ థాంప్సన్(అమెరికా), మార్టిన్ కొనెస్నీ(చెచియా), జులియస్ యెగో(కెన్యా), సిప్రియన్ రిజ్‌గోల్డ్ పోలాండ్, లూయిజ్ మౌరిసియో డ సిల్వా(బ్రెజిల్), రుమేశ్ పథిరగె(శ్రీలంక), థామస్ రొహెల్లర్(జర్మనీ)లు పాల్గొంటున్నారు.



## జేమీ స్మిత్ సెంచరీ..

### మూడో రోజు లంచ్ సమయానికి ఇంగ్లాండ్ 249/5



ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో సగం వికెట్లు కోల్పోయిన ఇంగ్లాండ్ కోలుకుంది. భారత పేసర్లను ఎదుర్కోలేక స్టార్ ఆటగాళ్లు పెవిలియన్ చేరినా కుర్రాళ్లు మాత్రం మొక్కవోని పట్టుదలతో క్రీజులో నిలిచారు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించడంతో హ్యారీ బ్రూక్(91 నాటౌట్), వికెట్ కీపర్ జేమీ స్మిత్(102 నాటౌట్) బజ్ బాల్ ఆటతో చెలరేగిపోయారు. లీడ్స్‌లో ధనాధన్ ఆడిన ఈ ఇద్దరూ మరోసారి ఆతిథ్య జట్టుకు ఆపద్బాంధవులయ్యారు. సిరాజ్ హ్యాట్రిక్‌ను అడ్డుకున్న స్మిత్ విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించాడు.

80 బంతుల్లోనే సెంచరీకి చేరువైన అతడు తాను ఫ్యూచర్ స్టార్ అని మరోసారి నిరూపించుకున్నాడు. బ్రూక్, స్మిత్‌లు ఆరో వికెట్‌కు కేవలం 154 బంతుల్లోనే అబేధ్యమైన 165 పరుగులతో జట్టును ఒడ్డున పడేశారు. వీరిద్దరి మెరుపులతో వికెట్ల పతనానికి బ్రేక్ పడగా.. లంచ్ సమయానికి ఇంగ్లాండ్ ఐదు వికెట్ల నష్టానికి 249 రన్స్ చేసింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో స్టోక్స్ సేన 338 పరుగులు వెనకబడి ఉంది.

తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ కొట్టిన భారత జట్టు మ్యాచ్‌పై పట్టుబిగించే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. మూడోరోజు తొలి సెషన్‌లో సిరాజ్ ఒకే ఓవర్లో డేంజరస్ జో రూట్(22), బెన్ స్టోక్స్(0)లను ఔట్ చేసి ఆతిథ్య జట్టును గట్టి దెబ్బ కొట్టగా.. 84 కే ఐదు వికెట్లు పడ్డాయి. కానీ, ఆ తర్వాత భారత బౌలర్లు తేలిపోయారు. హ్యారీ బ్రూక్(91 నాటౌట్)కు తోడైన జేమీ స్మిత్(102 నాటౌట్) బౌండరీలతో హోరెత్తించాడు.
ప్రసిధ్ కృష్ణ ఓవర్లో 23 రన్స్ పిండుకున్న అతడు హాఫ్ సెంచరీ తర్వాత మరింత చెలరేగాడు. మరోవైపు బ్రూక్ కూడా జోరు పెంచడంతో ఇంగ్లాండ్ స్కోర్ బోర్డు రాకెట్‌లా దూసుకెళ్లింది. బజ్ బాల్ గేమ్‌తో ఆతిథ్య జట్టును పటిష్ట స్థితిలో నిలిపిన ఈ జోడీ ఆరో వికెట్‌కు భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. దాంతో, ఇంగ్లాండ్ స్కోర్ 240 దాటింది. భోజన విరామం తర్వాత వీళ్లను అడ్డుకోకుంటే ఇంగ్లాండ్ అవకాశాలు మెరుగుపడడం ఖాయం. సో.. రెండో సెషన్‌లో మ్యాచ్ టీమిండియా వైపు తిరగాలంటే చకచకా వికెట్లు తీయాల్సిందే.

# ఫోకస్ సైన్స్

## అంగారక గ్రహం విశేషాలు..



అంగారకుడు సౌరవ్యవస్థలో నాలుగవ గ్రహం. దీనిని కుజుడు, అరుణ గ్రహం, మార్స్, రెడ్ ప్లానెట్ పేర్లతోనూ పిలుస్తారు. దీని వ్యాసం: సుమారు 6,860 కిలోమీటర్లు. భూమితో పోలిస్తే పరిమాణం 1/9 వంతు మాత్రమే. ఎర్ర రాళ్లతో కూడుకున్నది కావడంతో దీని ఉపరితరం ఎర్రగా ఉంటుంది. ఈ గ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి 687 భూమి రోజులు పడుతుంది. ఈ కాలాన్ని 'మార్స్ ఇయర్' అంటారు. ఇది తన అక్షం చుట్టూ తిరగడానికి సుమారు 24.6 గంటలు పడుతుంది. దీని వాతావరణంలో కార్బన్ డైయాక్సైడ్ 95 శాతం వరకూ ఉంటుంది. ఆక్సిజన్ చాలా తక్కువ. తరచూ ఇసుక తుఫాన్లు వస్తుంటాయి కాబట్టి, ఉపరితలం ఎడారి మాదిరి ఉంటుంది. ఈ గ్రహం ధ్రువ ప్రాంతాల్లో మంచు (ఐస్) ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అంగారక గ్రహంపై నాలుగు రకాల సీజన్లు ఉంటాయి. వాటి నిడివి ఎక్కువ. ఒకప్పుడు ఈ గ్రహంపై పర్వతాలు, లోయలు, అగ్నిపర్వతాలు, సరస్సులు ఉన్నాయనడానికి తగిన ఆనవాళ్లను కనుగొన్నారు. గతంలో పెద్ద సముద్రాలు, నదులు ఉండేవని కూడా ఆధారాలు ఉన్నాయి. ప్రస్తుతం నీరు ఎక్కువగా మంచు రూపంలో లేదా భూమిలో లోతుల్లో ఉంది. బలమైన సౌర గాలులు, తుఫాన్ల వల్ల వాతావరణం మారిపోయింది. నీరు అంతరించిపోయింది. స్పేస్ సూట్ లేకుండా వెళితే, అక్కడి వాతావరణం కారణంగా మనిషి బతకడం అసాధ్యం. అయినప్పటికీ, మార్క్‌పై అనేక అంతరిక్ష మిషన్లు జరుగుతున్నాయి. రోవర్లు పరిశోధనలు చేస్తున్నాయి. వాటి ఫలితాలు ఏం చెప్తాయన్నది ప్రస్తుతానికి పెద్ద సస్పెన్స్.



## అంతులేని అన్వేషణ

సైన్స్‌లో సమాధానం లభించని ఎన్నో ప్రశ్నలకు అంతులేని అన్వేషణ కొనసాగుతునే ఉంది. కొన్ని ప్రశ్నలకు సమాధానం లభిస్తుంటే, మరికొన్ని ప్రశ్నలపై పరిశోధనలు జరుగుతున్నాయి. 'జీవం ఎలా పుట్టింది'? అనేది ఎంతోకాలంగా శాస్త్రవేత్తలను వేధిస్తున్న ప్రశ్న. దీనిపై ఎన్నో సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో ప్రధానమైనది, ఎక్కువ మంది అంగీకరిస్తున్నది 'బిగ్ బ్యాంగ్' సిద్ధాంతం. కాగా, తాజా అధ్యయనాల ఆధారంగా, భూమిపై జీవం ఎలా పుట్టిందనే ప్రశ్నకు అంతరిక్షం నుండి వచ్చిన సేంద్రియ పదార్థాలను శాస్త్రవేత్తలు కీలకంగా భావిస్తున్నారు. జపాన్ తన హయాబుసా–2 మిషన్ ద్వారా సేకరించిన ర్యుగు గ్రహశకల నమూనాల్లో 23 రకాల అమైనో ఆమ్లాలను గుర్తించారు. ఈ కర్బన సమ్మేళనాలు భూమిపై జీవం ఆవిర్భవించడానికి మూలాధారాలు కావచ్చని పరిశోధకులు నమ్ముతున్నారు. ర్యుగు వంటి కార్బన్‌రిచ్ గ్రహశకలాలు భూమిని ఢీకొట్టినప్పుడు, అవి నీరు మరియు అమైనో ఆమ్లాలను తీసుకువచ్చాయని శాస్త్రవేత్తలు వివరించారు. ఈ ప్రక్రియ 420 కోట్ల సంవత్సరాల క్రితం ప్రారంభమై ఉండవచ్చని అంచనా. పాన్‌స్పెర్మియా సిద్ధాంతం ప్రకారం, అంగారక గ్రహం నుండి ఉల్కల ద్వారా సూక్ష్మ జీవులు భూమిపైకి చేరి ఉండవచ్చు. ఈ ప్రక్రియకు 'అంతరిక్ష జీవ ప్రసరణ'లేదా 'ఇంటర్‌ప్లానెటరీ ట్రాన్స్‌ఫర్' అని పేరు. భూమి యొక్క ప్రారంభ పరిస్థితులపై జరిగిన అధ్యయనాలను అనుసరించి, హీలియం3 లీకేజీ, భూ అంతర్భాగంలోని రసాయన ప్రక్రియలు జీవోత్పత్తికి అనుకూల వాతావరణాన్ని సృష్టించి ఉండవచ్చు. మొత్తం మీద ప్రస్తుత అంచనాలను అనుసరించి, సుమారు 4.2 బిలియన్ సంవత్సరాల క్రితం సేంద్రియ పదార్థాలు భూమిపైకి చేరుకున్నాయి. 370 కోట్ల సంవత్సరాల క్రితం (చంద్రయాన్3 ల్యాండింగ్ సైట్ వయస్సు ప్రకారం) సూక్ష్మ జీవులు భూమిపై కనిపించాయి. అయితే, మిగతా సిద్ధాంతాల మాదిరిగానే, దీనిపైన కూడా పరిశోధనలు కొనసాగుతున్నాయి.



## మార్స్‌పైనే ఆశలు!

భూమిపై జీవం ఎలా పుట్టిందనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోవడానికి అంగారక గ్రహంపై జరుగుతున్న పరిశోధనలే సరైన సమాధానం ఇస్తాయని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. ఈ గ్రహంపై జీవనం సాధ్యమా అనే ప్రశ్నపై శాస్త్రవేత్తల పరిశోధనలు ఎంతోకాలంగా జరుగుతున్నాయి. మార్స్ ఉపరితలం కింద 10 నుంచి 20 కిలోమీటర్ల లోతులో ద్రవ రూపంలో నీటి నిల్వలు ఉండొచ్చని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి, ఇది జీవానికి అవసరమైన ప్రాథమిక పరిస్థితుల్లో ఒకటి. కోట్లాది సంవత్సరాల క్రితం అంగారకుడిపై జీవానికి అనుకూలమైన వాతావరణం ఉండి ఉండొచ్చని ఖనిజాల ఆధారంగా భావిస్తున్నారు. కానీ, ప్రస్తుతం అక్కడి ప్రస్తుత వాతావరణం అత్యంత సమస్యాత్మకంగా ఉంది. అతి తక్కువ ఉష్ణోగ్రతలు, అధిక రేడియేషన్, తక్కువ వాయు పీడనం, ఆక్సిజన్ లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. అయితే, భవిష్యత్తులో మార్స్‌పై మానవ నివాసం సాధ్యమవుతుందా? అనే విషయంపై శాస్త్రవేత్తలు ప్రయోగాలు, సిమ్యులేషన్లు చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థిలో అక్కడ జీవితం చాలా కష్టం. శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం, అంగారక గ్రహంపై జీవితం ఉంటే అది భూమిపై కనిపించే జీవరూపాలతో పోలికలు ఉండకపోవచ్చు. ముఖ్యంగా, అక్కడి కఠిన తరమైన వాతావరణం కారణంగా, జీవం భూమిలోని లోతుల్లో ఉండే సూక్ష్మ జీవుల లాంటి రూపంలో ఉండవచ్చనే అభిప్రాయం కొంత మంది శాస్త్రవేత్తల్లో ఉంది. భూమిలోని లోతుల్లో వెలుతురు లేకుండా, రాళ్లు, నీటి రసాయన చర్యల ద్వారా శక్తిని పొందే జీవాల్లా ఉండొచ్చు. రేడియోలిసిస్ అనే ప్రక్రియ ద్వారా రాళ్లలోని రేడియోధార్మిక మూలకాలతో నీరు చర్యకు వచ్చి హైడ్రోజన్, ఆక్సిజన్ లను విడుదల చేస్తుంది. ఈ హైడ్రోజన్‌ను సూక్ష్మ జీవులు ఇంధనంగా ఉపయోగించుకుంటాయి. ఇవి సూర్యకాంతి అవసరం లేకుండా, రసాయన శక్తిని ఆధారంగా జీవించగలవు. కాబట్టి, అంగారక గ్రహంపై జీవితం ఉంటే, అది భూమిలో లోతుల్లో కనిపించే సూక్ష్మ జీవుల్లా, చాలా చిన్నదిగా, రసాయన శక్తిని ఆధారంగా జీవించేలా ఉండే అవకాశం శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేస్తే, భవిష్యత్తులో మార్స్‌పై జీవనం సాధ్యమవుతుందనే ఆశలు ఉన్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

### సిపిఐ శ్రేణులకు చాడ వెంకటరెడ్డి పిలుపు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిని అశోక్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్య ఉండి ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. సిపిఐ నుంచి ప్రజాప్రతినిధులు ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా అందరికీ సంక్షేమ పథకాలు అందాలని, స్థానిక సంస్థలకు విధులు, నిధులు చెందాలంటే క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు ఉంటేనే గ్రామీణ, పట్టణ పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో అభివృద్ధి కుంటుపడిపోయిందని, కేంద్రం నుంచి నిధులు రావడం లేదన్నారు. తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వెంకటరెడ్డి సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఎంతో మంది అమాయకమైన ఆదివాసీలను, ప్రజల కోసం పనిచేసే మావోయిస్టులను హతమారుస్తుందన్నారు. మావోయిస్టులతో చర్చలు జరపాలని వామపక్షాలు అనేకమార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పట్టించుకోకుండా క్రూరంగా వ్యవహరిస్తుందన్నారు. మేధావులను, ప్రశ్నించే గొంతులను నొక్కి పెడుతోందని చాడ వెంకటరెడ్డి విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో పార్టీని, ప్రజాసంఘాలను బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జిల్లా పరిషత్ సభ్యుల వరకు, పట్టణ, నగర ప్రాంతాల్లో కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేయాలని, అందుకు తగిన కార్యచరణ ఇప్పటి నుంచే రూపొందించుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు. పిలుపునిచ్చారు. ఎంతో మంది నిరుపేదలు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వెంకటస్వామి కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్‌కుమార్, బోయిని అశోక్, అందె స్వామి, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, బత్తుల బాబు, నాగెల్లి లక్ష్మారెడ్డి, పిట్టల సమ్మయ్య, కిన్నెర మల్లవ్వతో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## అణగారినవర్గాల అభివృద్ధే ఎర్రజెండా ఆశయం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



**ప్రజాపక్షం/ఉండవెల్లి :** అణగారిన వర్గాల అభివృద్ధే ఎర్రజెండా ఆశయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం అలంపూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో అలంపూరు తాలుకా మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆంజనేయులు మాట్లాడారు. కార్మికులు, కర్షకులు, రైతు సమస్యల పరిష్కారానికి సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. భవిష్యత్ ఉద్యమాలకు బాటలు వేయడానికి మహాసభలు దోహదపడతాయన్నారు. ఈ నెల 23న జిల్లా మహాసభలు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరుగుతాయని, సభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిధులుగా హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆయన ఆరోపించారు. సామాన్యులకు సంక్షేమ పథకాలు అందజేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. దున్నే వాడిదే భూమి అనే లక్ష్యంతో సిపిఐ ముందుండి రైతుల పక్షాన పోరాటాలు చేస్తుందని ఆయన తెలిపారు. సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి కృషితో ఆనాడు సోనియా గాంధీ నాయకత్వంలో కష్టజీవుల కోసం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. అన్నివర్గాల సంక్షేమానికి ఆనాటి నుంచి నేటివరకు సిపిఐ ముందుండి పోరాతుందన్నారు. ప్రతిపేదవాడు కమ్యూనిస్టు భావాలకు అలవాటు పడితే అభివృద్ధి చెందుతారని ఆయన పేర్కొన్నారు. దేశంలో అంబాని, అద్వానీ చేతుల్లో బిజెపి ప్రభుత్వం మోదీ ఉన్నాడని, దేశసంపద 90 శాతం వారి చేతుల్లోనే ఉందన్నారు. పేదలు పేదలుగానే ఉంటున్నారన్నారు. ధనవంతులకు బిజెపి ప్రభుత్వం రాయితీలు కల్పిస్తూ, పేదలపై అధిక ధరల పేరుతో మరింత భారాన్ని వేస్తుందన్నారు. అన్నివర్గాల సంక్షేమ, అభివృద్ధికి పోరాడుతున్న కమ్యూనిస్టులకు ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. మహాసభలో సిపిఐ తాలుకా ఇన్‌చార్జ్ పెదబాబు, సిపిఐ నాయకులు మద్దిలేటి, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు నాణ్యమైన తునికాకు సరఫరా

### వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు డిమాండ్



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** బీడీ కార్మికులకు నాణ్యతమైన తునికాకు సరఫరా చేయాలని బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా, సుతారి రాములు డిమాండ్ చేశారు. నెలకు సరిపడా ముడి సరుకు ఇచ్చి చేతి నిండా పని ఇవ్వాలని వారు కోరారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం శివాజీ సర్కిల్‌లో బీడీ 32 బ్రాంచ్ వద్ద బీడీ కార్మిక మహిళలు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎండి మౌలానా, సుతారి రాములు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా బీడీ ఫ్యాక్టరీ నుండి నాసి రకం తునికాకు సరఫరా చేస్తున్నారని, 1000 బీడీలకు వచ్చే ఆకు 500 బీడీలకు సరిపోతుందని, మిగతాది కొనుగోలు చేసే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాసిరికం తునికాకు సరఫరా నిలిపి వేయాలని వారు డిమాండ్ చేశారు. బీడీ కార్మికులను ప్రభుత్వాలు చేతినిండా పని కల్పించి వారిని ఆదుకోవాలని వారు కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. వారి సంక్షేమానికి ఆర్థిక పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు ఇండ్లు, పెన్షన్ తదితర సంక్షేమ పథకాలు అందజేయాలని వారు కోరారు కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్ , బీడీ కార్మిక సంఘం నేతలు రాజన్న. లత తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత, రాజ్యాంగాన్ని కాపాడటానికి ఐక్య పోరాటాలు ఉధృతం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి :** దేశ ప్రజల ఐక్యతను, రాజ్యాంగాన్ని కాపాడటానికి ఐక్య ఉద్యమాలు, పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండల సిపిఐ మహాసభను శుక్రవారం తాడెం గ్రామంలో నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఐ జెండాను రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు అడ్డికే రాజేశ్వర్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిధిగా హాజరై పశ్య పద్మ మాట్లాడారు. కేంద్ర పాలకుల అవలంభిస్తునన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్పోరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెలో నిరుపేద ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. దేశంలో బిజెపి, ఆర్‌ఎస్ఎస్ కూటమి నిరంకుశంగా పాలన కొనసాగిస్తూ, ప్రజల అవసరాలు పట్టించుకోకుండా దేశ సంపదను కార్పోరేట్, ధనవంతుల పరం చేస్తున్నదని ఆరోపించారు. కేంద్ర పాలకుల ఫాసిస్టు విధానాలను వ్యతిరేకంగా భవిష్యత్తు ఉద్యమాలలో, పోరాటాలలో వేలాదిగా ప్రజలను సమీకరించాలన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలతో దేశ రైతాంగం, వ్యవసాయం కుదేలయ్యే పరిస్థితి ప్రమాదం ఏర్పడిందన్నారు. అమెరికాలో పండే మొక్కజొన్న, సోయా, గోధుమ, పాల ఉత్పత్తులను దేశంలో ఫ్రీగా మార్కెట్ చేసుకోవటానికి వీలుగా ఒప్పందాలుండాలని అమెరికా కార్పోరేట్ కంపెనీల నిర్ణయాలకనుకూలంగా ట్రంప్ వాణిజ్య ఒప్పందాలకు తయారయ్యాడని, వీటిని కేంద్ర పాలకులు వ్యతిరేకించాలన్నారు. దేశ సార్వభౌమాధికారం, పోషక ఆహార భద్రతకు ఎలాంటి విఘాతం కలగటానికి వీల్లేదని, అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, నాయకులు కంజర భూమయ్య మాట్లాడుతూ సిపిఐ ఏర్పాటై 100 సంవత్సరాల సుధీర్ఘకాలంలో ప్రజా కార్మిక సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలపై ప్రస్తుతం జరుగుతున్న మండల మహాసభలలో చర్చించి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. సిపిఐ జిల్లా నాయకులు కమలాపురం రాజన్న మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభలో సిపిఐ మండల కార్యదర్శిగా సాయిలుతో పాటు మరో 9 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

### కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గౌస్ డిమాండ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షుడు ఎం.ఎ.గౌస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ వద్ద జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా ముందుకు తెచ్చిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని, సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు జూలై 9న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. సమావేశంలో ఎఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు హరి, రామాంజనేయ, బడికల పోచం, నర్సయ్య, శ్రీనివాస్ తో పాటు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.






# స్థానికం
REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాంలో భూమి కోసం, భుక్తికోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం అతి పిన్న వయసులో నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన తొలి అమరుడైన కమ్యూనిస్టు యోధుడు దొడ్డి కొమురయ్య పోరాటం అందరికీ స్ఫూర్తి దాయకమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి అన్నారు. కొమరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ కార్యదర్శి పసుల దానియల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, నాయకులు సోమయ్య, అంజయ్య, మురళి, దానియేలు, సుధాకర్, వెంకటయ్య, మహేందర్, దయాకర్, శ్రీకాంత్, కిషోర్, ప్రవీణ్, దయాకర్, యేసేబు, డేవిడ్, లావణ్య, మేరమ్మ, అనిత, నర్సమ్మ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్

**ప్రజాపక్షం/ధర్మసాగర్:** హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలములోని ఎల్కుర్తి శివారులో కేటాయించిన సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభిచాలని. ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ అన్నారు. ధర్మసాగర్ మండలకేంద్రంలో శుక్రవారం మూడవ మండల సభ బి.హేమంత్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ.ధర్మసాగర్ ఎల్కుర్తి శివారులో సర్వేనెంబర్ 160భూమిలో సైనిక్ స్కూల్ ప్రతిపాదిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపోజల్ ఇచ్చి 50ఎకరాల భూమిని రెవేన్యూ అధికారులు క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్కుర్తిలో ఏర్పాటు చేయవలసిన సైనిక్ స్కూల్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోకి తరలిస్తున్న ఈరోపణలు వినిపిస్తున్న తరుణంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ తీసుకోని సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నమని అన్నారు.లేని పక్షాంలో ఎఐఎస్ఎఫ్ ఆధర్వంలో కడియం శ్రీహరి ఇల్లు ముట్టడిస్తాంమని హెచ్చరిచారు.ఈకార్యక్రమములో ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు ధర్మసాగర్ కార్యదర్శి శ్రీపతి వినయ్, మండల నాయకులు రితీష్, సాత్విక్, అజయ్, సాహిత్, అరవింద్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెపై డిఇఒకు వినతి

మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ పిలుపునిచ్చారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డిఇఒ కార్యాలయంలో ఈ నెల 9న జరిగే సమ్మె సందర్భంగా మ ధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొంటున్నారని కోరుతూ ఒకరోజు అదనపు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సుగుణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే సమ్మెలో మ ధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎన్ మల్లమ్మ, ఎం.ఈశ్వరమ్మ, పి. పద్మ, ఎన్.స్వర్ణలత, కే.సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ భారతి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం సందర్భంగా సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాఠశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవీలలో మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. శుక్రవారం జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండల తహశీల్దార్ కార్యాలయం, పిహెచ్‌సి, కెజిబివిలను అకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి సదస్సులో వచ్చిన ధరఖాస్తులు పరిశీలించారు. ఏవీ పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరిశీలించారు. ఓపి, డెలివరీ, ఫార్మా, వ్యాక్సిన్ అసంక్రామితి వ్యాధుల రిజిస్టర్‌లను పరిశీలించి ఎప్పటికి అప్పుడు వాటిని అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సిలలో నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలన్నారు. అవసరమైన చోట టిబి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని అవసరానికి స్పందించి పనిచేయాలన్నారు. అనంతరం కెజిబివిని సందర్శించి పరిశీలించారు. భోజనంకు సంబందించిన రిజిస్టర్‌ను పరిశీలించి మెనూని తప్పకుండా ఫాలో అవ్వాలని ఆదేశించారు. టిఫిన్, డిన్నర్, మధ్యాహ్న భోజన సమయంలో కమిటీ సభ్యులు తప్పకుండా ఉండాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే భోజనం చేయాలని మంచిగా చదవుకొని ఉన్నతులుగా ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా యూనిఫాం ధరించాలని బోధన, భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ అండాలు, మెడికల్ ఆఫీషర్, కెజిబివి ప్రిన్సిపాల్ ఉన్నారు.

## దొడ్డి కొమరయ్య ఆశయాల సాధనకు సమైక్యంగా పోరాడాలి

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించేందుకు సమైక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో 79 వ వర్ధంతి సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు వలబోజు వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట్రాములు ప్రసంగిస్తూ భూస్వామ్య దోపిడీ వ్యవస్థ అంతం కోసం, నిరంకుశ రాచరిక పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగినదన్నారు. ఆ పోరాటంలో ధైర్య సాహసాలతో ముందుండి పోరాడి తొలి అమర వీరుడైన దొడ్డి కొమురయ్యఅన్నారు. ఈ కార్యక్రమంలో వలబోజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు పరికిరాల రమేష్ మండల కార్యదర్శి మేడిది అశోక్, సిపిఐ మండల కార్యదర్శి బుస్స రవీందర్, జన్ను రవి, చంద్రశేఖర్, పొనుగోటి రమణాచారి, ఎస్కే రషీద్, బచ్చల స్వప్న పాల్గొన్నారు.

## వరదలొచ్చినప్పుడు ప్రాణహాని జరగకుండా
# అధికారులు అప్రమత్తం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలో వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వరద సహాయక చర్యలపై రెవెన్యూ, పోలీ స్, పంచాయతీరాజ్, వైద్య, పశు సంవర్ధక, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మున్సిపల్, విద్యా, అగ్నిమాపక శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదలు ఎపుడు సంభవిస్తాయో తెలీదని యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలు, మండలాల వారిగా వరద సహాయక చర్యలపై కార్యా చరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ముంపు గ్రామాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటుపై తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలానికి ఫ్లడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటులో ప్రాధాన్యతగా ఫంక్ష న్ హాళ్లు, రైతు వేదికలు, అవసరమైతే పాఠశాలలను ఉపయోగించాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు చెరువుల పటిష్టతను పరిశీలించి, అ వసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, చెరువు కట్టల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ అధికారుల ను ఆదేశించారు. 2022–23 వరద అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రజ ల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరద నీరు రహదారులపై చేరిన సందర్భాలలో బారికేడింగ్ ఏర్పాటు చేసి, ప్రజల రాకపోకలను నియంత్రించాలని, తగు జాగ్రత్తలతో అత్యవసర సేవలు మినహా ప్రయాణాలు నిలిపివేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరా జ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు. మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అవసరమైన ఔషధాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజల రక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలతో పాటు పశువుల రక్షణ కూడా చాలా ముఖ్యమని, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల నుండి ఎత్తయిన ప్రదేశాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, డిఎస్పీ సంపత్ రావు, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యా, పంచాయతి రాజ్, విద్యా, వైద్య, డిఆర్డీఓ, అగ్నిమాపక శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బంధన్ ఆస్పత్రికి డిఎంహెచ్ఒ షోకాజ్ నోటీసులు

మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని యాజమాన్యానికి ఆదేశం




**ప్రజాపక్షం/హనుమకొండ :** బంధన్ ఆస్పత్రికి హనుమకొండ డిఎంహెచ్ఒ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సదరు ప్రైవేటు ఆస్పత్రి రిజిస్ట్రేషన్‌ను ఎందుకు రద్దు చేయకూడదో మూడు రోజులలో వివరణ ఇవ్వాలని హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ను కోరారు. షోకాజ్ నోటీసు వివరాల ప్రకారం.. వరంగల్‌వాసి ఎల్.కృష్ణకు బంధన్ ఆస్పత్రిలో వైద్యులు డాక్టర్ నలిన్ కృష్ణ గతేడాది ఫిబ్రవరి 12న అపెండిక్స్ ఆపరేషన్ చేశారు. దీనిపై బాధితుడు, పేషెంట్ ఎల్.కృష్ణ వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. సదరు ప్రైవేటు ఆస్పత్రిలో తనకు సర్జరీ చేయడంలో వైద్యుడు విఫలమయ్యారని, ఆస్పత్రిలో తనకు ట్రీట్‌మెంట్ సరిగా జరగలేదని, పోస్ట్ ఆఫ్ కేర్‌లో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని పేర్కొన్నాడు. ఈ క్రమంలో తాను ప్రాణాపాయ స్థితికి వెళ్లే పరిస్థితి రాగా, వెంటనే సదరు ఆస్పత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ మెడికవర్ ఆస్పత్రికి వెళ్లినట్టు చెప్పారు. అక్కడ తనకు మరో సర్జరీ జరిగిందని, సుమారు 20 రోజుల పాటు వైద్యులు ట్రీట్‌మెంట్ చేశారని, రూ.14 లక్షలు అక్కడ తనకు ఖర్చయ్యాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో సదరు బాధితుడి ఫిర్యాదు ఆధారంగా డిఎంహెచ్ఒ ఆఫీసు.. 'బంధన్'తో పాటు 'మెడికవర్' ఆస్పత్రుల నుంచి కేస్‌షీట్లను సేకరించింది. ఇరు ఆస్పత్రులకు సంబంధించిన కేస్ షీట్లను ఎంజిఎం ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు పంపించింది.'ఎంజీఎం' నిపుణులు వాటి ఆధారంగా నివేదికను సమర్పించారు. దాని ప్రకారం.. సదరు బంధన్ ఆస్పత్రిలో మెడికల్ పద్ధతిలో కాకుండా పేషెంట్‌కు ఓపెన్ సర్జరీ నిర్వహించినట్టు వెల్లడించారు. నిపుణుల కమిటీ ఆ ప్రైవేటు ఆస్పత్రిలో నిర్లక్ష్యం జరిగినట్టు పేర్కొంది. డాక్టర్ ఎన్.నలిన్ కృష్ణ, డాక్టర్ ప్రణీత్ రాజ్‌లు సదరు ఆస్పత్రికి కన్సల్టెంట్ డాక్టర్లు కానప్పటికీ వారి చేత శస్త్రచికిత్స చేయించడం ఆస్పత్రి అసమర్థతతను స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు.వైద్యుల అసమర్థత, నిర్లక్ష్యం వల్ల పేషెంట్ పరిస్థితి 'బంధన్' ఆస్పత్రిలో తీవ్ర విషమంగా మారిందని నిర్ధారించారు. ఈ సందర్భంలో సదరు ఆస్పత్రి రిజిస్ట్రేషన్‌ను తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్(రిజిస్ట్రేషన్, రెగ్యులషన్) చట్టం 2010, నియమనిబంధనలు 2011 ప్రకారం ఎందుకు సస్పెండ్ లేదా క్యాన్సిల్ చేయకూడదో.. మూడు రోజులలో వివరణ ఇవ్వాలని ఆస్పత్రి యాజమన్యానికి డిఎంహెచ్ఒ స్పష్టం చేశారు.

## దొడ్డి కొమరయ్య అమరత్వంతోనే సాయుధ పోరాటానికి నాంది

సిపిఐ జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి



**ప్రజాపక్షం/హనుమకొండ :** దొడ్డి కొమురయ్య అమరత్వంతోనే సాయుధ పోరాటానికి నాంది పలికారని వామపక్ష పార్టీల నాయకులు అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నిజాం నిరంకుశత్వం, భూస్వామ్య విధానం వెట్టిచాకిరికి, దొరల గడిల పాలనకు వ్యతిరేకంగా నిజాం పాలన అంతం కోసం దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో దొడ్డి కొమురయ్య ముందుండి పాల్గొన్నారన్నారు. నేటి పాలకులు నేటి తరానికి ఈ ఉద్యమ చరిత్రను, దొడ్డి కొమురయ్య అమరత్వాన్ని త్యాగాలను పాఠ్యాంశాలలో చేర్చాలని, పర్యాటక కేంద్రంగా కడవెండి గ్రామాన్ని తీర్చిదిద్దాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, కొట్టెపాక రవి,మునగాల భిక్షపతి, ఎదునూరి వెంకటరాజం, శనిగరపు రాజకుమార్, మాలోతు శంకర్ నాయక్, గుంటి రాజేందర్, వేల్పుల సారంగపాణి, గోకల రాజయ్య, మనోహర్, సిపిఎం జిల్లా నాయకులు ఏం చుక్కయ్య, బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, ఆర్ఎస్ పి నాయకులు శివాజీ, న్యూ డెమొక్రసీ నాయకులు బాలరాజ్, నున్నా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య సేవలు శ్లాఘనీయం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు,కర్ణాటక మాజీ గవర్నర్‌గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్‌లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండి రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్‌బాబు, సలీంలు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్‌గా విశిష్టమైన సేవలు అందించాలని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొని రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.

## ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల నమోదు

హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హనుమకొండ:** పాఠశాల విద్యార్థుల నమోదును ఆన్లైన్లో ముఖ గుర్తింపు వ్యవస్థ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ఎఫ్ఆర్ఎస్)ను ఉపాధ్యాయులు తప్పనిసరిగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలోని తరగతులను పరిశీలించారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థుల సంఖ్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చారా అని ప్రధానోపాధ్యాయుడిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుండగా విద్యార్థులతో మధ్యాహ్న భోజనం గురించి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానంలో పాఠశాలకు వచ్చిన విద్యార్థుల నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల నమోదు చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రతిరోజు ఎఫ్ఆర్ఎస్ విధానంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నమోదు చేయాలన్నారు. మెనూ ప్రకారం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఎంఈఓ మనోజ్ కుమార్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెరిగిన గోదావరి నీటి ప్రవాహం

ములుగు కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**గోదావరి నీటి ప్రవాహం పెరిగిందని, ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. శుక్రవారం ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్టను, మంగపేటలోని పొడుమూరు కరకట్టను, వరద తీరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వరద కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సకాలంలో నివాస గ్రామాలను ఖాళీ చేయాల్సిన అవసరం తలెత్తిన పక్షంలో తగిన చర్యలు తీసుకోవడానికి, గోదావరి నదిలో నీటి మట్టాన్ని నిరంతరం పై అధికారులకు నివేదించాలని సాగునీటి శాఖ, ఎంపిడిఓ, తహసీల్దారు, సిబ్బందికి సూచించారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో తగినంత ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. గోదావరి నీటి మట్టం పెరుగుదలపై 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, వరద సమయంలో సకాలంలో చర్యలు తీసుకోవడానికి కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ జగదీశ్వర్, తహసీల్దారు జగదీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు ఉధృతం

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రసాద్ పిలుపు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో సిపిఐ వర్ధన్నపేట మండల సమితి సమావేశం జరుగగా ముఖ్యఅతిథిగా హాజరైన పనాస ప్రసాద్ మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వస్తే పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గిస్తామని నిత్యావసర సరుకుల ధరలను నియంత్రిస్తామని, విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి పదిహేను లక్షల రూపాయలను ఇస్తామని, మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన మోడీ హామీలన్నీ పక్కకు పెట్టి పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంక్, ఎల్ఐసి, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, పరిశ్రమలు కారు చౌకగా అమ్మేస్తూ అంబానీ, అదానీలకు మేలు చేసే పద్ధతులను కొనసాగిస్తున్నాడని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా ప్రధానిగా కొనసాగుతున్న మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలను అన్ని వర్గాల ప్రజలు చేసే విధంగా సిపిఐ ప్రజలను చైతన్యం చేస్తున్నదని, సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశానికి మండల సిపిఐ సహాయ కార్యదర్శి కడమంచి యాదగిరి అధ్యక్షత వహించగా సిపిఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి, నాయకులు బొడ్డు పెల్లి సాయిలు, లొంకా ఐలయ్య,మెరుగు ఆనందం, పోచంపల్లి ఎల్లయ్య, సిలువుల సోమయ్య,యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదల్ని ఆదుకోవాలి

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** దేశంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలు మరింత పేదలుగా మారిపోతున్నారని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి అన్నారు. శుక్రవారం బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో హనుమకొండ పెగడపల్లి డబ్బాల సెంటర్‌లో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి కార్యక్రమాన్ని గుంటి రాజేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేదునూరి రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వరాజ్యం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్నా పాలకవర్గాలు అసమానతల్ని, పేదరికాన్ని నిర్మూలించలేక పోవడం సిగ్గుచేటైన విషయం అన్నారు. కేంద్రంలో బిజెపి గుత్త పెట్టుబడిదారుల పరిశ్రమలకు నష్టాలు వస్తున్నాయని రైట్ ఆఫ్‌లోన్స్ మొండి బకాయిల పేరుతో 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. భారత్ ఆకలి సూచికలో 94వ స్థానంలో ఉందని, 80 కోట్ల మందికి రేషన్ కార్డులు ఉన్నాయంటే పేదరికం ఏ రీతిలో ఉందో అర్థమవుతుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ కూలి బంధు ప్రకటించి పేదల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విదేశీ బ్యాంకుల్లో ఉన్న డబ్బు తీసుకొచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తానన్న మోదీ మాట నీటి మూటగా మిగిలిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని సదానందం మాట్లాడుతూ సెంటు గుంటలేని పేదలకు ఒక ఎకరం భూమి ఇవ్వాలని, ఆటో కార్మికులకు ఇస్తానన్న 12 వేల రూపాయలు, విద్యార్థినీలకు స్కూటీలు, పేద ఆడబిడ్డల పెండ్లికి తులం బంగారం లాంటివి ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా నిజాం పాలనను ఎదిరించి భూమి పంచాలని, కూలి పెంచాలని పోరాడి అమరత్వం పొందిన దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొనుగంటి రామ్ గోపాల్ చారి, సుబ్బయ్య పల్లె భరత్, పూజారి అమృతయ్య, గుడి కందుల శివ, మాదాసి బాబు, తాటికంటి మమత, కృష్ణ, హరికృష్ణ, నేదునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలి

వరంగల్ కలెక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి కార్యక్రమం వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న తొలి వీరయోధుడని, జమీందారి వ్యవస్థకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం పోరాడి 19 ఏళ్ల వయసులో వీర మరణం పొందారని చిన్న వయస్సుల సామాజిక న్యాయం కోసం ఉద్యమానికి ఒరవడి చూపించిన యోధుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిఆర్‌డిఓ కౌసల్య దేవి , డిఆర్‌ఓ విజయలక్ష్మి , బిసి వెల్ఫేర్ అధికారి పుష్పలత, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది బిసి ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ జిల్లా సమన్వయకర్త మండల పరశురాములు, మారుపల్లి రవి, మండల నరసింహులు, తదితర కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగా సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐడిఒసి కార్యాలయ సమావేశం మందిరంలో దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చేసిన ఆయన కొమరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, విముక్తికోసం పోరాటం చేసిన మహనీయుడు దొడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినిపించగానే మొట్టమొదట గుర్తుకు వచ్చేది దొడ్డి కొమరయ్య పేరేనని చెప్పారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడని చెప్పారు.



## మున్నేటి నష్టనివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్/ఖమ్మం అర్బన్ :** మున్నేరు వరలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి,ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు సూచించారు. శుక్రవారం ఖమ్మంగనరం, ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని మున్నేటిని నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో పరిశీలించారు.ఇందులో భాగంగా..కాల్వడ్డు మున్నేరు, బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జనఘాట్ ప్రాంతం, ప్రకాష్‌నగర్, జలగంనగర్ తదితల ప్రాంతాలలో రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, రెవన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, పోలీస్, మునిసిపల్ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినపుక్కుడు ముందపు ప్రాంతాల, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజల ఇబ్బందులు గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, జిల్లాలో, గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణప్రాంతాల్లో 161మంది యువతను నియమించినట్లు సూచించారు. అధికారులు, ఆపద మిత్ర, ఫిషర్‌మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్‌శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్‌టవర్‌కు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీ నరసింహారవు, సహాయ మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, తమశీల్దార్లు రాంప్రసాద్, సైదులు, ఏదులాపురంమున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడీఓ కుమార్, ఆర్‌ఐలు ప్రసాద్, క్రాంతి, అధికారులు పాల్గొన్నారు.



## సాయిస్ఫూర్తిలో ‘ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్’

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** మండల పరిధిలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ఆంగ్రీ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారిచే శుక్రవారం నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు బి టెక్ చివరి సంవత్సరం చదువుతున్న అన్నీ ఇంజనీరింగ్ బ్రాంచీల విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 152 మంది హాజరయ్యారని కళాశాల ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. డియన్ వి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ ను కంపెనీ ప్రతినిధి సతీష్ జయరామన్ వైస్ ప్రెసిడెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ జయరామన్ మాట్లాడుతూ ఈ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ను రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, మౌఖిక ఇంటర్వ్యూల ద్వారా ఆంగ్రీ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి 16 మందిని సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగాలకు ఎంపికచేయటం జరిగిందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు హైదరాబాద్ లో ఉద్యోగం చేయవలసి ఉంటుందని, వీరు బిటెక్ కోర్స్ పూర్తి చేసి ఉండవలసి ఉంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులకు సంవత్సరానికి రూ.3లక్షలతో పాటు టిఎ, డిఎ నివాస యోగ్యమైన క్వార్టర్స్ కల్పిస్తామన్నారు. వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ ప్రస్తుతం పలు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు, సంస్థలు ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులను ఒడిసి పట్టుకునేందుకు అనుసరిస్తున్న విధానమే క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లన్నారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ పరంగా ఇప్పుడు యువత ముందు ఎన్నో అవకాశాలు మరెన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా. బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డిలు విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల వైస్ ప్రిన్సిపాల్, సిఎస్ఇ విభాగాధిపతి డా షేక్.యాకూబ్, అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ల కోఆర్డినేటర్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఎల్‌యుడి పద్ధతిలో నాణ్యమైన బయోచార్

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** టాప్ లిస్ట్ అప్‌డ్రాఫ్ట్ పద్ధతిలో నాణ్యమైన బయోచార్ తయారు చేయవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం సుజాతనగర్ మండల పరిధిలోని మేకలగడ్డ గ్రామంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బయోచార్ యూనిట్‌ను ఆయన పరిశీలించారు. ఈ ప్రయత్నంలో 30 కేజీల పనికిరాని కట్టెముక్కలను చిన్నచిన్న ముక్కలుగా చేసి మండిచండం ద్వారా 10కిలోల నాణ్యమైన బయోచార్ తయారైనట్లు చెప్రాపు. దీనిలో ఆవుపేడ, మొదలైనవి కలిపి కొద్దిరోజుల పాటు నిల్వ ఉంచి ఆరబెట్టి, పొడిగా చేసి పంటలకు ఎరువుగా ఉపయోగించాలని సూచించారు. డివిజన్లోని రైతు వేదికల ద్వాలరా బయోచార్ తయారు విధానం గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# విపత్తుల నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నద్ధం

నష్టాల తగ్గింపుకు కృషి చేయాలి

వరద ఉధృతిని అంచనా వేయాలి

నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలి

జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ సమావేశంలో కలెక్టర్ అనుదీప్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వరద విపత్తుల నిర్వహణకు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, ఎండిఎంఎ జాయింట్ అడ్వయిజర్ నావల్ ప్రకాష్, అడ్మినిస్ట్రేటర్, సెక్రటరీ అభిషేక్ బిస్వాస్, డిఎం కన్సల్టెంట్ డా.వజీం ఇక్బాల్, తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ కన్సల్టెంట్ గౌతమ్ కృష్ణ తేజ, బి. అనుపమ, టిజె సంగ్ర సంబంధిత అధికారులతో కలిసి జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించారు. గతేడాది వచ్చిన భారీ వరదలు, విపత్తుల నిర్వహణ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లు, ప్రణాళిక తదితర అంశాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. విపత్తుల సమయంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది 24 గంటల వ్యవధిలో ఖమ్మం నగర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా వరదలు వచ్చాయని, మున్నేరు పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, తిరుమలాయపాలెం మండలంలో రాకాసితండా, అజ్మీరతండాలో 150 మందిని ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు రక్షించాల్సి వచ్చిందన్నారు. గతేడాది వరదల్లో ఆరుగురు చనిపోయారని కలెక్టర్ తెలిపారు. ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం ఇంటికి రూ.10వేల చొప్పున సాయం అందించిందని పెద్ద ఎత్తున పశు సంపద కూడా నష్టం జరిగిందన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టామన్నారు. ప్రస్తుత సంవత్సరం వరద విపత్తు నిర్వహణకు మరింత పకడ్బందీగా సన్నద్ధమయ్యామని తెలిపారు. నీటి వనరుల, వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా తెలుసుకుంటూ, విపత్కర పరిస్థితుల్లో ముంపు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వేగవంతంగా తరలించేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లను సన్నద్ధం చేశామన్నారు. విపత్తు సమయంలో రెస్క్యూ ఆపరేషన్ ఆస్కారం లేకుండా ముందుగానే ప్రజలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూము ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎ.పద్మశ్రీ, జెడ్పిసిఇవొ దీక్షారైనా, డిఆర్‌డివో సన్యాసయ్య, సిపివో ఎ.శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివొలు, ఆపద మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

### ఇవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా ఇవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసి, గోడౌన్ రూము సీల్‌ను పరిశీలించి, తనిఖీ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీల్లో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎవొ కె.శ్రీనివాసరావు, ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు మధిరకు జస్టిస్ చంద్రకుమార్

**ప్రజాపక్షం/ మధిర :** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యాయవాద అవగాహన తరగతులకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి వి.చంద్రకుమార్ శనివారం మధిరకు రానున్నారు. శుక్రవారం మధిరలో జరిగిన న్యాయవాదుల సమావేశంలో సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత న్యాయ వ్యవస్థలో వచ్చిన మార్పులకు సంబంధించి న్యాయవాదులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ తరగతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై ఒకటి 2024 నుంచి అమలవుతున్న భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023 భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధికార నియం చట్టాలపై అవగాహన కల్పించనున్నట్లు వాసిరెడ్డి తెలిపారు. న్యాయవాదిగా ఎంతో అనుభవం కలిగి అనంతరం న్యాయమూర్తిగా పనిచేసిన చంద్రకుమార్ ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్ అనే విషయంతో పాటు వృత్తిపరమైన విలువలు, కొత్త నేర చట్టాలు అనే అంశాలపై బోధించనున్నట్లు ఆయన తెలిపారు.

చంద్రకుమార్ పదవీ విరమణ తర్వాత కూడా సమాజ మార్పు కోసం అనునిత్యం కృషి చేస్తున్నారని తెలిపిన వాసిరెడ్డి, మధిరలో తొలిసారిగా జరుగుతున్న ఈ అవగాహన తరగతులను మధిర ప్రాంత న్యాయవాదులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఎల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కె.లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లారావు, ప్రధాన కార్యదర్శి జె.రమేష్, ఐఎఎల్ ఉపాధ్యక్షులు కె.రమేష్, తేలప్రోలు వెంకట్రావు, ప్రచార కార్యదర్శి జివి లక్ష్మీ నారాయణ, ఐఎఎల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, న్యాయవాదులు జగన్‌మోహన్‌రావు, జ్ఞానేష్, సిహెచ్.రామరాజు, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పేదల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులే : బాగం

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** సాయుధ తెలంగాణ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులంతా ఏకమై పేదల పక్షాన పోరాడింది కమ్యూనిస్టులేనని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన స్వర్గీయ చావా వెంకటేశ్వరరావు 11వ వర్ధంతికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని చావా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సాయుధ తెలంగాణ పోరాటంలో నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పేద ప్రజలపక్షాన నిలబడి పోరాడింది చావా వెంకటేశ్వరరావు అని అన్నారు. దొరలపాలనకు వ్యతిరేకంగా పోరాడి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి దొరల ఆధీనంలో ఉన్న వందల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన ఘతన చావా వెంకటేశ్వరరావుకి ఉందని తెలిపారు. కొక్కిరేణి గ్రామంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ ఎదుగుదలకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండి సురేష్, రాష్ట్ర రైతు సంఘం నాయకుడు మహమ్మద్ మౌలానా, బిఆర్ఎస్ జిల్ల నాయకులు, సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, మండల నాయకులు చావా వెంకట్రావు, మల్లేపల్లి జనార్ధన్, మధు పాల్గొన్నారు.

## ఆదివాసీల అభివృద్ధికి పోలీసుల కృషి

కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో ఎస్‌పి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఆదివాసీల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం పోలీసులు అనునిత్యం కృషి చేస్తారని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. శుక్రవారం లక్ష్మీ దేవిపల్లి మండలం, గంగమ్మ కాలనీ గొత్తికోయ గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పోలీసుశాఖ పనిచేస్తుందన్నారు. యువత, పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. గ్రామంలోకి ఎవరైనా కొత్తవ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,స్థానికంగా కూడా ప్రశ్నించాలన్నారు. వర్షాకాలంలో ఇండ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విష జ్వరాలు సోకుతాయని చెప్పారు. అక్కడ నివేసించే 27 కుటుంబాల వారికి దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేశారు. అడిషనల్ ఎస్‌పి జి.నరేందర్, డిఎస్‌పి రెహమాన్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, లక్ష్మీ దేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, ఎస్సై కార్తీక్, లక్ష్మీ దేవిపల్లి పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



## ‘త్రివేణి’లో వన మహోత్సవం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత వారం రోజులుగా పాఠశాల విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో, స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి ప్రకృతి పట్ల తమకున్న బాధ్యతను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యా సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వన మహోత్సవం అంటే భూమి తల్లిని కాపాడటం అని అందుకే దీనిని వన మహోత్సవం అంటారన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే మార్గమన్నారు. ఇల్లు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు మొదలగు వాటిల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. త్రివేణి సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ వన మహోత్సవం భూమికి, పర్యావరణానికి సంబంధించిందన్నారు. చెట్లు మన పర్యావరణానికి మూలమని అవి అత్యుత్తమ ఫలితాన్ని ఇస్తాయన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో పర్యావరణం ఒకటన్నారు. పర్యావరణ కాలుష్యం వల్ల అకాల వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలు, ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. అటువంటి పర్యావరణాన్ని మొక్కల పెంపకంతో పరిరక్షించుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిఆర్‌వో మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిర్లక్ష్యమే శాపమా?

పోలీసులనే బురిడీ కొట్టించిన సైబర్ నేరగాడు

ఇదేమి విచారణ అంటూ బాధితుల ఆవేదన

మంత్రి ముందు గోడువెళ్లబోసుకున్న బాధితులు







**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** తమకు వచ్చిన సమాచారాన్ని, ఫిర్యాదును పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ శాఖ ఎద్దు ఈనిందంటే గాటికి కట్టేయ్యమన్నట్లు వ్యవహరించింది. ఈ నిర్లక్ష్యం ఓ కుటుంబం పాలిట శాపంగా మారింది. బాధితుల ఆర్థిక పరిస్థితి, సామాజిక వర్గాన్ని బట్టి స్పందించే పోలీసులు ఈ విషయంలోనూ అదే పనిచేశారు. చివరకు వ్యక్తి తప్పిపోయి ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి మరి కొంత ఆర్థిక ఇబ్బందిని కలిగించారు. వివరాల్లోకి వెళితే... ఏదులాపురం మున్సిపాలిటీలోని పెద్దతండాకు చెందిన బానోత్ నరేష్ జూన్ 23న ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. అతని కోసం కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం ప్రయత్నించిన దొరకలేదు. ఈ క్రమంలో నరేష్ సతీమణి నిర్మల ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసును నమోదు చేశారు. నరేష్ ఆచూకీ కోసం పలుచోట్ల అతని ఫోటోతో కూడిన సమాచారాన్ని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయడంతో పాటు నరేష్ సోదరుని ఫోన్ నెంబర్‌ను ఇచ్చారు. ఈ నేపథ్యంలో నరేష్ సోదరునికి పలుమార్లు వాట్సాప్ కాల్ రాగా అతను లిఫ్ట్ చేయలేదు. ఆ తర్వాత నేను ఒడిశా నుంచి ఫారెస్ట్ సిఐని ఎందుకు ఫోన్ ఎత్తడంలేదు తప్పిపోయిన మీ తమ్ముడు నా దగ్గరే ఉన్నాడంటూ సమాచారమిచ్చాడు. ఈ సమాచారాన్ని కూడా నరేష్ కుటుంబ సభ్యులు పోలీసులకు చూపించారు. రూరల్ సిఐ ఈ కేసును పరిశీలించేందుకు ఎస్ఐను కేటాయించగా ఆ ఎస్ఐ ఆ సమాచారం ఇచ్చిన వ్యక్తితో దాదాపు పది నిమిషాలు చాటింగ్ చేశాడు. మీ తమ్ముడు వారి వద్దే ఉన్నాడట మీరు వెంటనే ఒక వాహనం తీసుకుని ఒడిశా వెళితే తీసుకుని రావచ్చు. నేను ఒక కానిస్టేబుల్‌ను కేటాయిస్తానని ఆ ఎస్ఐ చెప్పడంతో అప్పు చేసి ఒక వాహనాన్ని సమకూర్చుకుని తప్పిపోయిన నరేష్ బావ, కానిస్టేబుల్ ఒడిశాకు వెళ్లారు. అతను వాట్సాప్‌లో ఇచ్చిన అడ్రస్‌కు చేరుకుని సంప్రదించే ప్రయత్నం చేయగా అతను ఫోన్ ఎత్తలేదు. అక్కడి పోలీసులను సంప్రదిస్తే అది ఫేక్ నెంబర్ అని, ఇది సైబర్ నేరగాళ్ల పని అని, అంత దూరం నుంచి ఎందుకు వచ్చారని వీరినే ప్రశ్నించడంతో చేసేది ఏమీలేక వెనుదిరిగారు. పోలీసుల నిర్లక్ష్యం ఆ కుటుంబానికి మరింత ఇబ్బంది కలిగించింది. వాస్తవానికి ఏ నెంబర్ నుంచి వాట్సాప్ చాటింగ్ జరిగిందో ఆ నెంబర్‌ను తీసుకుని వెంటనే నెంబర్ ఎవరిది, అతను చెబుతున్నట్లు పోలీస్ అధికారిదా అయితే అతను ఎక్కడుంటాడు అనే వివరాలను పోలీస్ శాఖ ద్వారా తెలుసుకోవచ్చు. నెంబర్ ఎవరిదనేది తెలుసుకోవడం పోలీస్ శాఖకు పెద్ద పని కూడా కాదు. వాట్సాప్‌లో చాట్ చేసి తప్పిపోయిన వ్యక్తి అతని వద్దే ఉన్నాడంటూ ఓ కానిస్టేబుల్‌ను ఇచ్చి పంపడం విడ్డూరంగా ఉంది. ఇదే విషయాన్ని రెండు రోజుల క్రితం రూరల్‌లో ఎసిపి ఆఫీస్ ప్రారంభానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముందు బాధితులు గోడు వెళ్లబోసుకున్నాడు. భర్త తప్పిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నానని, తన భర్త ఆచూకీ కనుగొనాలని రోదిస్తూ మంత్రికి విన్నవించింది. స్పందించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే నరేష్ ఆచూకీని కనిపెట్టాలని అవసరమైతే ప్రత్యేక బృందాన్ని కేటాయించాలని ఆదేశించారు.

నరేష్‌కు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. తండ్రి కోసం వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రూరల్ పోలీసులు నిర్లక్ష్యాన్ని పక్కనపెట్టి నరేష్ ఆచూకీ కోసం ప్రయత్నించాలని స్థానికులు కూడా కోరుతున్నారు. పోలీసులనే బురిడీ కొట్టించిన ఆ సైబర్ నేరగాడు సామాన్యుల విషయంలో ఎలా వ్యవహరిస్తాడన్న ఆందోళన వ్యక్తమవుతుంది.

# ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా విక్రయాలు జరపాలి

### ఖమ్మంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో పలు రెస్టారెంట్లు, మసాలా దినుసులు, పచ్చళ్ల తయారీ, స్వీట్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఉన్నతాధికారులు, ఐపిఎం డైరెక్టర్ డా.సి.శివలీల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి, పి.స్వాతి, శ్రీషిక, సిహెచ్.లోకేష్, శరత్‌లతో కూడిన బృందం శుక్రవారం ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో గల పిఎస్‌కె ఫుడ్స్ అండ్ స్పైసెస్, ఎన్‌టిఆర్ సర్కిల్‌లోని జిపిరెడ్డి ఘీ స్వీట్స్, ఐస్‌క్రీం యూనిట్, పాలమూరు గ్రిల్ రెస్టారెంట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాలమూరు గ్రిల్ రెస్టారెంట్ నందు వంట గది అపరిశుభ్రంగా ఉండటం, రిఫ్రిజిరేటర్, కోల్డ్ చాంబర్‌లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతలు మెయింటిన్ చేయకపోవడం, కాలం చెల్లిన ఫ్రూట్ క్రషెస్, కాజు, షాజీరా, న్యూడిల్స్ వంటి ముడి సరుకులపై లేబుల్స్ డిఫెక్ట్ కలిగి ఉండటం, అపరిశుభ్ర వాతావరణంలో కూరగాయలు నిల్వ ఉంచడాన్ని గుర్తించారు. పిఎస్‌కె ఫుడ్స్ అండ్ స్పైసెస్ లో ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం తయారీ కేంద్రంలో తగిన లైటింగ్, వెంటిలేషన్ లేకపోవడం, ప్లాస్టిక్ డ్రమ్ముల్లో పచ్చళ్లను నిల్వ ఉంచడం, ముడిసరుకు నిల్వకు సరైన స్టోరేజ్ సదుపాయం లేకపోవడం, ఆహార పదార్థాలు, ముడి సరుకులపై ఈగలు వాలడాన్ని గుర్తించారు. లేబుల్ డిఫెక్ట్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్, మినపప్పు, రాక్ సాల్ట్, బెల్లం, నూనె, నెయ్యి మొదలగు పదార్థాలను గుర్తించి వాటిని సీజ్ చేశారు. అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపించారు. వైరా రోడ్డులోని ఐబాకో ఐస్‌క్రీం యూనిట్‌లో సరైన పేరుతో లైసెన్స్ లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో ఐస్‌క్రీంలు, చాక్‌లేట్లను నిల్వ ఉంచడం, తయారీ, ఎక్స్‌పైరీ సమాచారం లేకపోవడాన్ని గుర్తించారు. సరైన పేస్ట్ కంట్రోల్ పద్దతులు పాటించకపోవడం గుర్తించారు. ఎన్‌టిఆర్ సర్కిల్‌లోని జిపిరెడ్డి ఘీ స్వీట్స్‌లో అపరిశుభ్ర వాతావరణంలో కేక్స్ తయారు చేయడం, హానీకర రసాయనాలు, రంగులు కలపడం, ప్లాస్టిక్ బకెట్లలో క్రిములను ఉంచడం, కేకులపై ఈగలు వాలడం, కాలం చెల్లిన చెర్రీస్, ఫ్రూట్ క్రషెస్‌లను గుర్తించారు. పలు ఆహార పదార్థాలను సీజ్ చేశారు. కాలం చెల్లిన వాటిని అధికారులు దగ్గరుండి ధ్వంసం చేశారు. ఆయా యాజమాన్యాలపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఎస్ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు యాజమాన్యాలకు నోటీసులు జారీచేశారు. ఆహార పదార్థాల తయారీ, విక్రయించే వారు ఆహార పరిరక్షణ ప్రమాణాలు పాటించి ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా విక్రయాలు జరపాలని జ్యోతిర్మయి తెలిపారు. లేనియెడల కేసులు నమెదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు కూడా కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.

# రీల్

## నాగ చైతన్య రెండవ షెడ్యూల్ షురూ




యువ సామ్రాట్ నాగ చైతన్య హీరోగా ఎస్‌విసిసి బ్యానర్ పై నిర్మిస్తున్న సినిమా షూటింగ్ రెండవ షెడ్యూల్ ప్రారంభమైంది. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాలలోని పలు లొకేషన్లలో ఈ షూటింగ్ జరుగుతుంది. అక్కినేని నాగచైతన్యకు ఇది ఇరవైనాలుగవ సినిమా. యాక్షన్ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇంతవరకు నాగ చైతన్య చేయనటువంటి పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తుండగా, బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు శ్రీనాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్‌గా, నవీన్ నూలి ఎడిటర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్‌విసిసి, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## తండ్రి, తనయుల దరహాసం



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కళ్యాణ్ పెద్ద కుమారుడు అకీరా నందన్, చిన్న కుమారుడు మార్క్ శంకర్ తో శుక్రవారం ఉదయం మంగళగిరిలోని తన నివాసానికి చేరుకున్నారు. త్వరలోనే అకిరా తెలుగు తెరపై హీరోగా దర్శనమివ్వనున్నారు. అకిరా కథలు కూడా వింటున్నట్టు ఫిలిం నగర్ టాక్. మరి ఈ తండ్రి కొడుకులు కలిసి ఎప్పుడు సినిమా చేస్తారో వేచి చూడాల్సిందే. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత విడుదల అవుతున్న మొదటి సినిమా హరి హర వీర మల్లు. ఈనెలలోనే హరిహరవీరమల్లు ప్రేక్షకుల ముందుకు రానుంది.

## తానా సభలకు నిఖిల్



తెలుగు తెరపై తన కంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న హీరో నిఖిల్ సిద్ధార్థ్. కార్తికేయ వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నిఖిల్ ఇప్పుడు తానా సభలకు అతిధిగా హాజరవుతున్నారు. తానా సభల కోసం ఆయన అమెరికా వెళ్లారు. స్వయంభు, ది ఇండియా హౌస్ వంటి సినిమాల్లో నటిస్తున్న నిఖిల్ ప్రస్తుతం తానా సభల కోసం కొన్ని రోజుల పాటు షూటింగ్‌కు విరామం ప్రకటించారు. తానా సభల ఉత్సవాల అనంతరం నిఖిల్ తిరిగి షూటింగ్‌లో పాల్గొంటారు.

## సస్పెన్స్ జానర్‌లో 'మిస్టీరియస్'



అలనాటి రక్త కన్నీరు నాగ భూషణం మనవడు అబిద్ భూషణ్, బిగ్ బాస్ ఫేమ్ రోహిత్ సహాని హీరోలుగా జంటగా వస్తున్న చిత్రం మిస్టీరియస్. ఆష్లీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఉషా, శివాని నిర్మించిన ఈ చిత్రానికి మహి కోమటిరెడ్డి దర్శకత్వం వహించారు.రియా కపూర్, మేఘనా రాజ్‌పుత్ హీరోయిన్లుగా తెరకెక్కిన ఈ చిత్రం టీజర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ 'సస్పెన్స్ జానర్‌లో వస్తున్న ఈ సినిమా ఆడియన్స్‌కి సరికొత్త అనుభవం కలిగిస్తుందని అన్నారు. నిర్మాతలు ఉషా, శివాని మాట్లాడుతూ 'సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించామని, టీజర్ అందరికీ నచ్చడం సంతోషమని, ఫ్యూచర్లో మరిన్ని మంచి సినిమాలతో ఆడియన్స్‌ని ఎంటర్ టైన్ చేస్తామని' తెలిపారు. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు పాటలు మంచి టాక్ తెచ్చుకోవడంతో పాటు రిలీజ్ అయిన టీజర్ కి కూడా మంచి అప్లాజ్ రావడం ఆనందంగా ఉందని నిర్మాతలు అన్నారు.

## 'రామాయణ' వచ్చే ఏడాది విడుదల




నితేశ్ తివారీ దర్శకత్వంలో, నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, యాష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ తో కలిసి నిర్మిస్తున్న రామాయణ చిత్రం ఐమాక్స్ ఫార్మాట్ లో చిత్రీకరిస్తున్నారు. చిత్రం పార్ట్ 1 – దీపావళి 2026లో, పార్ట్ 2 – దీపావళి 2027లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. 'రామాయణ: ది ఇంట్రడక్షన్' పేరిట ఈ ఎపిక్ మూవీని గ్లోబల్‌గా ఆవిష్కరించారు. ఇది పురాణాలలోని రెండు అత్యంత ప్రసిద్ధ శక్తులైన రాముడు వర్సెస్ రావణ మధ్య కాలాతీత యుద్ధానికి వేదికగా నిలవనుంది. ఈ ప్రయోగం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది ఈ లాంచ్ భారతదేశంలోని తొమ్మిది ప్రధాన నగరాలలో ఫ్యాన్ స్క్రీనింగ్స్ ద్వారా, అలాగే న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో భారీ బిల్బోర్డ్ ద్వారా వరల్డ్ వైడ్‌గా జరిగింది. దర్శక నిర్మాత నమిత్ మల్హోత్రా నేతృత్వంలో, యాష్ సహనిర్మాతగా రూపొందిస్తున్న ఈ రామాయణ& ఆస్కార్ అవార్డు పొందిన సాంకేతిక నిపుణులు, హాలీవుడ్ నిపుణులు, భారతీయ నటీనటులు, కథా కళాకారులను ఒకే వేదిక పైకి తీసుకొస్తోంది. నాగరికతలోని అత్యంత శక్తివంతమైన ఇతిహాసాన్ని ఆధునిక సాంకేతికతతో, భారతీయ సంస్కృతి మూలాలపై ఆధారపడిన ప్రపంచస్థాయి సినిమాటిక్ యూనివర్స్‌గా రూపొందిస్తున్నారు. భారతీయ సినిమాలో నాలుగో తరం ఐకాన్ రణబీర్ కపూర్ రాముడిగా నటిస్తున్నారు. పాన్ ఇండియా సూపర్‌స్టార్, సహనిర్మాత యష్ రావణుడిగా అందరి మనసులను గెలుచుకున్న అభిమాన నటి సాయి పల్లవి సీతగా హనుమంతుడిగా సన్నీ డియోల్ – లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు. నిర్మాత, దర్శకుడు, ప్రైమ్ ఫోకస్ వ్యవస్థాపకుడు, నమిత్ మల్హోత్రా మాట్లాడుతూ..ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడికీ సంబంధించిన ఒక సాంస్కృతిక ఉద్యమం. రామాయణం ద్వారా మేము కేవలం చరిత్రను తిరిగి చెబుతున్నట్లు కాదు మేము మన వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాం. ఈ సినిమా ఈ గ్లింప్స్‌ను ప్రత్యేకంగా మీడియా కోసం హైదరాబాద్ ప్రసాద్ మల్టీప్లెక్స్‌లోని స్క్రీన్‌పై ప్రీమియర్ చేశారు.

## ఓటిటిలోకి 'నరివేట్ట'





మలయాళంలో ఇటీవల విడుదలైన యాక్షన్‌డ్రామా 'నరివేట్ట' చిత్రానికి విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అలాంటి బ్లాక్ బస్టర్ ఇప్పుడు ఓటీటీలోకి రాబోతోంది. జూలై 11 నుంచి 'నరివేట్ట' చిత్రం సోనీ లివ్‌లోకి రాబోతోంది. ఇండియా సినిమా కంపెనీ బ్యానర్‌పై టిప్పుషన్, షియాస్ హసన్ నిర్మించిన ఈ చిత్రానికి అనురాజ్ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ నరివెట్ట చిత్రంలో టొవినో థామస్ ఇప్పటి వరకు పోషించిన ఓ పవర్ ఫుల్ పాత్రను పోషించారు.ఓ యంగ్ అండ హానెస్ట్ పోలీస్ కానిస్టేబుల్‌గా వర్గీస్ (టొవినో థామస్) నటించారు. వయనాడ్ ప్రాంతానికి వర్గీస్ ట్రాన్స్‌ఫర్ అవ్వడం, అక్కడి పరిస్థితులపై పోరాడటం అనే కథను అద్భుతంగా చూపించారు. ఆదివాసీ సంఘాలు తమకు భూమిని కేటాయించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడంపై తీవ్ర నిరసనలు మొదలుపెడతాయి. ఈ పరిస్థితుల్ని ఆ కానిస్టేబుల్ ఎలా చక్కబెట్టాడు అనేది కథ. ఈ చిత్రంలో టోవినో థామస్‌తో పాటు, సూరజ్ వెంజరమూడు, చేరన్, ఆర్య సలీం, ప్రియంవద కృష్ణన్, ప్రణవ్ టియోఫిన్ తదితరులు నటించారు. ఎన్ఎం బాదుషా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా, జేక్స్ బెజోయ్ సంగీతం దర్శకుడిగా పని చేశారు.

## హరి హర వీరమల్లు రికార్డుల మోత




పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరి హర వీరమల్లు' చిత్రం ట్రైలర్ ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొడుతోంది. 'హరి హర వీరమల్లు' ట్రైలర్ తెలుగులో కేవలం 24 గంటల్లోనే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, తెలుగు సినిమాల పరంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. అన్ని భాషల్లో కలిపి దాదాపు 62 మిలియన్ల వ్యూస్ సాధించింది. దర్శకుడు జ్యోతి కృష్ణ ట్రైలర్‌ను రూపొందించిన తీరు అందరినీ మంత్రం ముగ్ధుల్ని చేసింది. ట్రైలర్ అందరి అంచనాలకు మించేలా ఉంది. వీరమల్లును ఆయన ఒక పాత్రగా కాకుండా, సినిమాటిక్ శక్తిగా మలిచారు. బలమైన భావోద్వేగాలు, అద్భుతమైన యుద్ధ సన్నివేశాల మేళవింపుతో ట్రైలర్‌ను మలిచిన తీరు మెప్పించింది. దీని ప్రభావం అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రతిధ్వనిస్తోంది.

## 'కూలీ'లో అమీర్ ఖాన్ లుక్



సూపర్ స్టార్ రజనీకాంత్ 'కూలీ' సినిమాలో బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ నటిస్తున్నారు. నాగార్జునతో పాటు అమీర్ ఖాన్ కీలకపాత్ర పోషిస్తున్న నేపథ్యంలో అమీర్ ఖాన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. లోకేష్ కానగరాజ్ ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. అమీర్‌ఖాన్‌ని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. గోల్డెన్ వాచ్, గోల్డ్ ఫ్రేం వున్న గ్లాసెస్ ధరించి సిగరెట్ తాగుతూ అమీర్‌ఖాన్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## 'ఫోనిక్స్' సినిమా చూసిన తలపతి విజయ్



తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన తమిళ నటుడు విజయ్ సేతుపతి నట వారసుడు సూర్య సేతుపతి నటించిన సినిమా ఫోనిక్స్. ఈ సినిమాను తమిళ తలపతి విజయ్ తిలకించారు. సినిమా చూసిన అనంతరం విజయ్ హీరో సూర్యను అభినందించారు. తొలి ప్రయత్నంలోనే బాగా నటించవని విజయ్ మెచ్చుకున్నారు. అలాగే దర్శకుడు అరసు దర్శకత్వ ప్రతిభ బాగుందని కొనియాడారు. తన అభిమాని అయిన సూర్య సేతుపతి సినిమా చూడడం ఆనందంగా ఉందని విజయ్ ఈ సందర్భంగా చెప్పారు. తాను ఎంతగానో అభిమానించే హీరో విజయ్ వచ్చి నా సినిమా చూడటంతో నా ఆనందానికి అవధులు లేవని సూర్య సేతుపతి చెప్పారు. ఇది నాకు ఓ ప్రత్యేక రోజని, జీవితంలో ఈ రోజును మరచిపోలేనని సూర్య తెలిపారు.

# కెసిఆర్‌కు పలువురు నేతల పరామర్శ

ప్రజాపక్షం/హైదరాబాద్: సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చేరిన బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును పలువురు బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంలో వారితో కెసిఆర్ ఇష్టాగోష్టి నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, రైతులకు యూరియా ఎరువుల లభ్యత, వ్యవసాయం, సాగునీరు తదితర ప్రజా సమస్యలు, వర్తమాన అంశాలపై కెసిఆర్ సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ నాయకులు, ఉద్యమకారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఇష్టాగోష్టిలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, జి.జగదీష్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు మాజీ ఎంఎల్ఎలు, నాయకులు ఉన్నారు.



# అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి

### రూ.101.48 కోట్ల బ్యాంక్ లోన్ కుంభకోణం కేసులో



ప్రజాపక్షం/హైదరాబాద్: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆంధ్రాబ్యాంక్) నుంచి రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ రూ.101.48 కోట్ల రుణం పొందిన కుంభకోణం కేసులో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌ను డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి) అధికారులు శుక్రవారం విచారించారు. బ్యాంక్ నుంచి రుణం పొందిన తరువాత ఆ నిధులను ఏఏ అకౌంట్స్‌లోకి, ఎందుకు బదలాయించాల్సి వచ్చిందనే కోణంలో అరవింద్‌ను మూడు గంటల పాటు విచారించారు. కేసు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. 2018 19లో రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ బ్యాంకు నుంచి రూ.101.48 కోట్లు రుణం పొంది దుర్వినియోగం చేయడంతో బెంగళూరు సిబిఐ ద్వారా కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో మనీల్యాండరింగ్ జరిగిందని.. దీని ఆధారంగా ఇడి కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. గత ఏడాది జూన్ 14న ఇడి అధికారులు హైదరాబాద్, కర్నూలు, ఘజియాబాద్‌లో రామకృష్ణ ఎలక్ట్రానిక్స్, రామకృష్ణ టెలిట్రోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కార్యాలయాలు, సంస్థ డైరెక్టర్లు వి.రఘువేంద్ర, వి.రవికుమార్‌ల ఇండ్లపై దాడులు నిర్వహించింది. ఈ సమయంలో డైరెక్టర్ల బ్యాంకు ఖాతాల్లో రూ.1.45 కోట్లు ఫ్రీజ్ చేశారు. అనుమానాస్పద ఆస్తుల పత్రాలు, డిజిటల్ డివైజ్‌లను సోదా సమయంలో స్వాధీనం చేసుకున్నారు .ఇతర దేశాలకు జరిగిన చెల్లింపుల వివరాలు కూడా సేకరించారు.ఆ నిధులను ఇతర ఖాతాలకు మార్పిడి చేయడం, కుటుంబ సభ్యుల ఖాతాలకు మార్పిడి, అసలైన అమ్మకపు ఆదాయాన్ని బ్యాంక్‌కు విడుదల చేయకపోవడం ద్వారా ఫ్రాడ్ చేశారని దర్యాప్తులో తేలింది.



# ఎసిబి వలలో డిప్యూటీ తహసీల్దార్

ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి : రైతు నుండి లంచం తీసుకుంటుండగా డిప్యూటీ తాసిల్దార్ నవీన్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కోటపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో పని చేస్తున్న నవీన్ ఒక రైతు నుండి రూ.10 వేల లంచం తీసుకుంటూ శుక్రవారం ఎసిబి అధికారులకు చిక్కాడు. ఈ మేరకు వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్‌పి ఎసిబి అధికారి మధు మాట్లాడుతూ ఒక రైతు తన పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా ఉండటంతో, పేర్లను సరిచేసి కొత్త పాసుపుస్తకం ఇవ్వాలంటూ డిప్యూటీ తహసీల్దార్‌ను సంప్రదించాడు. దీనికిగాను డిప్యూటీ తహసీల్దార్ నవీన్ రూ.15 వేల లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు ఈనెల 3వ తేదీన మళ్లీ కార్యాలయానికి వెళ్లి తన సమస్యను వివరించగా రూ.10 వేల ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఎసిబిని ఆశ్రయించాడు. అంజి అనే వ్యక్తి ద్వారా డిప్యూటీ తాహసీల్దార్ లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, త్వరలో కోర్టుకు హాజరుపరుస్తాం అని తెలిపారు. ఈ దాడిలో ఎసిబి అధికారులు పాల్గొన్నారు.

## అప్పుల ఊబిలో పేదలు

(మొదటి పేజీ తరువాయి)

ఎపిటిబిఇఎఫ్ పి.అజయ్ కుమార్,పి. ఉదయ్ భాస్కర్, ఎఐబిఒఇ అధ్యక్షులు పిఎస్‌పిఆర్ పణికుమార్, జిఐఇఎఐఎ ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.కిషన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణ తర్వాత 1990 నాటికి 60 శాతం వరకు పెరిగిన ప్రభుత్వరంగ బ్యాంకుల గ్రామీణ శాఖలు మళ్ళీ 26 శాతానికి పడిపోయేలా చేశారన్నారు.తద్వారా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఇ రంగాలకు బ్యాంక్ రుణాలు రోజురోజుకి తగ్గిపోయ్యేలా చేసి ఎన్‌బిఎఫ్‌సిలు,పేమెంట్ బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, మైక్రో ఫైనాన్స్ కంపెనీలు రంగప్రవేశం చేయించారన్నారు. దీంతో ప్రభుత్వరంగ బ్యాంకుల ద్వారా రుణాలు అందని పేద మధ్య తరగతి ప్రజలు ఈజీ మనీయాప్ అందుబాటులోకి తీసుకురావడంతో ఫైనాన్స్‌కంపెనీల ఉచ్చులోపడి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వరంగ బ్యాంకులను, ఇన్స్యూరెన్స్ కంపెనీలను బలోపేతం చేయాలని, బ్యాంక్, గ్రామీణ బ్యాంక్, ఇన్స్యూరెన్స్ రంగ ప్రైవేటీకరణను ఆపాలని, ఇన్స్యూరెన్స్ వ్యాపారం లో 100 శాతం విదేశీ పెట్టుబడులను నిరోధించడంతోపాటు ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీలను విలీనం చెయ్యాలని తదితర డిమాండ్లతో చేపట్టిన ఈ సమ్మెను జయప్రదం చేయాలని రాంబాబు కోరారు. వి.ఎస్. బోస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి అనేక రాయితీలను ఇస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తూ ఏకపక్షంగా కార్మిక చట్టాలను 4 కోడ్ల రూపంలో మార్చడం గర్హనీయమన్నారు. ఈనెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో దేశ వ్యాప్తంగా 25 కోట్లమంది సంఘటిత, అసంఘటిత కార్మికులు, రైతులు, బ్యాంకింగ్, భీమా రంగం ఉద్యోగులు పాల్గొంటున్న ఈ సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యమై విజయంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల పైకప్పు

(మొదటి పేజీ తరువాయి)

చెందుతుంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో విద్యార్థులు ప్రార్థన చేసేందుకు గాను తరగతి గదుల నుంచి పాఠశాలకు ముందుకు వచ్చి ప్రార్థన చేస్తున్న సమయంలో 6వ తరగతి గది పైకప్పు పెచ్చులూడి పడింది. పెచ్చులూడి పడిన సమయంలో విద్యార్థులు ప్రార్థన చేస్తుండడంతో విద్యార్థులకు ప్రమాదం తప్పింది. పాఠశాలలో శుక్రవారం జరిగిన సంఘటన గురించి తెలుసుకున్న విద్యార్థుల తల్లి దండ్రులు ఆందోళన చెందారు. సర్కారు బడికి తమ పిల్లలను పంపితే, ఇలా పెచ్చులూడిపడి, ప్రమాదాలు జరిగితే ఎలా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో శిథిలావస్థకు చేరిన గదులు కూలే అవకాశాలు ఉన్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నైనా ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు స్పందించి పాఠశాలకు అదనపు తరగతి గదులను మంజూరు చేయాలని, శిథిలావస్థకు చేరిన గదులకు మరమ్మత్తులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో గదులు శిథిలావస్థకు చేరాయని, పాఠశాలకు కంపౌండ్ వాల్ లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపడం లేదని అన్నారు.

## జల కళ

(మొదటి పేజీ తరువాయి)

94,767 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా అంతే మొత్తంలో దిగువకు 1,00,670 క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 37.646 టిఎంసికు గాను 30.98 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుండి 99,583 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, దిగువకు 99,583 క్యూసెక్కులను వదుతుతున్నారు. జూరాల జలాశయం 9.667 టీఎంసీకు గాను 7.991 టీఎంసీల నీరు నిల్వ ఉంది. శుక్రవారం సాయంత్రం ఎగువ ప్రాంతం నుండి జురాలకు 1,15,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా. ప్రాజెక్టు 14 గేట్లు దిగువకు 95,566 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. జూరాల కుడి, ఎడమ కాలువలు, బీమా లిఫ్ట్ 1, విద్యుత్ ఉత్పత్తికి, కోయిల్‌సాగర్ సమాంతర కాలువలకు అన్నింటికి కలిపి 1,27,659 క్యూసెక్కులకు వదులుతున్నట్టు జూరాల వరద నియంత్రణ కార్యాలయ అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు పూర్తిస్థాయి నీటి మట్టంతో కళకళలాడుతుండడంతో అక్కడి ప్రాజెక్టుల నుండి వస్తున్న వరద నీటితో జూరాల వద్ద జల కళ సంతరించుకుంది. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకొని జూరాల ప్రాజెక్టుల పై ఆధారపడి నిర్మించబడ్డ ఎత్తిపోతల పథకాలకు అధికారులు నీటిని విడుదలను కొనసాగిస్తుండడంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జూరాల జలవిద్యుత్ కేంద్రంలో నాలుగు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో జూనాల జలవిద్యుత్ కేంద్రంలో జెన్ కో అధికారులు నాలుగు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టారు. జూరాల వరద నీటి నుంచి 29,494 క్యూసెక్కులను వినియోగించుకొని విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నట్లు జెన్కో అధికారులు తెలిపారు. మరో రెండు యూనిట్లను త్వరలోనే ప్రారంభించి ఆరు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జూరాలకు వస్తున్న వరద ఉధృతిని ఎప్పటికప్పుడు జెన్‌కో ఉన్నతాధికారులు పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందిస్తున్నారు.

## షోకాజ్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు ప్రారంభించింది. సంబంధిత పార్టీలకు నోటీసులు అందించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు అప్పగించింది. ఈ విషయంపై దినపత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు ఇవ్వాలని కూడా జిల్లా అధికారులను ఆదేశించింది. ఆయా పార్టీల నుంచి వివరణ స్వీకరించిన తర్వాత, వాటి గుర్తింపును రద్దు చేయాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన నివేదికను 10వ తేదీలోగా సమర్పించాలని స్పష్టం చేసింది. జిల్లాల నుంచి అందిన నివేదికల ఆధారంగా తుది నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.

### నోటీసులు అందుకున్న పార్టీల వివరాలు

తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ (హన్మకొండ), ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ (హైదరాబాద్), జాగో పార్టీ (హైదరాబాద్), నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (హైదరాబాద్), తెలంగాణ లోక్ సత్తా పార్టీ (హైదరాబాద్), తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం (హైదరాబాద్), యువ పార్టీ (హైదరాబాద్), బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్‌పూలే) (మేడ్చల్ మల్కాజిగిరి), తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ (మేడ్చల్ మల్కాజిగిరి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ (రంగారెడ్డి), జాతీయ మహిళా పార్టీ (రంగారెడ్డి), యువ తెలంగాణ పార్టీ (రంగారెడ్డి), తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) (వరంగల్)

## నేటి యువతకు స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

మాజీ రాజ్యసభ సభ్యులు కె.వి.పి.రామచంద్రరావు, ఎస్.వేణుగోపాలచారి, ఎమ్మెల్సీ బోగారపు దయానంద్, కొణిజేటి శివ సుబ్బారావు, వైశ్య సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సభా వేదికపై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును సన్మానించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ సమయంలో తాము తెలంగాణ వాధులుగా రోశయ్యతో చర్చించే వాళ్లమని తెలిపారు. రెండు రాష్ట్రాలు వేరైనా ఒకరినొకరు గౌరవించుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలు ప్రేమాభిమానాలకు గొప్ప గౌరవం ఇస్తారన్నారు. రోశయ్య ఎంతో దూరదృష్టితో ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దేవారన్నారు. అధికారంలోకి రావడానికి అనేక పథకాలు ప్రకటిస్తామని, వాటిని అమలు చేయాలంటే ఆర్థిక భారాలు ఇబ్బందులకు గురి చేస్తాయన్నారు. ప్రజలకు ఉచితాలతో ఉట్టిగా కూర్చోపెట్టవద్దని రోశయ్య చెప్పేవారన్నారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషమన్నారు. గొప్ప రాజకీయ నేతకు దక్కిన గౌరవమన్నారు. ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. విగ్రహాన్ని నెలకొల్పి ఆవిష్కరించడం ద్వారా రోశయ్య గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేయడం జరిగిందన్నారు. బహుశా దేశంలో ఒక రాష్ట్ర ఆర్థిక మంత్రిగా అత్యధికంగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకే దక్కిందన్నారు. అప్పులు చేయకుండా ఉన్నంతలో బడ్జెట్‌ను సర్దుబాటు చేయడంలో రోశయ్య అందెవేసిన చెయ్యి అన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధుల కొరత లేకుండా సర్దుబాటు చేసిన ఘనత రోశయ్యదే అన్నారు. నిండైన తెలుగు తనానికి ప్రతిరూపం రోశయ్య అని కొనియాడారు. ఇక వాక్పటిమ, వాగ్ధాటి, చతురతలో రోశయ్యతో ఇంకొకరిని పోల్చలేమన్నారు. రోశయ్యది తెలంగాణ ప్రాంతం కాకపోయినా ఆయనను గౌరవించడానికి కారణం మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయం ప్రకారం వారి పెద్దరికానికి గౌరవం ఇవ్వడమే అన్నారు. రోశయ్య శాసనసభలో మాట్లాడుతుంటే స్వపక్షంతో పాటుగా విపక్షాలు కూడా ఏకాగ్రతతో వినేవాళ్ళు అని గుర్తు చేశారు.

### రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఖర్గే..

దివంగత మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహాన్ని లక్డికాపూల్‌లో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com